The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తోపుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥ చందా రూ	౬-౦-౦
అర్ధ ,, ,,	౩-౦-౦
విడి ప్రతిక	౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. MONDAY 9-7-1934

ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౬ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామసం॥ జ్యేష్ఠ బ॥ ౧౩ సోమవారము ౩-౧౦-౧౩౪౩ ఫ. { సంచిక ౧౫

జాబులు

పోలీసు పటేలు దఫ్తరు రిజిస్టరులవలన కొన్ని చిక్కులు

వ్యవధికినది తాత ముత్తాతలకే సరిపోయినది

భారతమహాభారతంత్రీ రహస్యమేమో!!

(ఒక పటేలు)

మనరాష్ట్రమున ప్రతి గ్రామమునకొక పోలీసుపటేలు కలడని అందరికిని తెలిసినవిషయమే. ఈపోలీసుపటేలు ... రిజిస్టరు సుమారు నాలుగుసంవత్సరములనుండి జిల్లా రక్షకభారాధ్యక్షులచే ముద్రింపబడి పోలీసుపటేండ్లకు ఇవ్వబడుచున్నది. దీనిచే రాష్ట్రమంతటను ఒకేవిధముగు రిజిస్టరులుండుటకు వీలగుచున్నది. ...

...

యుంచి ఇవ్వరాదా? ఈ జంత్రీ తయారు చేయువారి సోదరులు రక్షకభారాధ్యక్షుల కార్యాలయమున మున్నారనియు, అందువలన గ్రామములకు ... ద్వార పంపబడుచున్నదనియు, కొందరు అనుచున్నారు. ఇతరుల విషయమై ఒకరి లాభమునకై అందరిపై భారము వేయుట న్యాయసమ్మతముకాదు.

ఇదిగాక రెండుమూడు సంవత్సరములనుండి పోలీసు పటేండ్లకు నోట్ బుక్ ఇవ్వబడుచున్నవి. దీనియందు గ్రామములోని పండితులు, ..., ... సమాచారములు, ... వ్రాయించవలయును. ఇట్టి నోట్ బుక్ తనిఖీలో చూపించవలయును. ... పోలీసు ... జిల్లా పోలీసు ... తయారుచేసియున్నారు. ... నోట్ బుక్కునుకూడ రక్షకభారాధ్యక్షులే ... చేయించరాదా? ఈ నోటుబుక్కు ముఖ్యావసరమని తలచినచో రిజిస్టరులతోపాటు ... ఇయ్యవలయును. కాని పటేండ్లపై భారము వేయుట సమంజసము కాదు.

... దస్తఖతులు ... పోలీసుపటేలు ... రిజిస్టరులు ... దస్తఖతులు ...

...

—రయ్యతు పత్రిక.

...

—రయ్యతు పత్రిక

సెంట్రల్ బ్యాంకు మేనేజింగు డైరెక్టరు పరిశంస

...

...

(Knight) ...

సమకాలికాభిప్రాయములు

రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారి ప్రశంస

... O. B. E. ...

...

ఈ వ్యక్తి నేమనవలయును!

మహాత్ముని చంప యత్నించినవాడు

(శ్రీ కరిచేడు వేమూరి సత్యనారాయణరావు)
(విశేంద్రాబాదు దక్షిణ)

జూను ౨౫వ తారీఖు దినమందు పూనా పట్టణములో మహాత్మునిపై బాంబు వేసినదియు, భగవదనుగ్రహమున నది అతని కేమియుహానియు కల్గించకుండుటయు యెల్లరెరిగిన విషయమే. దీనిచే విశాలభారతవ్య హృదయములందు కల్గిన భయ భ్రాంతి విషాదంబు లింతయని చెప్పుటకు సాధ్యము కాదు. తన్ను చంపదలంచినవాని పైగూడను మహాత్ముడు కోప మొందకపోయెను. అతడు దేశరక్షకుడు. దేశానంద దాయకుడు, సకల సద్గుణశీలయుడు, శాంతమూర్తి, కరుణాకు ముద్రుడు కాబట్టియే, అతనిని, తన్ను చంపదలంచినవానిని, మహాత్ముడే దేశకీర్తులను గుండుసముద్రమునముంచ నుంకించినవానిని కీతవహృదయుని, "నిందింపకుడు" అని పత్రికలవారి యితరులందరితో హెచ్చరించెను. మహాత్ముడు విజయముగా నితోడ్తి సుఖసంతోషములందు సమదర్శియగు మహాత్ముడేయగుటవల్ల, యిట్టివానిని, "నిందింపకుడు" అని బోధించెను. లేనిచో యీ దివ్యగుణము లందరికీ కల్గునా? తమతల్లిదండ్రులను రొంటిలో చంపదలంచిరను వార్త విన్నచో చెట్టికాని కవిశిలాప్రాయ హృదయులను మనసులేనను ఆట్టిదుర్మార్గుల నిర్మూలము సేయ ప్రతి జ్ఞబట్టుదురా! దేశక్షేమమే తనక్షేమముగా నెంచు శ్రీగాంధి మహాత్ముడు ఈ దేశంబునకు తండ్రివంటివాడు గాడా? అట్టిమహాత్ముని చంపదలచిన వృత్తాంతంబువిన్న ప్రతి భారతీయుని హృదయమున కసహ్యస్వభావంబు పుట్టినట్లుగాదా? ఇట్టి దుఃఖంబును సహించుటెట్లు? మహాత్ముని ఐశ్వర్యమంతా తనకు వచ్చునిచో గాడిదలోని పాక పూరకుండవలయును. లేక తనకు శక్తిగలదేని తనకునచ్చియగు మార్గమును బోధించవలయును చిట్టచేయుటమాని, బాంబు నెంచి బాంబువేయుట అందుకు జగద్వంద్య సార్వభౌముడైనను ప్రయోజనకారిగాదని అతని చరిత్రమును తెలుప నెంచునట్లు గాదా? మహానీయులగువారి యందును భగవంతునియందును సన్మార్గమున ప్రవర్తించుట కే మనుజులకు మానవసమూహ దివ్యదృష్టియొసంగబడినది. అట్టి మానవులు సత్యకీర్తి వర్ధిల్లునట్లు మహాత్ముని నెరుగవలెను. చంప నెంచుట కుపయోగించెను. మరియు మనుష్యులకు కరుణాలు దివ్యపురుషులను, పరమాత్ముని పూజించుటకు నెల్ల వారిప్రాణంబులర్పించుటకు వాడియున్నారు. ఇట్టి అమానుష కృత్యము చేసిన యీతనిని మానవవర్గమందు చేర్పదగునా? యాతని కంట బడినవారికి కలుగకపోదు. ఇకనంతకువర్గమందు గణింపదగునా? వన్యమృగములతో అల్పగుణ కుండేలు తనజాతిని సంరక్షింపదలచి దివ్యసాయముబన్ని ఘోరహింసాముఖ చంపిన కథ మనమెందరు వింటిమిగదా? ఈతడు తాను స్వప్రయత్నమున చేసిన కార్యము సంరక్షింపదలచిన మాట, సంరక్షింపదలచి సర్వ త్యాగియై యత్నించిన బద్ధకంకణ కరవీరాజకుడై, నిరంతరము ప్రజల పరమానందమును సకలసంయుక్తముగ నెంచెను! అట్టి మహాత్ముని నిందించుట కెట్టి వర్గమందైన చేర్చుటకు వీలులేదు. అందువలన ఈ వ్యక్తి నేమనవలయునో, యేవర్గమందు గణ్యునిగా తలంపవలయునో తెలియజాలకున్నది. కనుక ఈ వ్యక్తి విషయము, చరిత్రకారులు తేల్చుకొని నామకరణ మొనరింతురుగాక!

—

జిల్లాల వార్తలు

పాముకాటుకు భయపడవద్దు

[ఒక విలేఖరి]

జనగాం తాలూకా నల్లగొండ జిల్లాలో చేరిన లింగంపల్లి అను గ్రామము రఘునాథపల్లి స్టేషనుకు యించుమించు ౧౦-౧౨ మైళ్ళ దూరమున నుండును. ఆ పల్లిలో గంగుల లక్ష్మారెడ్డి అనేవారు, ఆ ... లో పట్వారియో కాని వారు చాలా ... న్నారు. అదెట్లన! యెవరికైన పా... కాటుపడితే వారుయిం టిలో మంత్ర తంత్రా... యీలింగంపల్లి గంగుల లక్ష్మారెడ్డి ... లో శేకతమ వస్త్రితో ముత్తముమీద యేదో వకబట్టకొంగుకు మూడు ముళ్లువేసి, అయ్యా! లక్ష్మారెడ్డిగారు, నాకీ పాముకాటు అవస్థ తక్కువ అయినయెడల యేదో వకముగ్గును తమవనటికొలది నెలలో రెండు నెలలో ముద్దతుపెట్టి నాకీఅవస్థ తప్పుఅయినట్లు ముద్దత్ పైనవచ్చి నీబొట్టు నీకప్పజెప్పి వస్తామని పైకిచూచుకుంట దండము పెట్టవలెను. తర్వాత ఆముద్దతుపైనపోయి వారికిచెప్పిరావలయును. యిదిగాకను ఒకవేళ పాముకుట్టినవారికి స్మారకం తప్పినయెడల సమీపమున యున్నవారుఅయిన పేరుచెప్పి ముళ్లువేయవచ్చును. ముద్దతు గతించిన మాత్రము మళ్ళియొక్క అయితాదని అంటారు. ఈకీర్తి వీరికి ఆచంద్ర తారార్కము వుండుగాక.

—

జాగీరులో మాల్గుజారిపన్నుల మాఫీ

—

నవాబు అమ్రవులలిమీర్జా ఖాన్సాహెబు జాగీర్దారుగారి జాగీరులగు, లచ్ఛాపురు మొదలగు గ్రామాదులందు, నెం ౧౩౪౧ ఫస్లీ నుండి మాల్గుజారిపన్నుల బసాయింద అమలు జరుగుచు తిన్నగా వసూలు చేయబడుచున్నది. నూటికి ౧౨౫ వంతున మాల్గుజారిపన్ను మాఫుచేయబడినది.

—

రైల్వేబస్సు బురదలో దిగబడుట

—

ప్రయాణీకులందరికీ గాయములు

... అమ్ముదాను రోజున రైల్వేమోటరు బస్సు షా... బాదునుండి హైదరాబాదు వచ్చుచుండెను, పెక్కుప్రయాణీకులు ప్రయాణముగావించుచుండిరి. అందులో షాబాదు ప... లీసు ముంతజిం గూడా ... షాదున ... నుండి సుమారు రెండుమైళ్ళ దూరమున, మోటారుడ్రైవరు ఇంకొకని మోటారునడుపవిచ్చెను. అతడు, ఒకఉద్యోగియని చెప్పెను. కాని మోటారు డ్రైవింగు రానివాడని స్పష్టపడుచున్నది. కొంతసేపటిలో మోటారు బురదలో దిగబడిపోయెను. ప్రయాణీకులందరు గాయపడిరి. అప్పుడుసుమారు ౮ గంటలరాత్రి అయియుండెను. రాత్రి ఒంటిఘంటవరకు ప్రయాణీకులు చాలకష్టపడి ఆపుడు హైదరాబాదునుంచి రెండవబస్సు వచ్చినందున అందరు పట్టణము రాగలిగిరి. డ్రైవరు పేరు "జోసఫ్", ఈ సమాచారము యొకగాయపడిన ప్రయాణీకునిచే తెలియుచున్నది.

—

పెంటదిబ్బలమధ్య మంచినీటి బావి

—

బావివద్దకును హరిజనుల నిషేధము
పెంటకుప్పలను వేసినవారికి జుర్మానాలు

—

(ఒక విలేఖరి)

దాచూరు; ౨౬-౭-౩౪:—

పశువుల మేతలేదు

ఆశ్రద కార్తిలో వర్షము కొద్దిగా కురిసినందున భూమి సరిగ్గాగా ప్రారంభము అయినది పశువులకు మేతలేనందున చాలయిబ్బందిగలదు.

అబ్కారీ బకాయిల ముస్తాజిర్ల స్థిరచరాస్తుల వేలము

ఈగ్రామంలో చన్నగౌడు ... ముస్తాజిర్ల రట అబ్కారీ బకాయిన్న, ౧౩౪౦ ఫస్లీదరా సంబంధించిన ది సుమారు ౧౩౦౦౦ రూపాయలు బాకీ ఉండగా వారి స్థిరచరాస్తులు జప్తి అయినవి. ఇదివరకే పాటి వేలాల కట్టలు అంపోంలో అయివుండెను. కాని జిల్లా కాలాపుదా ది పాటి గ్రామమునందే హైదరాబాదునకు తెచ్చెదనని తెలిపెను. నేడు వేలము చేయుటకు జనాబు సేఠు మాధవరావు సాహెబు తహశీల్దారు వుదయము ౭ ఘంటలకు విచ్చేసిరి. సాయంకాలమునకు గ్రామంలో ప్రచారము చేయుంచగానే రైతులు హాజరుఅయి చావడిలో సవాలుచేసిరి. సెకారదారులెందరు ముదట ౧౨౩౫ రూపాయలు పెద్దెను. కాని ముస్తాజిర్లు వుండుటకిండ్లులేవు. దున్నుటకు భూములులేవు. ఇక యుండు గతి సర్కారువారే దిక్కు.

౧౫౦ మంది విద్యార్థులు

ఇక్కడి పాఠశాలలో భర్తీచేయు, ప్రధమ సరిగా శ్రీ పల్లూరి వుపాధ్యాయులకు బాలురసంఖ్య సుమారు ౧౫ జనాబు తహశీల్దారు సాహెబుగారు పాఠశాలకు పోయి చూచి యీచిన్న గ్రామమున బాలురసంఖ్య యింతయని ప్రశంసించి, బాలురకు వయసుచకు సరిగాలేనందున కొంతవిచారించి బడిభవనము బాగులేనందున కిరాయియింట్లో ...

మంచినీటి బావిచుట్టును పెంటదిబ్బలు

ఆందమిదా హరిజనులకు నిషేధము గ్రామమున హరిజనులకు తప్ప గ్రామజనులందరికి ఒకమంచినీటిబావి గలదు. రైతులు కొంతమంది బావివరకు రాగలందుకు జనాబు సాహెబు మునిసిపేటు ... అంతవరకు పోయిచూచిరి. బావిచుట్టు పెంటలున్నవి సమీపమున ఇట్లుండుటచే నీరుచెడి ప్రజల ఆరోగ్యమునకు భంగము కలుగునని గ్రామాధికారులకు తెలియపరచిరి. పెంటలుంచినవారికి జుర్మానావిధించుటకు ఆజ్ఞయిచ్చి త్వరగా రైతులచేతనుండి పెంటలుతీసి బాగుచేయుడు, లేనిచో జుర్మానాకు బాధ్యులగుదురు.

వ్యవసాయదారుల నౌకరులు ఒక్కసారిగ పనిమానుట

వ్యవసాయదారులవద్ద హరిజనులు, తెలుగువారలు మొదలగువారందరు నౌకరివుండి నిన్నగడచిన శ్వేత శు॥ ౧౫ వరకు పేరలలెక్కపత్రములు సాగించుకొనుచుండిరి ప్రతిసంవత్సరము యీపద్ధతిన జరుగుచుండెను. కాని యీసంవత్సరము హరిజనులందరు లెక్కపత్రములు చేసుకొనుటమాని, వ్యవసాయదారులవద్ద పనులుమానిరి ఇప్పుడింక నెవ్వడు నేయున్నారు ప్రతి నౌకరుదారుడు సుమారు ౫౦ రూపాయలు మొదలుకొని ౬౦౦ వందల రూపాయలవరకు బాకీపడి బాకీలు చెల్లించక వ్యవసాయపనులకు వచ్చుటమానివారు. ఇప్పుడు వ్యవసాయకేసులు యగును వ్యవసాయదారుల గతియేమి! దావాచేస్తే రక్కం ఒక సారియిప్పించును. వ్యవసాయదారుల పైరుపాట్లు సర్కారువారికగునుకూల, ఇకముందు వ్యవసాయదారులగతియేమి! ..

వ్యవసాయధారులయొక్క దారిద్ర్యము

శ్రీ సచ్చిదానందాంధ్ర గ్రంథాలయమునకు రమ్యగు భారతిపత్రికలు చందానుండి తెప్పించబడుచున్నవి సహితా వారపత్రికను జనాబ్ అమాల్ఖాన్ సాహెబ్ [హెడుమాష్టర్] గ్రంథాలయమునకొసగెదరు గోలకొండపత్రికను విక్తుము కరానగుచున్నారు. చందాలు సక్రమముగా వసూలగుటచే గ్రంథాలయమునకు యిందుకవస్తువు గలిగినను పోషకవర్గమున చేరినకొందరి సహాయమువలన వది తీసికొనుచున్నది గ్రామమందలి విద్యార్థులు చందాలనొసగి తదభివృద్ధికి పాటుబడుట వారిముఖ్యధర్మము ప్రతిగారి పీరారెడ్డి గారియింట జరిగిన శుభప్రయోజనమున మాధవరెడ్డిగారి వెంకటరెడ్డిగారికుమార్తె వివాహసందర్భమున యొక్కొక్క గ్రా రూ వంతున గ్రంథాలయమునకొసగిరి వారి విద్యార్థులయిన మిత్రుల కొందరు ప్రాయమునగారి గ్రంథాలయమున ౪౦౦ కుమించిన గ్రంథములకలవు విద్యార్థులు చందాలనొసగిన యెడల కాలమున గ్రంథములసంఖ్య హెచ్చునటుకు సందియముకేమి పరచేయబెట్టి బుద్ధి ప్రసాదించుగాక

క్రొత్త శిలాశాసనములు దొరకుట

కతిపయ దినసముల్క్రితము కొర్నాకిపై నలాలుపేట యను గ్రామమునకు పోవుచుంటిని. మార్గమధ్యమున చీపురదరియను గ్రామముగలదు, అచట యుత్తరదిశయందొక శిలాశాసనము ప్రాచీన కాలమునాటిది గోచరించినది గ్రామస్థులను విచారింపగా నచట కొండొకదూరమందు గ్రామాధికారుచేనిలో భూస్థాపితమైన మఱొక శాసనము కలదని తెలిసినది తను పత్రికయందీ విషయమును ప్రకటించిన ఆంధ్రపరిశోధకమండలివారు శాసన ప్రతిబింబములు గొనుటకవకాశము కల్గును. పరిశోధక మహాశయుల సౌకర్యమునకై చీపురదరియను గ్రామనిర్దేశము చేయుచున్నాడ హైదరాబాదునుండి వాడిపెదిలు అనుమార్గమున రఘోరాబాదు అను స్టేషనుగలదు అచటనుండి యుత్తరదిశ ౧౨ మైళ్ల దూరమునందు గ్రామముగలదని మనవి గావించుచున్నాడ చిత్తగింపుడు

ఇట్లు విధేయుడు,
మరం సిద్ధివీరయ్య
దాచూరు.
అందోలు తాలూకా మెదకుజిల్లా...
౨౧౮ అమర్దాద్ ౧౩౪౩.

జీవబలిచే నివర్తించని స్ఫోటకబాధ సాత్వికపూజచే నివర్తించుట

[illegible]

తాలూకా షక్రియిలోకాలో చేరిన నేషర్ [illegible] మాతునగరం తిహాతులో చేరిన మః తారామతిపేట గ్రామములో ఇండ్లసంఖ్య [illegible] జనసంఖ్య ౧౦౧ యీసంవత్సరములో కాలవశాత్తు చచ్చినవారు కాక అమ్మతల్లి బాధనుంచి యీసంవత్సరములో [illegible] మంది పిల్లలుపెద్దలు గతించినందున గ్రామస్థులందరు నానాతరహాల ముడుపులు, మొక్కులు మొక్కినారుకాని దేవి అనుగ్రహము లేనందున గ్రామస్థులు అందరు గ్రామాధిపతి విశ్వబ్రాహ్మణ వెంకయ్య మొకద్దం కోత్వాలిగారి వద్దకు వచ్చి తాము పూనుకొన్నట్లు అయిన మాపిల్లలబాధ తొలగునా అని మొరలిడగా సదరు మొకద్దం కోత్వాలిగారు గ్రామస్థుల అభిప్రాయము ప్రకారము [illegible] దున్నపోతులు [illegible] మేకలు సివాయ గుమ్మడికాయలు, టెంకాయలు, చందా మూలకంగా వసూలుచేసి బయిండ్ల మొల్లుగానిని పిలిపించి బందోబస్తు చేయించి, బండారువేయించి మొక్కులుమొక్కి చేయవలసిన మంత్రములతో పను[illegible] చేయించిరి. కాని నిమ్మళించలేదు. అంతలో మొకద్దం కోత్వాలిగారు గ్రామములో వున్న సనాతన కాళికాదేవికి అఖండము నిత్యనైవేద్యములు, రాత్రిభజనలు దేవి[illegible] శ్రద్ధవహించి భక్తితో పూజలు సలుపగా దేవి అనుగ్రహమువలన అమ్మవారిబాధ నివర్తించినది. యేమి అపాయములు జరుగక పురవాసులు దేవియందు శ్రద్ధగలవారై వున్నారు మొదలు చేసిన పనులు కడుతుచ్ఛపనులయందు శ్రద్ధవదలి మహాంకాళికాదేవికి మధు[illegible] నైవేద్యాలు, సివాయ [illegible]లకు అన్నదానము[illegible] సేవచేయించవలయునని దేవి కార్యములయందు పురజనులు తోడ్పాటు[illegible] గ్రామాధికారులు విశ్వబ్రాహ్మణ చిలుపూజ వెంకయ్య మొ॥ కోత్వాలిగారు చందా నియమించుచున్నారని, యింకలో వకరోజున సమారాధన సేవ యథావిధిగా చేయించగలరని నమ్మకముతో దేవిని దివారాత్రములు యీవన్నంది స్మరింపుచున్నారు.

స్థానిక వార్తలు

"సుబహెదక్కన్" పత్రిక మానసష్టపు అభియోగము వాయిదా

ఈపత్రిక తరఫున "దక్కనున్యూసు" వార్తాపత్రికపైన చేయబడిన మానసష్ట అభియోగము విచారణ తారీఖు ౧౧ నవంబరు.

వైమానిక నిపుణుడు పిలిపించబడుట

హైదరాబాదు. గుల్బర్గా, బీదరు, మహబూబునగరము, రాయచూరులలో విమానాశ్రయములను ఏర్పరచు విషయములో ఆలోచన చెప్పుటకై ప్రభుత్వమువారొక వైమానికనిపుణుని రావించుచున్నారని తెలియుచున్నది. ఈవిషయము సైన్యశాఖ కార్యదర్శియగు నవాబు సమదుయార్జంగు బహద్దరుగారికిని "డైరెక్టరు సివిలు ఏవియేషను" గారికిని ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచున్నవి.

పశువైద్యశాఖ (ఇలాజె హైవానాత్) క్రొత్తఏర్పాటులు

ఈశాఖ నాజంసాహెబ్‌గారు జిల్లాలలో చేసిన క్రొత్తఏర్పాటులను వివరించుచు ఎచ్చటనైనను [illegible] పశువ్యాధి యున్నచో [illegible] జిల్లాధికారికి [illegible] తెలియజేసిన సహాయము చేయబడునని ప్రకటించినారు.

తాలిమాతు[illegible] స్థానమున మరల వచ్చుట

ఈ మహాశయుడు [ఖాన్ [illegible] ఖాన్ సాహెబ్ గారు] రెండు నెలల సెలవుపైన [illegible] పంజాబుకు వెళ్లియుండిరి. వారు [illegible] పూర్తియైనందున తిరిగివచ్చినారు.

జారీలు

3 నంబరు జారీ జాడా దొరకనందునను, ఆ నంబరు జారీ తీర్థయాత్రకు వెళ్లియుండుటచే మొదటివారి స్థానము[illegible] మహమ్మదు [illegible] మదుసా॥ (వర్తకుడు [illegible]) రెండవవారి స్థానమున మౌ. మహమ్మదు[illegible] సాహెబ్ [సాలార్జంగు బిల్డింగు, వర్తకుడు] 3౦3 [illegible] నియమింపబడినారు [ఖుర్షీదు [illegible] అమర్ద్దాదు [illegible]] [illegible] ఫౌజ్దారీలో హైకోర్టు[illegible] గొప్పమొకద్దమాలలో వంచా [illegible] (గో. ప. సం.)

దొడ్డుబియ్యముపైన పన్ను [illegible]

దొడ్డుబియ్యము ధర తగ్గినది. [illegible] షేరి ఖాసు[illegible] మొక్క [illegible] ఘ. వ. ప్రభుత్వ [illegible] దిగుమతులపైన [illegible] వల్లాకు ౧౦ [illegible]

[illegible]

సైఫాబాదు [illegible]

ట రాత్రివేళ 32 వే [illegible] రూపాయి [illegible] గిలి [illegible] [తిజో] లో [illegible] నగలులేవు

[illegible] ప్రసూతి [illegible] [విశ్రాంతిగృహము]

వర్భనీజిల్లా, బిస్మతునగరం [illegible] తాలూకా [illegible] గ్రామములో ఇట్టిగృహమొకటి కట్టుటకు ప్రభుత్వమువారి అంగీకారము దొరికినది

నగల దొంగతనం

హరీబావిలీ వీధిలో నివసించు కిషన్‌రావుగారింట ౧౫౦ రూపాయిల దొంగతనము జరిగినదని పోలీసు రిపోర్టు అయినది. విచారణ జరుగుచున్నది.

చెట్టునుండిపడి మరణించుట

సీతయ్య అనువాడు సేరేను చెట్టునుండి పడి గాయములయ్యెను. ఆసుపత్రిలో చేర్పించిన మీదట చనిపోయెనని సుల్తాన్‌షాహావలి వార్త.

కలరావల్ల రోజుకు నలుగురు మరణించుట

[illegible] హీనస్థితి

(నిజామాబాదు)

[illegible] ఎల్లారెడ్డి. [illegible]

[illegible] గ్రామము [illegible] కామారెడ్డి జిల్లా నిజామాబాదులో [illegible] మారికోపద్రవము [illegible] మాధవారము [illegible] రోజు నలుగురు [illegible] చనిపోవుచున్నారు [illegible] మహా జోరుగా [illegible] పద్రవమువలన [illegible] పురవాసులందరు [illegible] సర్వజన [illegible] గ్రామమునందు [illegible] ధర్మకార్యములకు [illegible]

[illegible] ఇదే కలరా ఉపద్రవ [illegible] ఇంకను మరణించుచు [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] పత్రిక [illegible]

[illegible] హైదరాబాదు దక్కన్]

ఆంధ్ర సారస్వత సమితి

నిజాం కాలేజి హైదరాబాద్

ఈసంవత్సరము జూలై ౨౮ వ తేది గురువారం సమితి ప్రారంభోపన్యాసము జరిగినది. బ్రహ్మశ్రీ విద్యాభూషణ విశ్వనాథశాస్త్రి ఎం. ఏ. గారు యధ్యక్షతపదవి నలంకరించిరి. శ్రీ జటావోలు సంస్థానపండితులును, స్నేహలతా కవితా సంఘాధ్యక్షులునునగు బ్రహ్మశ్రీ వి. [illegible] సుబ్బారాయడు. బి. ఏ. గారు తెలగుతెలంగాణపు [illegible] యనువిషయముపై [illegible] వారిని „కవిత్వము" [illegible] ప్రసంగింపుమని కోరగా దయతో వారంగీకరించిరి ప్రారంభ [illegible] విశ్వనాథశాస్త్రులు ఉపన్యాసకుల పరిచయము చేయుచు [illegible] శ్రీ కొల్లాపుర మహారాణీవారి సహాయమున నుపన్యాసకుల యధ్యక్షతపై జయప్రదముగ నడుపబడుచు పెక్కురు విద్వత్కవుల యభినందనములను బడయగలిగిన స్నేహలతా కవితాసంఘముయొక్క భాషాసేవ గొనియాడిరి. శ్రీ సుబ్బారాయడుగారి కవితా ప్రశస్తినిగూర్చి పలువురిచ్చిన యభిప్రాయ పద్యములలో నొండు రెండు చదివి యుపన్యాసకుల కవకాశమిచ్చిరి. శ్రీ సుబ్బారాయడుగారు రమారమి ఒకగంటవరకు కవిత్వమునుగూర్చి యుపన్యసించిరి. విద్యార్థుల మనంబులకు నాహ్లాదము కలిగించుచు కవిత్వము వ్రాయవలయునను నభిరుచి కలుగునట్లు మనోహరముగ పద్యములు చదివి [illegible] పించిరి. ఈనాడు ఆంధ్ర కవితాలోకమున పేర్వడ్డ మహనీయులలో కొందరి కవితావైశిష్ట్యములనుగూర్చి వివరించెప్పిరి. అందు కవిసార్వభౌములవారి శ్రీకృష్ణభారతి ప్రాశస్త్యముగుర్తించియు, ఆంధ్రకవితాసామ్రాజ్య చక్రవర్తులగు [illegible] పతికవి చంద్రముల అవధాన వైశిష్ట్యమును గుర్తించి [illegible] తిరుపతి వారి జలిబిలి ముద్దుపల్కులను గుర్తించి [illegible] రాజశేఖరవిలాసకాయుని రాణాప్రతాపసింహుని చరిత్రమునుండి [illegible] రాయప్రోలుసుబ్బారావు. విశేషలింగం పంతులుగారి [illegible] బలిజేపల్లివారి కవితామాధుర్యమును [illegible] చెప్పిరి.

[illegible] ఆంధ్ర భాషా [illegible] వినసొంపుగ మధురముగ నుపన్య [illegible] దేవిసంప [illegible] శ్రీ సుబ్బారాయుడు [illegible] సభాసదుల కృతజ్ఞతాపూర్వక [illegible] సభ ముగించెను.

కార్యదర్శులు.

హైదరాబాద్ ౫-౮-౩౮	జి. ఎల్. నారాయణ పద్మనాభ శాస్త్రులు.

[ఒక విశేషం]

సుప్రసిద్ధ న్యాయవాదులు [illegible] బూర్గుల రామకృష్ణారావు గారి కుమార్తె వివాహము [illegible] జరిగినది, [illegible] సీత [illegible] రావు [illegible] బి. ఎస్. సి. పరీక్షలో గెల్చినవారు [illegible] కన్యక నయస్సు [illegible] సంవత్సరము [illegible] విధుల సంపూర్ణ [illegible] జరిగినది. [illegible] బూర్గుల [illegible] వివాహ [illegible] సంపూర్ణముగా నివిహావ మాదర్శమైనదే.

ఉస్మానియ విశ్వవిద్యాలయభవన మూలరాతి స్థాపనము

౩౧ అమర్దాద్ ౬-౩౦ గంటలకు ప్రభువుగారు, స్వహస్తములతో ఆడిక్మెటులో, ఉస్మానియా విశ్వవిద్యాలయభవనపు మూలరాతిని స్థాపించిరి.

[illegible] జరిగెను. [illegible] ఆడిక్మెటువరకు [illegible] పెట్రోమా [illegible] ఆడిక్మెటు [illegible] కవాతు [illegible] పద్యము [illegible] డెను.

„ఓ నైజాం ప్రభూ!

మీకు ఆయురారోగ్యవృద్ధియగుగాక

మీవు „దక్కను" లో విద్యాదేవిని మేలుకొల్పితివి"

కట్టబడు భవనములకొరకు పెక్కురంగుల జండాలుకట్టియుండిరి. అక్కడనొక ప్రత్యేకడేరా ప్రభువుగారికై వేయబడియుండెను. అక్కడయు నొకకమాను „సుస్వాగత" ఫలకము ధరించియుండెను. ఆ డేరాపై ప్రభువుగారిని స్తుతించు పద్యము వ్రాయబడియుండెను.

కొంతదూరమున మఱిరెండు డేరాలు విజిటర్లకై వేయబడియుండెను.

ఇందు ౬-౩౦ ఘంటలనుండియే కళాశాలోపాధ్యాయులు, పత్రికాసంపాదకులు, గొప్పగొప్ప ఉద్యోగులు రాదొరగిరి [illegible] రాణావరులను [illegible] పత్నిసమేతులై విచ్చేసిరి

ఉస్మానియ విశ్వవిద్యాలయపు మేట్రిక్ పరీక్ష

పంజాబు విశ్వవిద్యాలయముచే అమోదించబడుట

పంజాబు విశ్వవిద్యాలయమువారు, ఉస్మానియా విశ్వవిద్యాలయపు మేట్రికు పరీక్ష తమ మేట్రికు పరీక్షకు సమానమని ఒప్పుకొనిరని తెలియుచున్నది.

శ్రీ విఠల ప్రసన్న



శ్రీవిఠల్ రుక్మాబాయి

శ్రీపండరీక్షేత్ర ఆషాఢశుద్ధ యేకాదశియాత్ర

యాత్రోత్సవములలో శ్రీవిఠోబాదేవుని దర్శించినవారి కమితపుణ్యము కలుగును

— ఉత్సవ ప్రకరణము: —

శ్రీభావనామసంవ॥ ఆషాఢశుద్ధదశమి (౨౦-౭-౩౮) శనివారము ఉత్సవప్రారంభము. మధ్యాహ్నం ౪ గంటలకు బందరు [illegible] పేట వాస్తవ్యులు శ్రీమాన్ శ్రవణం వెంకట వరదయ్య నాయడుగారు శ్రీజ్ఞానదేవ్ తుకారామ్ పాదుకలు పాలకీదిండి ప్రతిసంవత్సర వార్షికప్రకారము మహోత్సవము జరిగించెదరు.

ఏకాదశిఆదివారము ౨౧-౭-౩౮ ముఖ్యదివసం: బ్రహ్మోత్సవము సేవించుటమిగుల ప్రయోజనము.

ద్వాదశి సోమవారము ౨౨-౭-౩౮ పారణ, అన్నదానము జరుగును.

పౌర్ణిమ గురువారము ౨౫-౭-౩౮ గోపాలకాల మహోత్సవము జరుగును.

ఉత్సవసందర్భమున భక్తులుభజనలతో దయచేసి ఉత్సవములుసేవించి శ్రీవిఠోబాదేవుని తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీజ్ఞానదేవాదులవలె ప్రసత్తిచేసి శ్రీవిఠ్ఠలుని కృపకు పాత్రులగుదురు గాక.

శ్రీపంఢర్‌పూర్, బందరులోడ్, చిలకలపూడి, ౧—౭—౩౮.	ఇట్లు భక్తులపాదధూళి, భక్తవరసింహం.

ప్రభువుగారి శలవు

ప్రభువుగారు తేకిమపుచ్చుకొనుచు „ఇదొక గొప్పభవనముకానున్నది. నా విశ్వవిద్యాలయముపై ప్రథమతరగతి రాజ్యముపై వ్యయమగునంత వ్యయపరుపబడుచున్నది. దశ ద్వాదశవర్షములలో హైదరాబాదు ఎంతోవృద్ధిపొందగలదు అని శలవిచ్చిరి.

సుమారు ౫-౨౦ ఘంటలకు ప్రభువుగారువరలిరి. తరువాత పదేడేరాలలో సర్ మహారాజగారు, సర్ అక్బర్ హైదరీగారు, అలీనవాబ్‌జంగుగారు కొంతకాలమువరకు నిలచిరి. వీరిని పెక్కుసమూహము ఛాయాచిత్రములు తియబడెను.

ప్రభువుగారు కాంచనగిన్నెలోనిక్షేప్యము ఛావితోదీని మూలరాతిని స్థాపించుట

ఒక పెద్ద చదరపురాతి యు క్రమములో పెట్టబడియుండెను [illegible] నవ్వాదలీరజా [illegible] రికి బంగారపుగిన్నెను తాపిని ప్రభువుగారి హస్తములలో నిడుభాగ్యము కలిగెను అంతప్రభువుగారు స్వహస్తములతో తాపితో కొంత గచ్చును బంగారుగిన్నెలోనుండి దీసి పునాదిలోవేసిరి అంత యంత్రసులోనిరాయి విడువబడెను. అది పునాదిలోబడువరకు ప్రభువుగారు ప్రార్థనగావించిరి. వారికి సి అలీనవాబ్‌జంగు బహదూరుగారు, నవ్వాదలీరజాగారు, నారివార మెహతమాంలతో వెంబడియుండిరి.

తరువాత రాజయువరాజులు, గొప్పగొప్ప ఉద్యోగులలో ప్రత్యేకడేరాలో నాసీనులైరి. అచట భవననిర్మాణ ప్లానులు వేయబడియుండెను భవననిర్మాణపు ఛాయాచిత్రములు ప్రభువుగారికి సమర్పింపబడెను

ఛాన్సలరగు మహారాజ కిషన్ ప్రసాదుగారు సహాయ ఛాన్సలరగు నవాబుమెహదీయార్జంగ్ తర్వాత గొప్పయుగులంతగు నజరానాలొసంగిరి, అంత అందరి ఛాయాచిత్రములు తీసికొనబడెను.

తత్కాలికభవనములు

సెప్టెంబరు ౧౯౩౩ లో జరిగిన విశ్వవిద్యాలయ కౌన్సిలు తత్కాలికముకొరకు ఒకకోటు కమిటీ పిలువబడెను. నవాబు జుల్ఖదర్‌జంగు బహదూరు, మౌల్వీసయ్యదలీ రజాగారు నవాబుజయుర్ యార్జంగుగారు, మౌల్వీ తురాబలీగారు ఈ కమిటీ సభ్యులుగానుండిరి. [illegible] లక్షలు వ్యయపరచి స్థిరభవననిర్మాణము పూర్తియగువరకు ఆస్థిరభవననిర్మాణ నూతనమాసములలోగా నటయునని తీర్మానించిరి.

ప్రస్తుతము విశ్వవిద్యాలయము ౨౨ భవనములలో విభజింపబడియున్నది. పెద్దమొ సంవత్సరపు అద్దె ఒకలక్ష యగుచున్నది. కావున అద్దెబెహస్తుకుండే అస్థిరభవననిర్మాణము ప్రారంభింపబడి దాదాపు పంపూర్తమైనది. అకొన్నెలలో విశ్వవిద్యాలయము పైభవనములో ప్రవేశింపగలదని తెలియుచున్నది.

౨౨ రబ్బీఅవల్ ౧౩౫౭ హిజ్రి (౨౦ అమర్దాద్ ౧౩౪౭ ఫ) నాటి జరీదా గైర్మామూలీలో మ. ఘ. వ. ప్రభువుగారి ఫర్మాను వెలువడినది. తాము గతసంవత్సరములోను ఈ సంవత్సరము లోను [illegible] సంగూర్చి యు, కామానగూర్చియు కొన్ని ఫర్మానులు యిచ్చియుండబడెననియు, వాటినిగూర్చి దురభిప్రాయములు గలుగుండుట యేగాక, యథార్థమును గ్రహించుటలో కొంతకష్టము గలుగుచున్నదనియు ప్రభువుగారు అఫర్మానులో వ్రాయుచున్నారు. కాబట్టి సందేహములను తీర్చి యథార్థమును తీర్పుటఅవసరమని తలచి ప్రభువుగారు ఈఫర్మానును జారీచేసినట్లు తెలుపబడినది. పూర్వఫర్మానులలో తాముచెప్పినది సలహామాత్రమేగాని శాసనముగాదని ప్రస్తుతఫర్మానులో చెప్పబడినది. ఇస్లాములో ఏమతమునాశైనను వారివారిసత్కర్మముల ప్రకారము ఆచరించవచ్చును. అందువారికి స్వాతంత్ర్యముగలదు. ఇంకతఃఖ్య విషయములో యిదివరకు ఫర్మానులలో చెప్పబడినది. ప్రభుత్వమువారి యాజమాన్యముక్రింద జరుపబడుటవ్యనుగూర్చిగాని ఖాస్తిఖర్చులకుగాని సొంతయిండ్లలో జరుపబడు మజ్లిసులకుగాని అన్వయింపదు.

మ. ఘ. వ. ప్రభువుగారును, వారిపూర్వులవలెనే, ఎంతోచెడుత్రోవ బట్టనేగాని, మతవిషయములలో జోక్యము కల్గించుకొనకుండు సాంప్రదాయమును అనుసరించుచున్నారు. వర్ణస్థులు, నానామతస్థులు నివసించు రాజ్యమందు ప్రభువు ఇదేవిధముగ నుండవలెను. ఇస్లాంమతము విధించునదే మనగా, యితరమతములను దూషింపరాదు; ఇదిసన్మార్గము. మ. ఘ. వ. ప్రభువుగారు తాము ఇస్లాంమతస్థులయ్యు, ఇతరమతనాయకులయెడ నమకుగౌరవ భావముకలదనుట మాటతోఫర్మానును ముగించినారు.

ఆరోగ్యోన్నతి పాఠశాల గోషామహల్‌యొక్క తృతీయవార్షికోత్సవము

౩,౪ మహారేవర్ సన్ ౧౩౪౭ ఫ, సరియగు ౧౯,౨౦ జూలై సన్ ౧౯౩౮ ఈసోమవారము మంగళవారము రోజుల సాయంత్రం ౬ గంటలనుండి ఫిఙానంత్ బ్రహ్మణివాడిలో శ్రీపూజ్యస్వామి కర్మానంద్‌జీగారిచే „ధర్మము" మరియు „మానవజీవితము" గురించి ఉపన్యసింపబడును.

హకీం నారాయణస్వామి సెక్రెటరి

„ప్రభువుగారి ఆగమనము"

సరిగా ౪-౩౦ ఘంటలకు, యువరాజగారును, ప్రభువుగారును, విచ్చేసిరి. [illegible] కోత్వాలిబ్యాండువారు సలామునిచ్చిరి. ఛాన్సలరు సహాయఛాన్సలరుగారు వారికి స్వాగతమొసంగిరి.

రాజా బహద్దురుగారికి నర్సప్ప ఖానుల్లో స్పెషల్ ఆఫీసర్ పని

[illegible] ప్రభుత్వమువారు ప్రధాన మంత్రిగారి కోరిక మీద సమస్తే తోలగిపోయిన కోత్వాలు రాజాబహద్దురుగారిని ౫౦౦ జీతముమీద నర్సప్పఖానుకు స్పెషల్ ఆఫీసరుగా నియోగించిరి. రాజాబహద్దురుగారు మళ్లీ నియమింపబడువరకు [illegible] ఈ స్పెషల్ ఆఫీసరుఅయి ప్రతినిధిగా నుండెదరు.

ఉ. వి. వి. భవనములు

పై భవనములు ౧౪ లక్ష (౧౫౦ లక్షలు) రూపాయలతో పూర్తి యగును. ౧౫౦౦ ఎకరముల భూమి కొనబడెను. అందులో ౭౩౩ ఎకరములు స్వాధీనము చేసికొనబడెను. మిగత ఎకరములు స్వాధీనము చేసికొనుటకు ప్రయత్నము జరుగుచున్నది. ఇవి సంవత్సరములలో పూర్తి కాగలవని చెప్పుచున్నారు. ఇదివరకు సుమారు ౫౦ లక్షలరూపాయలు భవననిర్మాణమునకై మంజూరి గావింపబడినవి.

రాజ్యాంగ సంస్కరణములు

"పూర్వాత్ పూర్వం"

మ. రా. రా. శ్రీ గోలకొండ పత్రికా సంపాదకులు సన్నిధికి.—

అర్యా,

మనశాసననిర్మాణ సభా సంస్కరణముల విషయములో నొకవిశేషము ఇటీవల తమపత్రికలో ప్రకటింపబడియుండెను. ఈ విషయమున నాకు తెలిసిన సంగతులను పత్రికాపాఠకుల యుపయోగముకొరకు క్రింద వివరించుచున్నాను.—

మన రాజ్యమున శాసననిర్మాణసభయను సంస్థ ౧౩౦౯ ఫసలీలో ఏర్పడినది. అనగా నేటికి ౪౦ సంవత్సరములకు పూర్వము, కాని అకాలపు స్థితిగతులనుబట్టి దీనియందు ప్రజలకు ప్రాతినిధ్యము ఇయ్యబడలేదు. ఈ నలుబదిసంవత్సరముల కాలములో బ్రిటిషుయిండియాయందు మూడుమారులు శాసనసభలు సంస్కరింపబడినవి. ప్రజలకు ప్రాతినిధ్యము హెచ్చించబడెను. ఇక నాల్గవసారి సంస్కరణము మహాగొప్పది, జరుగబోవుచున్నది. దానికొరకే ఇటీవల మూడుమారులు రౌండుటేబిలు కాన్ఫరెన్సులు, ఒక జాయింటుకమిటీ ఇంగ్లాండులో జరిగినవి. ఈవార్తినటికేని మహాఘనతవహించిన మన ప్రభువుగారు తమ ముఖ్యమంత్రులను ఎంతో వ్యయప్రయాసములను భరించి పంపినారు. వీరు ఇంగ్లాండువెళ్లి సభలలోపాల్గొని బ్రిటిషుఇండియాలో జరుగనున్న సంస్కరణముల తత్వమును బాగుగ తెలిసికొనివచ్చినారు. ఇది ప్రసిద్ధమైన సంగతి. ఇక మనసంగతిమాత్రము,

నలుబదిఏండ్లక్రిందట ఏర్పడిన మనశాసన నిర్మాణసభలో ప్రజాప్రాతినిధ్యపద్ధతిని ప్రవేశపెట్టవలయునని మహాఘనత నిజాము ప్రభువరేణ్యులు ౧౫ సంవత్సరముల క్రిందట తోచినందున శ్రీవారు ౧౮ జమాదిలవ్వల్ ౧౩౩౮ హి. తారీఖుగల ఫర్మానుద్వారా శాసననిర్మాణసభను విశాలపరచుటకు పథకములను సిద్ధముచేయవలసినదని ప్రధానమంత్రిగారికి ఆజ్ఞయొసగుచు ఈపథ రాజ్యాంగములోని ముఖ్యాంగముగనుక దీనిని ఇంకను ఎక్కువ యుపయోగకరముగా చేయుట అవసరమని అభిప్రాయమును ప్రకటించిరి. ఆఫర్మానులో శ్రీవారు ఈ క్రిందివిషయములను ముఖ్యముగా గమనించవలసినదని ప్రధానమంత్రి కాజ్ఞయొసంగిరి:—

[౧] సభలో ఎన్నికపద్ధతిని చాల విశాలపరచుట.

[౨] ప్రత్యక్షముగా వోటుఇచ్చుపద్ధతి.

[౩] ప్రత్యేకములగు జనసంఘముల పక్షమున సభాసదులను ఏర్పరచుట.

[౪] అల్పసంఖ్యాకులగువారి హక్కులు.

[౫] వోటుఇచ్చు హక్కు ఎవరెవరికుండును.

[౬] సభాసదుల కర్తవ్యములు, అధికారములు.

ఈయంశములను తీర్మానించుటకు ఒక అధికారిని ఏర్పరచి వారినివేదికను బాబెహుకూమతు యొక్క అభిప్రాయము సహితముగా మాకుపంపవలసినదని ప్రభువుగారు పైఫర్మాను ద్వారా శాసించిరి, ఇది ౧౫సంవత్సరముల క్రిందటి ముచ్చట.

ప్రభువుగారి ఆజ్ఞానుసారము ప్రత్యేకాధికారిగా కే. శే. రాయ్ బాలముకుందముగారు నియోగింపబడిరి. వీరు సంవత్సరమునకుపైగా ఎక్కువకాలము శ్రమచేసి పైవిషయము లన్నిటిని గూర్చి సాక్ష్యములను సంపాదించి రెండు సంపుటముల సిద్ధముచేసి, దానిని బాబెహుకూమతుకు పంపిరి! బాబెహుకూమతు [illegible] సర్ అక్బరుహైదరీగారు సర్ అలీఇమాంగారు [illegible] ఆఫ్యాత్రిందివి [illegible] గారి ఆధ్యక్షత [illegible] పరిశీలనము చేయుచుండిరట! కాని యీనాడు ఈకాదర్శప్రభువుగారి సొమ్ము సమస్తము పొందినవారే ఆయిన ఇప్పుడును గొప్ప అధికారులు సంరక్షించుచున్నారు. ఆయినను పైవారుగత్రిరోముకల సర్ అలీఇమాంగారు రిపోర్టు ౧౯౨౧ సంవత్సరములో సిద్ధముచేయించినదియు ఆరిపోర్టు కార్యాలయములో ఉన్నదట! మనకెంతయు ఖేదకరము. కాని ప్రధానమంత్రిగారి రిపోర్టు ఈవిషయమున సిద్ధమైనది నేటికి ౧౨ సంవత్సరములు కావచ్చుచున్నది!

తరువాత ప్రధానమంత్రిగారు ప్రభువుగారికి ౧౩౪౨ హిజ్రీలో అనగా ౧౦ సంవత్సరముల క్రిందట నలుగురు సభాసదులుగల ఒక కమిటీని ఈ విషయమున అభిప్రాయమిచ్చుటకై ఏర్పరచుట మంచిదని ప్రభువుగారికి సూచించిరి. ఆ సభ్యులు ఎవరనగా (౧ నవాబ్ రియాసత్ జంగు బహద్దరు (౨) నవాబ్ హైదర్ నవాజ్ జంగు బహద్దరు, (౩) నవాబ్ నిజామతు జంగ్ బహద్దరు, (౪) [illegible] (మ. కృష్ణమాచారి గారు) దీనిని ప్రభువుగారు ఆమోదించి ౧౩౪౨ హిజ్రీలో ఫర్మానుద్వారా కమిటీ నేర్పరచిరి. ఈ కమిటీవారి రిపోర్టు ౧౩౪౪ హిజ్రీలో బాబెహుకూమతుకు చేరుచున్నదట. కాని ఆయనను, దానిని ఆలోచించి వారు ౧౩౪౩ హిజ్రీలో ప్రభువుగారికి కమిటీ రిపోర్టు పంపిరి. మీదపైన ప్రభువుగారు ౧౩౪౪ హిజ్రీలో అనగా ౯ సంవత్సరములక్రిందట, ఇన్నేళ్లయిన్ను కొనసాగని రాజ్యాంగసభయొక్క ఉన్నస్థితి అమలులో ఏయేదస్తూరులో ఏ యేమార్పులు చేయవలయునో సూచించుచు చిత్తుశాసనమొకటి సిద్ధముచేయవలసినదని ఆజ్ఞాపించిరట! ఇది రెండవదశ!

ప్రభువుగారి ఆజ్ఞానుసారము చిత్తుశాసనమును తయారుచేసి కమిటీవారు ౧౩౪౫ ఫసలీలో అనగా ఏడు సంవత్సరముల క్రిందట బాబెహుకూమతులో పేషుచేసినమాదట. వారు విచారించి కమిటీవారు తయారుచేసిన రిపోర్టును ఈ క్రింది సభాసదులుగల యొక కొత్తకమిటీవారి ఆలోచనకొరకై పంపిరి. ఈ కొత్తకమిటీసభ్యులు ఎవరనగా (౧) కర్నలు సర్ రిచర్డు ట్రెంచు, (౨) నవాబ్ నిజామతుజంగుబహద్దరు, [౩] నవాబ్ అకీల్ జంగుబహద్దరు [౪] నవాబ్ హైదర్ నవాజ్ జంగుబహద్దరు, [౫] నవాబ్ సర్ అమీనుజంగు బహద్దరు. పాశ్చాత్యపైనంతత్వముతో చిత్తుశాసనములో అవసరములగు మార్పులు చేయుట బాబెహుకూమతులో పెట్టుటకు ఈకమిటీవారు కోరబడిరి. ఇది మూడవదశయొక్క ఆరంభము!

ఈ ౭ సంవత్సరములలో ఒక మెంబరుకు మాత్రము అభిప్రాయమిచ్చు అవకాశము కలిగినదట! తక్కినవారలుకికి అవకాశముకలగలేదట. కాని మరియొక చిక్కు కలిగినది. ఈ ౫ మెంబరులలో ౨వ ౫వ మెంబర్లు ఆయుద్యోగమునలేరు కనుక మరియొకకొత్తకమిటీని ఏర్పరచవలసినదని బాబెహుకూమతువారు ప్రభువుగారిని ప్రార్థించవలసివచ్చును. ఇది నాల్గవదశయగును. ముత్తమిమీద మనరాజ్యాంగసంస్కరణముల సమస్య ౧౫ సంవత్సరముల క్రింద ఎట్లుండెనో నేటికిని ఒట్లేయున్నది.

రాజ్యాంగసంస్కరణముల విషయములో ప్రజలపక్షమున జరిగిన యత్నములనుగూర్చి నేను వ్రాయలేదు. ముందెప్పుడైన అవకాశముకలిగినచో వ్రాసెదను.

ఒకముల్కీ.

గోలకొండ సిగ్రేటు ఫ్యాక్టరీ యజమాని మరణము

మహమ్మదు అబ్దుస్సత్తారు సా॥ గోలకొండ సిగ్రేటు ఫ్యాక్టరీ యజమాని కుమారుడు, శుక్రవారం రాత్రి౭-౩౦ గంటకు నారాయణగూడలో నున్న తన స్వగృహమందు హృదయ చలనము ఆగిపోవుటచే మృతినొందెను. శనివారం ౪ ఘంటలకు తక్కగుజరాతిమా కాంగ్రాటుతో కళేబరము పూడ్చివేయబడెను.

కళేబరమును దీసికొనిపోవునప్పుడు సుమారు ౫౦౦ వందల జనులు వెంబడించియుండిరి సిగ్రేటు కార్ఖానాయందు నౌకర్లందరును వెంబడించియుండిరి

ఖుఫ్యా పోలీసులకు బహుమానము

మౌల్వీ ఫజల్ రసూల్ ఖాన్ సా॥ అపరాధ పరిశోధక శాఖ సదరమీనుగారికి, మౌల్వీ హబీబు మహమ్మదు సా॥ నాయబు సదరమీనుగారికి, ప్రభుత్వమువారు మంచి పరిశోధన గావించి సాంతకుల బట్టినందులకు, ఒకొక్కరికి ౫౦ రూపాయల బహుమతి యివ్వబడెను.

గోలకొండపత్రికలో ప్రకటించిన చెన్నపట్టణము వెండి బంగారు నగలను తెచ్చి [illegible] మందిరమునందు హత్యగావించి పారిపోయిన విషయము పాఠకులెరుంగుదురు. పరిశోధనానంతరము, [illegible] చార్జిషీటు వేయుబడి విచారణజరుగుచున్నది. నేరస్థులు హైదరాబాదులోనున్నారు.

రాజాధర్ రాజగిరీగారికి జ మైసూరు సన్మానము

మైసూరు జన్మదినోత్సవ సందర్భమున

౨౩ జూన్ సాయంత్రము ౭ ఘంటలకు రాజాధర్ రాజగిరీగారు వెళ్లిరి. పరేడు సమయంబున దివాన్ బహదరు సర్ మిర్జాఇస్మాయిలు, రెసిడెంటు బహదరుగార్లతో సమానముగా మొదటితెరనందు రాజాధరరాజగిరీగారాసీనులైరి. ఆదేరాత్రి గవర్నమెంటు విందు న్యాసులకు రాజాధర రాజగిరీగారేగిరి

౨౪ జూన్ నాడు జరిగిన ఫలాహార సమయములో గూడ రాజాగారు పాల్గొనిరి.

౨౫ జూన్ రోజు మహారాజాగారు అశ్వముల పన్ద్యాటలదర్శించి రాజభవనమునకే తెంచునప్పుడు మహారాజాగారు స్వయముగా నాలుగుఅశ్వములశకటమును తోలుచుండిరి. అందు రెసిడెంటుబహదరుగారు సపత్నీకులై యుండిరి.

మున్నూరుకాపు సంఘము

ఉపసంఘ సమావేశము

౨-౭-౧౯౩౪వ తేది నాడు హైదరాబాదు నగరము, ఇసామియాబజారులో సౌజ్ఞ వరసింహముగారి మకానమునందు శ్రీయుత గో॥ వెంటయ్యగారి అధిపత్యమున మున్నూరు కాపుసంఘముయొక్క ఉపసంఘసమావేశము జరిగెను. మున్ముందు జరుగనున్న మహాసభకు అంతరంగికసభ్యులపట్టికను, మరియు చందాపట్టికను తయారుచేయుటైనది. ఇదివరకు ఉపసంఘమునందు ఇద్దరుసభ్యులు వదలుకొన్నందువలన నూతన సభ్యులను ఎన్నుకొని వారి ఆమోదముపొందుటకు ఏర్పాటుచేయుటైనది. చందా విషయమై ఆలోచించి సభ్యులవద్దకు వెళ్లి అతిత్వరగా చందాలను ప్రోగుచేయువిషయమును ఆలోచించటైనది. తరువాత ఉపహారవిందుతోను, అధ్యక్షునికి కృతజ్ఞతాపూర్వకముగు వందనముతోను సభముగిసెను.

(పదియవ పేజి చూడుడు)

గోలకొండ పత్రిక
(శ్రీభావనామ సం॥ జ్యేష్ఠ బ॥౧౩
సోమవారము

పరమత సహనశీలత

మతవిషయమున సు. ఘ. వ. మన నిజాం ప్రభువుగారు మరియొక ఫర్మాను నీయవలసి వచ్చినది. స్థలాంతరమున ౨౨ రబీయులవల్ ౧౩౫౩ హిజ్రీ తారీఖునాడు ప్రభువుగారు దయచేసినట్టి ఫర్మాను ప్రకటింపబడియున్నది. ఇదివరకు రెండు పర్యాయములు మతవిషయములగు ఫర్మాను లీయబడియుండెను. వాటినిగూర్చి కొన్ని అపోహలను తొలగించుటకై ప్రస్తుత ఫర్మాను ఈయబడినదని ప్రభువుగారు తెలుపుచున్నారు. ఈఫర్మానులోని విషయము క్రొత్తదికాదు.

ఇపుడు భారతదేశమందు శాంతిసౌఖ్యములు నెలకొనుటకు ముందు పరిష్కరింపబడవలసిన ముఖ్య సమస్యలలో స్వయంనిర్ణయాధికారముతో పాటు హిందూముసల్మానుల సామరస్యముకూడ చేరినదని గొప్పగొప్ప నాయకులుకూడ అంగీకరించక తప్పదయ్యెను. ఈ హిందూ ముసల్మానుల మధ్య ప్రస్తుతము సామరస్యము లేకుండుటకు ఒక కారణము పరమతాసహనమే.

నిజాంరాష్ట్రమందు హిందూ మహమ్మదీయ సంబంధములగు విరోధములు ఎక్కువబాధను కలుగజేయనందుకు మనము సంతోషించవలసియున్నది. అయినను ఈసంతోషము సంపూర్ణముగా నిష్కళంకమని చెప్పవీలులేదు. ఏలననగా ప్రభుత్వమువారు ఒక మతముయెడ పక్షపాతము చూపించుచున్నారని అనుమానము మతిరియొక మతస్థుల హృదయములలో యుండునంతకాలము భయము పూర్తిగాపోదు. కాబట్టి పర్రాష్ట్రమందు గాని అధికారులు పైమెట్టునుండి క్రిందివరకు తమ చర్యలను పక్షపాతమునకు అవకాశ మీయకుండ న్యాయబుద్ధికి లోబడియుండునట్లు జూచుకొనవలయును.

దయామయులగు మన ప్రభువుగారు తమ ఉన్నతాశయములను స్పష్టముగ నొక్కిచెప్పుచున్నప్పుడుగూడ మనరాష్ట్రమందు అనుమానములకు అవకాశము గలుగుచుండుట విచారకరము. ప్రభువుగారు తమ క్రొత్తఫర్మానులో యిస్లాంమతము పరమతసహనమును బోధించుచున్నదనిరి. అటువంట యిస్లాం మతస్థులు ఇతరమతస్థులను బలాత్కారముగ తమమతములో జేర్చుకొనుటకు యత్నించినచో ప్రభువుగారి వ్యాఖ్యానానుసారము అది తుదకు స్వమతద్రోహమేగదా యగును? ప్రభువుగారి ఈ దివ్యసందేశము ప్రభుత్వమునందయు, నగరములో మంత్రులు మొదలుకొని గ్రామములలో గ్రామోద్యోగులవరకు, నరసరమునకు వ్యాపించినట్లు వ్యాపించి హృదయ పరివర్తన చేయునంతవరకు అన్ని పక్షములవారును సమానముగా న్యాయమును పొందుచు సుఖించుటకు ఆటంకము ఉండును. ప్రభువుగారి అభిప్రాయము న్యాయమైయున్నప్పుడు ప్రభుత్వమునందు క్రింది అధికారుల చర్యలు తద్విరుద్ధముగానుండుట లేకుండునట్లు సర్వప్రయత్నములు చేయబడునని ఆశించుచున్నాము

పరిశంసనీయమైన విషయము

కాశ్మీరుసంస్థానములో ముసల్మానులకీ సంవత్సరము విశేషముగా నుద్యోగము లిచ్చినారను వార్తవిని మేముచాలా సంతోషించినాము. కాశ్మీరులో నూటికి ౮౦ వంతున ముసల్మానులున్నారు. మహారాజుగారు హిందువులు. అయినను రాజుకు మతము ప్రధానముగాదు. అది తనయింటిలో నుండతగినదే. బహుళసంఖ్యాకులైన ప్రజలెవ్వరో వారిదేసంస్థానమనవలెను. ఈనియమానుసారము కాశ్మీరము హిందూసంస్థానముకాదు అదిముసల్మానుసంస్థానమే. ముసల్మానులదే హక్కువిశేషముగా నుండవలెను. నూటికి ౮౦ మంది ముసల్మానుల ద్రవ్యమే ఖజానా నిండుచున్నది. ౮౦ ప్రతిశతి ముసల్మానుల అధికారులపై ముసల్మానుల హక్కులపై ముసల్మానులక్షేమముపై ఖర్చు అయితీరవలసినదే. కావున ముసల్మానుఉద్యోగులసంఖ్య నూటికి ౮౦వరకు అయిననాడే మేము మహారాజుగారికి ధన్యవాదము లిచ్చువారము. ఇప్పుడు కావించిన మార్పు ముందు కావింపబడుదానికి నాందియని నమ్ముచున్నాము.

ఇది పరిశంసనీయమా కాదో ?

పుదుక్కోటలో విశేషసంఖ్యలోనుండుముసల్మాను విద్యార్థులకు ఖురానెషరీఫు పాఠము నేర్పునట్లు ఏర్పాటుచేసినారని వినుచున్నాము. మా యభిప్రాయమున హిందూస్థానములో మతము అనువస్తువు సారాకైపువలె, దయ్యమువలె, భేతాళునివలె జనుల మెడలపై పనిచేయుచున్నది. ప్రతివాడును తనమతమును తనవంటవలె యింటనే యుపయోగించుకొనవలెను. బయటికివచ్చునపుడు తన మానవత్వమును (Humanity) మాత్రమే తీసికొని రావలెను. మనదేశములో పరిస్థితులు తలక్రిందగుటవలన జనులు మతముపేర చేయరాని ఘోరములు చేయుచున్నారు. కావున ప్రభుత్వమువారు మతముతో జోక్యముకలిగించుకొనగూడదు. ప్రపంచములో నేడచ్చటను మతకలహములపేరు వినము. ధనికులకును (Capitalists) కూలీలకును (Labourers) తగవులు వినుచున్నాముగాని హిందూముసల్మానుల "కంఠాకంఠి" యుద్ధములు ఈ దరిద్ర దామోదరుని నిత్యతాండవమూపు దేశమందే వినుచున్నాము. మనదేశములో నీ మత పిశాచమునకు ఉచ్చాటన మంత్రములు చదువు మాంత్రికు లెప్పుడు దొఱకుదురో యేమో . యాదయ్యమునకే యెఱుక !

[illegible] కొండా నారాయణ రెడ్డిగారు [illegible]

మొన్న మంగళవారమునాడు కొండా నారాయణ రెడ్డిగారు గతించిరని తెలుపుటకు మిక్కిలి విచారపడుచున్నాము. వీరు మాసంపాదకులగు కొండా బాలకృష్ణారెడ్డిగారి యగ్రజులు. వయస్సు ౩౮ సంవత్సరములు. హైకోర్టు వకీలుగా పని చేయుచుండిరి. వకాలతుకూడ బాగుగా జరుగుచుండెను. మంచి దృఢకాయులు. చాల యుల్లాసవంతులు. వీరికి సుమారు సంవత్సరమునుండి క్షయవ్యాధి ప్రారంభమయ్యెను. కాని నాలుగుమాసముల క్రిందనే వ్యాధి మించినతర్వాత నిది క్షయయని గుర్తింపబడెను. మదనపల్లిలో ౩ మాసములుండిరి. కాని లాభము లేకపోయెను. అచ్చటనుండి నగరమునకు ౨౫ దినముల క్రింద వచ్చిరి. కాని దినదినము క్షీణించుచు తుదకు చనిపోయిరి. వీరియకాలమృత్యువువలన ఆంధ్రులలో నుత్సాహవంతులును, ప్రజోపయోగియునగు నొకరు తక్కువైనందులకు ఆంధ్రసంఘమునకు నష్టము కలిగినది. వీరి పెద్దన్నగారగు వేంకట రంగారెడ్డిగారికిని, చిన్నవారగు బాలకృష్ణారెడ్డిగారికిని మాసానుభూతిని తెలుపుకొనుచున్నాము. దైవము కీర్తిశేషులయాత్మకు శాంతిని నమకూర్చుగాత.

సహాయ సంపాదకుడు.

రెడ్డివసతిగృహము
పురాతన విద్యార్థులకు విన్నపము

సోదరులారా!

పూజనీయులగు శ్రీయుత రాజాబహాదుర వేంకటరామారెడ్డి, ఒ. బి. ఇ. గారు తమపదవిని విజయవంతముగా నిర్వహించియుపకారవేతనము పొందిన శుభసమయమున రెడ్డివసతిగృహ విద్యార్థుల (పురాతన, ప్రస్తుత)పక్షమున ౭ వ మహాశేవరు శుక్రవారము సాయంత్రము ౫౹౦ ౪౹ లకు రెడ్డివసతిగృహ భవనమునందు అభినందనపత్రము సమర్పించుచున్నాము. మాకు చిరునామాలు తెలిసినంతవఱకు గ్రామపాంతములయందుండు పురాతన విద్యార్థులందఱికిని ప్రత్యేకాహ్వాన పత్రికలను, ఇదివరకే పంపియున్నాము. ఆహ్వానము లందనివారు, ఈవిన్నప మాలకించి తప్పక శుభసమయమున హైదరాబాదుకు దయచేసి యుత్సవమును జయప్రద మొనర్చవలయునని వేడుచున్నాము.

కార్యక్రమము

౧. ప్రార్థన.
౨. అధ్యక్షుని యెన్నిక.
౩. ఉపన్యాసములు.
౪. సన్మానపత్ర సమర్పణము.
౫. రాజాబహాదురువారి సమర్పణము.
౬. అధ్యక్షోపన్యాసము.
౭. అల్పాహార విందు.
౮. బాలభటుల వినోదములు.

ఇట్లు విధేయుడు
డా॥ పుల్లారెడ్డి
(D. R. C. P. M. R. C. S. D. L. O)
(ఆహ్వాన సంఘాధ్యక్షుడు)

దర్శన ప్రచారము
వాషింగ్టన్ కీ బూకర్

శ్రీ నిడదవోలు సత్యనారాయణమూర్తి
బి. ఏ., బి. ఇ. డి. గారు

సరియగు పంటభూములలో పండించవలసిన సరియగు ధరలు గాక రయితు కడగండ్లపుచేడే యీ కాలములో ఒక యకరము భూమిపై సంవత్సరమునకు ౮౦౦ పౌనుల ఆదాయము తీయగలిగిన కర్షక సార్వభౌముని జీవితమునుగూర్చి జనులకు యెంతయు వివరముగ ఉపయోగకరమనుటకు ఈ పంటకొమ్ముగాడే ఘారన్ నీ బూకర్

ఇతడు అమెరికా సంయుక్త రాష్ట్రములందలి మ్యాక్సీస్ జిల్లాలోని బ్రిడ్జిటర్ పట్టణమున ౧౮౬౨వ సంవత్సరము న జన్మించెను. ఇతని తండ్రి అమెరికాకు వలసపోయిన ఆంగ్లేయుడు కొలదిమాత్రము భూమిగలరైతు వ్యవసాయమునందలి మెలకువలు తెలిసినవాడు గాకుండుటచే దారిద్ర్య వ్యాధిపీడితుడైయుండెను అందుచే బుకుకడను సీబూకు పంచ వర్షప్రాయమునందే కూలిపని బోవాలెను.

ఇతడు మొదటినుండియు కష్టించి పనిచేయువాడు. కాయకష్టముతోపాటు మేధా పరిశ్రమకూడ చేయుచుండెను. పుస్తక పఠనమును పత్రికాపఠనమును వీనికి యభిమాన కార్యము. వ్యవసాయ విషయమున నితడు చదివినదానిని కార్యరూపమును దాల్చునటులు చేయుట కొరకు యత్నించుచుండెను ఇతడు పాఠకుడే గాక యోచనాపరుడుకూడ నైయుండెను.

ఇతడితనివనియందుల్ల సాధుపరికి వ్యవసాయము నెడ మూడుశీర్షికలు వర్తింపాయములను గలవాడాయెను.

౧ నేలకు ఎక్కువ వరము కొరవలెను
౨ పొలముకు ఎరువు గావలెను
౩. సంవత్సరమునకొక పంటతో తృప్తి పడకూడదు.

దీని ననుసరించి మొక్కలపై కృత్రిమ వర్షమును కురిపించుటకుగాను ఒక విధానము నవలంబించెను. అరడుగులవెడల్పు కొయ్యలపై పెట్టిన గొట్టములను బోసిచ్చి వానికిసన్నని రంధ్రములను చేసెను. ఏర్పడియున్న కొక్కగొట్టము గల దుముగొట్టము లగుండ నీరు పోవునప్పుడు రంధ్రములనుండి నీరుకిపచ్చి వర్షబిందువులవలె మొక్కలపై బడునట్లు చేసెను దీనిని మూడు ఎకరములపై ప్రయత్నించి చూచెను దీనవలన వచ్చిన ఫలితములు మిక్కిలి లాభకరములుగ నుండెను

వ్యవసాయ కార్యములందు తండ్రి కుమారుడిరువురును గూడ కలసి పనిచేయుచు లోకవత్సరమున ౫౦౦౦ పౌనుల లాభమునుదీసిరి దీనిని తండ్రిబ్యాంకులో వడ్డీకి వేయవలెనని తలచెను కాని కుమారుడు స్తీబూకు అందు కీయకొనలేదు దానినంతను భూమిపై వెచ్చింపనెంచెను అతడాధనమును భూమిపై వెదజల్లెననవచ్చును.

భూమికి ప్రకృతివలన కలుగుసారము సగము మాత్రమే మిగిలినసగము సారమును యజమాని చేయవలెను. ఇరుపు పెంటయవలదని భూమికి పెంటయొక్క యావశ్యకత యెంతయొక్కవో నీబూకుకు తెలిసినంత యితరులకు తెలియదు యకరమునకు ౮౦౦ పుట్ల పెంటవేయించెను అసాధారణ ౧౨ పుట్ల యెముకల పొడుమును వేయించెను. ఇది చూచి తోడి వ్యవసాయదారులు సీబూకునకు మతిభ్రమించినదయుండెనని తలచిరి అందాలోచ్యవేమున్నది?

యకరము కౌలునకు ఖరీదు	౩౦	పౌనులు
పెంటకొట్టుటకు	౭౪	,,
వ్యవసాయపు ఖర్చులు	౬౦	,,
మొత్తము	౧౬౪	,,

ఒక యకరమునకింత ఖర్చుపెట్టువాడున్నాడా కొరా!

అపుడుకొరా అనంతర ఫలితములవలనగాని తేలదు. ఇంకొకొక్క యకరముపై సాలునకు ఆదాయము ౮౦౦ పౌనులుండెనన్న నో మీరు విశ్వసింతురా?

ఇంకరాబడి అతనికెట్లు కలిగెనో చూడుడు ఫిబ్రవరి ౨౫ వ తేదీని ప్రినాకు పొరెను; ఏప్రిలు ౧౫ నాటికి తీసి నేసి ౩౦ పౌనులకమ్మెను. మే ౧౦ ని బంగాళా దుంపలుపాతె ఆగస్టు ౧౦ కి ౫౦ పౌనులకమ్మెను. ఆగస్టు ౧౧ వ తేదీన సాలు ఆఖ్రోటులలో ౧౧౦ పౌనుల కమ్మెను మొత్తముగా ౭౦౦ పౌనులు

రెండవసంవత్సరము స్ట్రాబెర్రీలవల్ల ౧౬౦ పౌనులువచ్చెను మూడవసంవత్సరము స్ట్రాబెర్రీలవల్ల ౭౬౦ పౌనులు లెట్యూసు వల్ల ౨౦౦ పౌనులు క్యాబేజిల్లనుండి ౫౦ పౌనులువచ్చెను మొత్తము ౮౦౦ పౌనులు. ఈసమయమున కి పిండములోను ౨౯౦ పౌనులువచ్చెను. అన్నియున్నను యోసు యకరమునకు ౧౧౨౩ పౌనులు నీకా ఫలితము, ఇదియందులకై

[illegible]

లెట్యూసు	౨౪౧౧౦	పౌనులఖరీదు
క్యాబేజి	౩౬౫౫	,,
ముల్లంగి	౩౩౬౦	,,
స్పినాక్	౬౩౯౪	,,
ఉల్లిపాయలు	౪౧౫౪	,,
బంగాళాదుంప	౪౧౫౭	,,
స్ట్రాబెరీలు	౫౩౭౧	,,
దోసకాయలు	౩౫౦౯	,,

ఇవి ఈయంకెలను జాచినచో చదువరులకు కంస్తుతిరుగుటలేదు. నదీజలములచేతడిసి ఏళ్లెల్లకాలమును మూర్వురకృషిచేగాని ఫలప్రదమైన భారతదేశములో తరతరములనుండి వేద్యకాలల మలయమునైన ఏ భారతీయుడైన నిట్టిదీక్షతో వ్యవసాయమును సాగించగలుగుచున్నాడా? లేదు కారణమేమి! మనవారియందలి జడత్వమే దీనికిగారణము.

శీతకాలమున భూమునందుకు పంపుచేయుటకుపడిన సీబూకుపొలములలో పంటలు పండుచుండును. ఒక్కొకదానికి ౨౦౦౦ పౌనులకొప్పున వ్యయపరచి అర గాజుకొండ్లను కట్టించి యందు కాయగూరలను పండించి యతడు లాభము ను పొందుచున్నాడు

ఇతనిచేతిక్రింద రోజునకు ౩౦౦ అమంది పనివాండ్రు పని చేయుచుందురు ఇతడు వ్యవసాయదారుడనుట పొసగదు, మోటారులు గాజుపోయిన ఫ్యాక్టరీలలో తయారుచేసినట్లు ఇతడు తన సారవంతములగు పొలములలో కాయగూరలను తయారుచేయుచున్నాడనవచ్చును గాలిలో దీపముపెట్టి దేవుడా నీవే దిక్కనియు గాలిలో నిరీక్షించువాడు గాడు తాను భూమి మీద తెచ్చించిన ప్రతిదమ్మిడీ మొలకెత్తి కాయలుగాచెనా లేదాయని చూచుభావుకుడు ఇట్టి రైతులున్న దేశము నిత్యకల్యాణ పచ్చతోరణముగ వెలుగగలదు

(సమదర్శిని)

భూలాభాయి దేశాయిగారి జీవిత సంగ్రహ చరిత్ర

భూలాభాయిగారు ౧౩-౧౦-౧౮౭౭ వ తేదీని సూరతు జిల్లాలో బుల్సారులోజనించిరి ఇతనితండ్రి బుల్సారులో గవర్నమెంటు ప్లీడరుగానుండెను ఆతనికిపుట్టినబిడ్డలలో భూలాభాయిగారొక్కరే మిగిలిరి, తక్కినవారందరును మృతినొందిరి. బొంబాయిలో న్యూహైస్కూలులో చదివి భూలాభాయిగారు మెట్రిక్యులేషను పరీక్షలోనెగ్గిరి ఎల్ఫిన్‌స్టను కాలేజిలోచదివి బి ఏ ఫస్టుక్లాసులో పాసైరి విశ్వవిద్యాలయము లాడమునెట్టి ఓ సి ఎస్ పరీక్షకుచదువుము అని దొరతనము వారు తెలిపిరిగాని కుటుంబసంబంధములగు చిక్కులవలన భూలాభాయిగారికది వీలులేకపోయినది తరువాత ఎం ఏ పట్టము నబడసి అహమదాబాదులో గుజరాతు కాలేజిలో ప్రొఫెసరుగా రెండేండ్లుపనిచేసిరి తరువాత బొంబాయిలో న్యాయవాదవృత్తి నవలంబించి అచిరకాలములోనే గొప్పఖ్యాతిని బడసిరి.

తరువాత నితడు హోమురూలులీగులోచేరి ౧౯౧౯ వరకు పనిచేసి రాజీనామానిచ్చెను అదిమొదలు రాజకీయము లనుండి విరమించెను. ౧౯౨౬లో బొంబాయి ప్రభుత్వ మంత్రి పదవిని స్వీకరించమని హైకోర్టు న్యాయమూర్తి పదవిని యిచ్చెదమనిరి గాని భూలాభాయిగారంగీకరింపలేదు ౧౯౨౮లో నితడు కొంతకాలము బొంబాయిలో అడ్వకేటు జనరలుగా పనిచేసెను బొంబాయిస్వామ్య నిర్వహణకు తరపున పనిచేయుట కేర్పరుపబడిన సంఘమున సభ్యుడుగానుండి యితడు ప్రత్యేకముగా నొకరిపోర్టు[illegible] కొరకు ఆర్థిక సంఘ[illegible] భూలాభాయిగారు రిపోర్టునే ఆమోదించిరి ౧౯౨౮వ సంవత్సరమున బార్డోలి ప్రభుత్వము ప్రజలకు అన్యాయము చేయుచున్నదని యఖ్యాతిని గలిగినది అప్పుడే భూలాభాయిగారికి పండిత మోతీలాలు నెహ్రూగారితో పరిచయము కలిగినది.

౧౯౨౮లో బార్డోలి సత్యాగ్రహము ప్రారంభమైనది. దానినిగూర్చి విచారణసంఘము యొకటి (బ్రూమ్‌ఫీల్డు కమీషను) కృషికులపక్షమున వాదింపగోరి భూలాభాయిగారు యితరదాతాలన్నిటిని తిరస్కరించిరి

ఆప్రకారముగా రాజ్యాంగ కార్యసంఘమున లామెంబరు పదవి ఖాళీయైనది దానిని స్వీకరింపవలెనని భూలాభాయిగారినడిగిరి త్వరలోనే గాంధిమహాత్ముడు సత్యాగ్రహము ప్రారంభింపనున్నాడని భూలాభాయిగారు తెలిసుకొని లామెంబరు పదవినిగూడ తిరస్కరించిరి

అప్పటికి భారతమేధావులలో భూలాభాయిగారు అగ్రగణ్యులుగా భావింపబడుచుండుటచే యిండియా దొరతనము వారు లామెంబరుపదవి వహించవలెనని టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక వ్రాసెను.

౧౯౩౦లో సత్యాగ్రహము ప్రారంభమైనప్పుడు భూలాభాయిగారు స్వదేశీసభ నేర్పరచి దానికి సర్వాధ్యక్షులగా భారపోషిరి. గాంధి-ఇర్విను యొడంబడిక జరిగినపిమ్మట బార్డోలిలో విచారణజరిపిరి కాంగ్రెసువారు నేర్పరచిన జాతీయ బుణముల విచారణసంఘమున సభ్యులుగా పనిచేసిరి

౧౯౩౨లో బొంబాయిరాజధానిలో భూలాభాయిగారు సత్యాగ్రహనాయకులుగా పనిచేసిరి ౨౫-౩-౩౨ న భూలాభాయిగారికి ఒక సంవత్సరము ౧౦౦౦౦ రూపాయల జుల్మానాయు విధింపబడెను ౧౯౩౩లో భూలాభాయిగారిని విడుదలచేసిరి ఆపుడితడు ఆయుర్వేద చికిత్సకై ఇంగ్లాండు వెళ్లిరి బ్రిటిషుదేశములోను యితరదేశములలోనుగూడ స్వరాజ్యమునుగూర్చి ప్రచారముచేసెను జినీవాలో జరిగిన అంతర్జాతీయసభలో కాంగ్రెసుప్రతినిధిగానుండెను. మరల యిండియాకు వచ్చినప్పటి నుండియు కాంగ్రెసువిషయమునందే పనిచేయుచున్నారు ఇప్పుడు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు కార్యదర్శిగా ఎన్నుకొనబడెను

(ఏడో పేజీతరువాయి)

నగరములో జననమరణములు

౧౯ అమర్దాదు ౧౩౪౩ ఫ మొదలుకొని ౨౫ అమర్దాదు ౧౩౪౩ ఫ లో అంతమగువారములో హైదరాబాదు నగర మునిసిపాలిటీకి లోబడిన ప్రదేశములో మొత్తము ౧౦౯ మంది మరణించినట్లును ౧౧౮ మంది జన్మించినట్లును మ్యు. ని. సి పా లి టీ యొ క్క ఆ రో గ్య శా ఖాధికారి తెల్పుచున్నారు. ఇందులో ౨౨ మంది మశూరియా వలనను, ౯ మంది స్ఫోటకము వలనను, ఒకరు నెత్తురు భేదుల వలనను, ఇద్దరు కంజంప మతలవలనను, ౭౨ మంది యితర వ్యాధులవలనను ౨ మంది ఆకస్మికోపద్రవములవలనను, ఒకరు పాముకాటువలనను మరణించిరి. ౬౫ మంది పురుషులును ౫౩ మంది స్త్రీలును జన్మించిరి. మహమ్మదీయులలో ౨౪ మంది పురుషులును ౧౭ మంది స్త్రీలును, హిందువులలో ౩౯ మంది పురుషులును ౨౪ మంది స్త్రీలును మరణించిరి.

హైద్రాబాదు

బజారు ధరలు.

[కొఠారవులత్కొ వరషఖ్యా ఉస్మానగంజ]

9—7—1934

		పల్లా 1 కి. రు.	అ
గోధుమలు:—జెలాల్యా	మొ	12	4
	వరకు	12	0
బియ్యము:—దొడ్డువి	మొ	10	10
	వరకు	10	12
,, నానకరాంలు కొత్తవి	మొ	13	0
	వరకు	13	8
డిటో పాతవి		14	8
	వరకు	15	0
,, క్రిచిసాంబారులు కొత్తవి		12	12
	వరకు	13	0
డిటో పాతవి		15	0
,, రామసాగరాలు కొత్తవి	మొ	11	14
డిటో	వరకు	12	4
కందులు పెద్దవి		10	8
చిన్నవి		10	12
	వరకు	9	12
కందిపప్పు పెద్ద	మొ	14	8
	వరకు	14	12
చిన్నవి	మొ	13	12
	వరకు	14	0
పచ్చపెసలు		9	0
	మొ	9	4
పెసలపప్పు		14	8
	వరకు	15	0
నల్లపెసలు		6	8
	వరకు	6	0
మినుములు		8	1
మినపపప్పు		14	8
	వరకు	15	0
ఉలవలు		5	0
	వరకు	5	4
జొన్నలు		9	4
	వరకు	9	8
శిరిసెనగలు		12	8
పుష్పు		12	10
తవుడు		3	0
పత్తిగింజలు		6	4
	వరకు.	6	8
అలచందలు		9	4
అనుములు		8	8
బటానాలు		[illegible]	12
బెల్లము	మొ	18	0
	వరకు	19	0
ఎఱ్ఱచక్కెర	మొ	20	0
	వరకు	21	0
వేరుసెనగగింజలు		9	12
పసుపు		14	0
	వరకు	15	0
మిరపకాయలు	మొ	69	1
చింతపండు	మొ	7	8
మెంతులునుంచివి 16 సేర్లకు		1	10
అల్లం 12 సేర్లకు		1	10
వేరుసెనగనూనె		1	14
	వరకు	2	1
నెయ్యి	మొ	55	0
	వరకు	48	0
తెల్లగడ్డలు	మొ	[illegible]	8
	వరకు	1	10
ఎఱ్ఱగడ్డలు పల్లా1కి	మొ	7	0
	వరకు	6	4
మద్రాసు చక్కెర దొడ్డది		13	10
సెనగలు,	మొ	13	8
సెనగపప్పు	మొ	13	12

కడపటివార్తలు

వోటర్ల సౌకర్యార్థపు గురుతులు

భావోద్రేకము కల్గించునవిగా యుండరాదు,

హైద్రాబాదు పురపాలక సంఘ కమిషనర్ గారు ఇట్లు తెల్పుచున్నారు:—

త్వరలో హైదరాబాదు పురపాలకసంఘ ఎన్నికలు జరుపబడును అట్టితరి ఎవరెవరు ఎన్నికకై సిద్ధపడెదరో, వారలు వోటరులసౌకర్యార్థమై ప్రత్యేక గురుతులను తజ్వీజుచేసికొనెదరు కాన ముస్మరణే, అట్టి ప్రత్యేకగురుతులు మతము తెగవిషయమైనవిగా నుండగూడదు. అని తెలుపనైనది. మరియు నట్టి భావోద్రేకము కలిగించువిటుల గూడ నుండగూడదు.

ఈవిషయమై, ,మనూరు'' పత్రికలో ౨౮ తీరు ౧౩౪౩ ఫ, నాడు ప్రకటించినవ్యాసము ముఖ్యముగ గమనింపవలెను —

దావేదారు వగైరాల ఆక్షేపణలు

౧ మొదలు ౨౦ మహారేవరువరకు ఖుస్సా న్యాయస్థానములో విచారణకై పురపాలకసంఘ విన్నపము

నెహా (౧౩౪౩)—

౨౬ అమర్దాదు ౧౩౪౩ ఫ —

నాజం పా॥ అదాలతు దీవాని ఖోస్సాసర్కారె ఆలీ సన్నిధిలోకి

పురపాలక సంఘపు ఖానూను, దఫా (౧౬) జిమన (౬) ప్రకారము వోటరుల నామావళిపట్టిక, ౧౦ ఖుర్దాదు నాడు ప్రకటింపబడవలసి యుండెను గాని ఈపని అలస్యముగా, మొదలిడినందున ౨౫ ఖుర్దాదువరకు సంపూర్తి జెందినది మద్దతు హెచ్చింప మ. ఖు. వ. ప్రభువు గారితో వేడికొనగా, మంజూరి ఇవ్వబడినది. కాన, పురపాలకసంఘ ఖానూను మాబాదు దఫాల్కకింద ఆక్షేపణలు గమనింపు, తీర్మానము ౨, నా ఇల్లానులో ౨౯ అమర్దాదు ౧౩౪౩ ఫ. వరకు కొగలవు తిర్మాని [౧౫] దఫా ప్రకారము, దావెదారు వగైరాలకు అపరాధ పరిశోధక న్యాయస్థానమునందు రుజువుయొటుక ౫దినముల ముద్దతుఇవ్వబడినది. ఈ ముద్దతు తీరినతరువాత రుజువుగాబడిన మొకద్దమాలు, ఆక్షేపణలు గమనింపు తీర్మానమునకు [౨౦] దినముల మొహల్లతుయున్నది ఇటులనే ౨౫ అమర్దాదునుండి ౧ మహారేవరు ౧౩౪౩ ఫ వరకు వైదేకానబడినవారు అపరాధ పరిశోధక న్యాయస్థానమునందు రుజువుకొగలరు.

౧ మహారేవరు ౧౩౪౩ఫ, నుండి ౨౦ మహారేవరు౧౩౪౩ ఫ వరకు వీరు వారిఆక్షేపణ వగైరాల గమనించి తీర్మానించెదరుగాక!

ఈమునప్పా ౨, ముష్కీను రహబరు, సుబహెదర్ ఫర్మాను, గోలకొండపత్రిక ఎడిటర్లసన్నిధిలోకి, ఉచితిమగా ప్రకటింప సర్వజనులకు తెల్లపరచుటకై ఖర్చునుదోలిరి.

సర్దారు వల్లభాయిగారి ఆరోగ్యము

బొంబాయికి మార్చబడుట

బొంబాయి జూలై 8:—

"సర్దారు వల్లభాయిగారికి ముక్కుబాధ హెచ్చుగానున్నది. పూనా జైలునుండి మార్చవలసినదిగా అని దొరతనమువారు కడుగా బొంబాయికి మార్చినచో సమర్థులగు డాక్టరుల సహాయము లభించవచ్చని సర్దారు వల్లభాయిగారు దొరతనమునకు తెలిపిరి. సర్దారుగారిని విడుదలచేయుటకు ఎట్టి అభ్యంతరమునులేదని అహమదాబాదు యుద్యోగులు దొరతనమువారికి తెలిపిరి. సర్దారు పటేలు పండిత జవహరలాలు అబ్బులుగవ భాముగార్లను వదలినచో గాంధిమహాత్ముడు సహాయనిరాకరణ సత్యాగ్రహమును ప్రారంభింపడను వర్తమానమును దొరతనమునకుకూడ కలదు" అని సమపత్రిక వ్రాసెను.

కాంగ్రెసు సంఘముల్పై ఆంక్షను తొలగింపకపోవుట

భారత కాంగ్రెసు సంఘమువారి ప్రకటన

కొన్ని కాంగ్రెసు సంఘముల్పై దొరతనమువారేలతో ఆంక్ష నింకను తొలగింపలేదు. అది గారవాటున జరిగినదని తోచుచున్నది. కొన్నిరోజులు చూచి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘములవారు అధికారులకు తెలియజేయవలెను. ఆంక్ష తొలగింపబడునట్లు స్పష్టముగా ప్రకటన వెలువడువరకు అట్టి సంఘముల పనిని ప్రారంభింపకూడదు. ఈవిషయమున యూనియను దొరతనమువారు రాష్ట్రీయ దొరతనములకు స్వాతంత్ర్యము నిచ్చిరి. ఇంకను ఆంక్ష తొలగింపబడని సంఘముల పేర్లను దొరతనమువారి వద్దనుండి వచ్చిన జాబులను దొరతనమువారి వశమునసున్న సామ్ముల వివరములను యీనెల ౨౦ వ తేదీ లోగా భారతకాంగ్రెసు కార్యాలయమునకు పంపవలెను" అని భారత కాంగ్రెసు సంఘమువారు ప్రకటించిరి. [ఆంధ్ర]

భారత కాంగ్రెసు కార్యసంఘసభ

ఈనెల 27 వ తేదీని కాశిలో జరుగును.

అలహాబాదు జూలై 8:—

"ఈనెల 27 వ తేదీ భారతకాంగ్రెసు కార్యసంఘసభయును 28 వ తేదీ భారతకాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సభయును కాశీలో జరుగును. ఇవియే నిశ్చయముకాని తక్కినవార్తలన్నియు అసత్యములు" అని భారత కాంగ్రెసు కార్యాలయమువారు ప్రకటించిరి.

సోషలిస్టులు ఎన్నికలకు నిలువవచ్చును.

సోషలిస్టు పార్టీవారు ఎన్నికలకునిలువకూడదని పాట్నాసభలో తీర్మానము చేయబడలేదు. పార్టీవారును పార్టీకి చేరిన ప్రధాన నాయకులును ఎన్నికలకు నిలువరు. పార్టీవారు ప్రత్యేకముగా అభ్యర్థులను పార్టీ పేరిట నిలువరుగాని పార్టీలోనున్నవారు వ్యక్తిగతముగా ఎన్నికలకు నిలుచుటకెట్టి అభ్యంతరమునులేదు." అని కార్యదర్శి సంపూర్ణానందుగారు చెప్పుచుండిరి. [ఆంధ్ర]

బొంబాయిలో శాలలవసెక్షను

ఇంకా15రోజులు అమలులోనుండునట్లు ప్రకటనము

బొంబాయి జూను 5:—

మిల్లునష్టముకు సంబంధించిన సభలు, ఉత్సవములు, ఇతరవిధములైన ప్రదర్శనములు జరుగరాదని పోలీసు కమిషనరు గావించిన ఉత్తరువు ఇంకా 15 రోజులలో అమలులోనుండునని ప్రకటింపబడినది.

చిత్రపద్మము

ఆ అక్షరములుకలసి వక తెలుగు పత్రికపేరు అందు

౩-౪-౫ చేసిన, గిరి అని అర్థము

౭-౮-౯-౧౦ చేసిన, నవ్వునవ్వను వచ్చు శబ్దము

౨-౫ కలిపిన, స్వప్నమునర్థము

౨-౮-౭ కూర్చిన, రావణుని రాజ్యము పేరు.

౧-౬ చేరిన, గొల్లవాడని అర్థము

౬-౭ చేరిన ఆకులనబడును

ఈ పత్రికపేరు పాఠకులు తెల్సుకొందురు గాక

పండిత మాలవ్యాగారి సందిగ్ధస్థితి

—౦—

కాశీలో కాంగ్రెసు కార్యసంఘసభ జరుగువరకును రాజీనామానియ్యరు.

[అసోసియేటెడు]

బొంబాయి జూలై 8 —

పార్లమెంటరీబోర్డు సభ్యతకు మాలవ్యాగారు రాజీనామానిచ్చుట నిశ్చయమేగాని కాశీలో భారతకాంగ్రెసు సంఘసభలో తన అభిప్రాయమును స్పష్టముగా తెలుపువరకును రాజీనామా నియ్యరు "సాంఘిక పరిష్కారమును మార్చవలెనని బ్రిటను దొరతనమువారిని గాని మరియెవరినిగాని కోరగూడదు ఈ సంఘమువారు ప్రస్తుతమిదినిని ఆమోదించుటకును తిరస్కరించుటకునుకూడ వీలులేదు." అని కార్యసంఘమువారు చేసినన్నిర్ణయముకూర్చియే మాలవ్యాగారికి అసంతృప్తి అధికమైనది. ఈపరిష్కారము అన్యాయముగాన దీనినిమార్చవలెనని బ్రిటను దొరతనమువారిని కోరుటకు కొందరిని లండనుకు పంపవలెనని మాలవ్యాగారి అభిప్రాయము. దీనిని హెచ్చుమంది ఆమోదించినచో లండనుకు వెళ్లుటకు మాలవ్యాగారు సిద్ధముగానున్నారు జాయింటుసెలెక్టు కమిటీవారితో దీనిని గూర్చి మాలవ్యాగారు మాట్లాడగోరుచున్నారు. ఇపుడు కార్యసంఘమువారు చేసినతీర్మానమువలన మాలవ్యాగారు లండనుకువెళ్లుటకు వీలులేకుండపోవుచున్నది దీనివలననే మాలవ్యాగారికి మరింత అధికముగు నసంతృప్తి కలిగినది. మహమ్మదీయనాయకులు ఇపుడు లండనులోనుండి తమ అభిప్రాయమును దొరతనమువారికిని జాయింటుకమిటీవారికిని తెలుపుచున్నారు గాన జాతీయవాదులుకూడ శీఘ్రముగా చేయుచున్నారని జయకరుగారును హిందూమహాసభ నాయకులును తెలుపుచున్నారు. మాలవ్యాగారి అభిప్రాయమునకు విరుద్ధముగా అనీగారుగూడ

రాజీనామానిచ్చెదరు. వీరిద్దరి అభిప్రాయములను మారలేదు.

పండిత జవహరలాలుగారికి పాము వలన అపాయము తొలగుట

దేరాడూను జయిలు సూపరింటెండెంటు తెలిపిన సమాచారము

[అసోసియేటెడు]

దేరాడూను జూలై ౪ —

పండిత జవహరలాలుగారి పరుపు వసారాలో పరువబడెను. అది గోడకు నాలుగడుగుల దూరమున పరువబడెను. దానిమీదనె పడుకొని జవహరలాలుగారు పుస్తకము చదువుకొనుచుండిరి. రాత్రి ౧౧ గంటలకు గదిలోకి వెళ్లి పుస్తకము తీసికొనుటకు చూచుచుండ ఒక పాము వసారాగోడ వద్ద కనబడెను. జవహరలాలుగారు వార్డరును పిలిచిరి వార్డరువచ్చి పాముని చంపివేసెను. అది ౨౦ అంగుళముల పొడవుగున్నది. దానిని బాగుగా పరీక్షించిరి అది విషసర్పము వలె కనబడలేదు" అని సూపరింటెండెంటు తెలిపెను.

బొంబాయి మిల్లుబట్టల పరిశ్రమ

సరోజినీదేవి హితోపదేశము

బొంబాయి మిల్లుల పరిశ్రమను ప్రోత్సహించి లాభదాయకముగ చేయవలెనని కోరుటకు నేడు బొంబాయి పౌరులు శ్రీమతి సరోజినీదేవి యధ్యక్షతను సభగావించిరి. ఈ సభనుద్దేశించి శ్రీమతి సరోజినీదేవిగారు జపానువ్యాపారము నగరమునందలి ఎట్టి పరిశ్రమను పెట్టుబడి చేయు మిల్లుల యజమానులతో విచారణపూర్వకముగా నియమింపబడవలెననియు, లేబరు కార్యాలయమువారి నివేదిక యొంతమాత్రమును న్యాయముగా లేదనియు తీర్మానము చేయబడెను. బొంబాయి నగరపు మిల్లుబట్టల పరిశ్రమ మిక్కిలి కష్టస్థితియందున్నదనియు, దానిని బాగుచేయు సదుద్దేశముతో పరిశ్రమకు సంబంధించిన విషయములను విచారించుటకు ఒకకమిటీ నియమింపబడవలెననియు తీర్మానింపబడెను. లేబరు కార్యాలయము నివేదికలో తెలుపబడిన కూలివిషయమును దానికి సంబంధించిన యితరవిషయములను సంపూర్ణముగా విచారించుటకు పంచాయితీ బోర్డు నియమింపబడవలెనని మరియొక తీర్మానము చేయబడెను. ఈ సభలో ప్రసంగించిన పలువురు మిల్లుల సొంతదారుల చర్యలను తీవ్రముగా విమర్శించిరి. ఇట్టి పరిస్థితులలో పరిశ్రమ బాగుపడుటకు నియమించుటకు అవసరము గలదని సభవారు తెలిపిరి.

అస్సాము వరదలు

లక్షరూపాయలు వ్యవసాయదారుల కప్పుగా నిచ్చుట

[పోర్టువరకు]

అస్సాము గవర్నమెంటువారు ౧౦౦౦౦౦ రూపాయలను వరదలవలన బాధపడిన ప్రజల సహాయమునకై ప్రత్యేకించుట కనుమతించిరి ప్రభుత్వమువారు వరదలవలన బాధపడిన ప్రజల సహాయమునకై ౧౦౦౦౦౦ రూపాయల నిచ్చుటకు నిశ్చయించిరి వ్యవసాయదారులు వ్యవసాయము క్రొత్తగా ప్రారంభించు నిమిత్తము ప్రభుత్వమువారు వారికి అప్పుగా నిచ్చుటకు నిశ్చయించిరి.

నౌగాంగు, నకాస్సేపు	సిలాన్, నౌగాంగ్,
గ కొన్ని గ్రామములు మునిగి	
కైలసారము దక్షిణము	
పోవుటలోపలలో మునుగుటయును మునిగిపోవును.	లఖింపూర్

ప్రథమరాజా రామేశ్వరరాయలు

ప్రథమాంధ్ర సంస్కర్త

సు. ప్రతాపరెడ్డిగారు

అనేకులు బ్రిటిషిండియాలో వీరేశలింగ మువంటివారు ఆంధ్రులలో ప్రథమసంఘసంస్కర్తలని చెప్పుకొందురు. కాని అది అయథార్థము. నిజమైన ప్రథమాంధ్ర సంస్కర్త నిజాంరాష్ట్రములో బుట్టెను. అందును రాజవంశమందు బుట్టెను. ఈ రామేశ్వరుని చరిత్రను నిజామురాష్ట్రములో తందనాలవారు కథ చెప్పుదురు. అక్కథను వ్రాసి చరిత్రతో సమన్వయించి నేనుసుమారు ౧౦ ఏండ్లకు పూర్వము రెడ్డిరాణి పత్రికలో ప్రకటించియుంటిని.

ఇట్లు కొంతవరకు వీరి చరిత్ర కొందరాంధ్రు లెరిగియున్నను వీరు సంఘములో కలిగించిన మార్పులు చాలమందికి తెలియవు. వీరు [illegible] క్రీ. శ. లో చనిపోయినవారు. కావున వీరుకావించిన సంస్కారములు ౭౦ ఏండ్లకన్న పూర్వమువే యని తెలిసికొనగును.

ఆకాలములో ౯౦ ఏండ్లక్రిందట— దేశమింకను ఈస్టిండియా కంపెనీ (కంపినీబహద్దురు) పాలనలోనే యుండెను. దేశములో బ్రిటిషు సిక్కా యిప్పటివలె సచంచలనముగా చెలాయింపు లేకుండెను. అట్టిచో నింగ్లీషు విద్యోన్మాదము విన్నల తలకెక్కి లేకుండెను. కాని మన రామేశ్వరరావుగారు మద్రాసునకుపోయి విద్యనభ్యసించి వచ్చినారు. ఆకాలములో రైళ్లులేకుండెను. అందుచేత ౧౦౦—౧౫౦ మైళ్లవరకు గుర్రములపైపోయి రైలెక్కి మద్రాసుచేరినారు. అక్కడ కొన్నిసంవత్సరములుండి ఇంగ్లీషువిద్యతో ఇంగ్లీషు వేషమును సాధించుకొని వచ్చినారు. కేవల ముక్క ఇంగ్లీషే కాక వీరికి [illegible] భావములలో ప్రావీణ్యతయుండెను.

వీరొక స్త్రీని—ఆమె పేరు ఎల్లమ్మ చెప్పుదురు—ప్రేమించి పెండ్లిచేసికొనదలచెను. ఆమెకులము రెడ్డికులముకాదు. ఐననేమాయె పెండ్లికి సిద్ధమైనాడు. కాని (అస్పృశ్యవశమువనో దురదృష్టవశమువనో) ఆమె చనిపోయెను.

వీరు [illegible] వేషములో ఘోషా సీపాయివలెనే యేమియు భేదములేక పోలియుండెడివారు వీ [illegible] పురుషులు. అప్పుడప్పుడు వీరికి [illegible] పుట్టుచుండెను. ఏడుగురు రెడ్లనుతెచ్చి సాకినారు. వారికి సగము ఇంగ్లీషు సగముతురక పేరు పెట్టినారు. ««హ్యూసీవహాబ్, తేరీజ్ వహాబ్, విలియం వహాబ్, చార్లెస్ వహాబ్ అని పేర్లుపెట్టి [illegible] వీరికి [illegible] వేయించినాడు. వీరికింగ్లీషు [illegible] చెప్పించినాడు. వీరిని [illegible] పిలుచుకొని పోవుదు [illegible]

[illegible] వాబులవ [illegible] బాగా [illegible] [illegible] కత్తులు [illegible] ఇంగ్లీషు మేజుల [illegible] ప్రయోగించుటలో అపరస [illegible] వారు సాధారణముగా హరిజనులే.— [illegible] ఈకాలములో నే [illegible] ౯౦ ఏండ్లనాడు [illegible] సన్నిమతస్థులవద్ద బట్లు చే [illegible] వారెల వహాబే! ఆకాలములో వీరిని కులముతప్పు పెట్టుగల్గి, వారికంత సాహసము డవ లెనో [illegible] యుండి!

వీరు స్థాపించినవారిలో ఒక రెడ్డికులస్థుడే కాడనియందురు. యేకులముస్నో యేమో యిప్పుడేమో రెడ్లలో—అందును రాజవంశములో—భాగుగా కలిసిపోయినాడనియందురు.

హైదరాబాదులో రెడ్లు అచ్చటచ్చట పోలీసు ఉద్యోగములలో గానవచ్చుచున్నారు దీనికి కారకులు రామేశ్వరరావుగారే యనవలెను. వారుపెంచిన రెడ్లలో విలియం వహాబు గారు పోలీసు మొహతమీంగాచుండిరి. హ్యూసీవహాబ్ కర్నూలు పనిలో నుండిరి. టేరీజ్ వహాబు తాలుక్దారుగనే మారియుండిరి. ఈముగ్గురి వంశస్థులవా రిప్పటికిని అందరును పోలీసు ఉద్యోగములలోనున్నారు. విలియం వహాబుగారు రామేశ్వరరావుగారి సొంత మేనల్లుడు. ఈవిలియంగారి మేనల్లుడే మహరాజాబహద్దురు వేంకటరామారెడ్డిగారు.

హైదరాబాదు రాష్ట్రములోనికి తుర్కీటోపీని ప్రవేశపెట్టినదీ రామేశ్వరరావుగారేయని చెప్పుదురు. మొదలేచెప్పితినిగదా వీరప్పుడప్పుడు తమాషాపనులు చేయువారని. వీరికొకతడవతమాషాబుద్ధి పుట్టినది. అంతౌనల్లవారిని—సిద్దీలను—నీగ్రోలను—జతచేసి యొకపల్టన్ (బెటాలియన్) చేయవలెననితలచి, ఆఫ్రికానుండి కొన్నివందల సిద్దీలను ఖరీదుచేసి తెప్పించినారు. వారి కందరకు తుర్కీటోపీలు పెట్టించి యూనిఫారములు కుట్టించి యొక «సిద్దీరిసాలా» సిద్ధము చేసినారు. తర్వాతదీనిని నిజామునర్కారువారికి బహుమానము [illegible]నారు. మొన్నవరకు ««ఫస్టు వనపర్తి లాన్సర్స్ [illegible] సెకండు వనపర్తి లాన్సర్సు»» అను పేరుతో సైన్యముండెడిది. ఈసిద్దీలలో ననేకులు రామేశ్వరరావుగారికి యుద్ధములలో తోడ్పడినారు. వారిసంతతి కిప్పటికి వనపర్తి నుండి వజీఫాలు దొరకుచున్నవి. మొన్నటివరకు ఈసిద్దీలను విూరెవరని విచారించిన మేము [illegible] బహారీ అనెడివారు. అనగా ««బహారీ»» [illegible] బిరుదులు సంపాదించిన రామేశ్వరరావుగారి కృతక ««పుత్రులము»» అను సర్థముగా చెప్పుకొనెడివారు.

ఈ రామేశ్వరరావుగారు తెచ్చిపెట్టిన సర్కారాభిమానముచేత కాబోలు నేడు కేవలముసల్మానులే తుర్కీటోపీ ధరించువారైరి హైదరాబాదు హిందువులలో రెడ్లుమాత్రము ఎవరుపారవేసినను వారు మాత్రమిూటోపీ మహాహాసీహాకుగా భావించి దానిని ««శిరసావహించు»» చున్నారని [illegible] జామలీభా రెండవనిజాముగారి దర్బారుయొక్క చిత్రలేఖన మొకటి యిటీవల లభించినది దానిని విక్టోరియను హైదరాబాదులో ప్రకటించినారు దానిని వెంకటప్పయ్యయను [illegible] [illegible] యుండెను [illegible] నా టి ద ర్బారు లో ని న వా బు లం ద [illegible] పోడీలవంటి రుమాలలనే ధరించినారుగాని యెంతమంది తుర్కీటోపీ జూడలేదు కావున నీటు [illegible] టోపీ రామేశ్వరరావుగారి కాలముదే మన [illegible] నికి దిగుమతియైనదని నిశ్చయించవచ్చును. (సాహెబ్రస్తుతీ టోపీ [illegible] సకు ము విటోపీ వేసినారన్న [illegible])

మొటమొదలీరాష్ట్రములో— సర్కారే అలీలోగాక [illegible] రామేశ్వరరావు గారు [illegible] (నిజాం [illegible]) [illegible] అది ౧౦౦ యేండ్లనాట [illegible] రాష్ట్రము లో అనేకసంస్థానములలో బందోబస్తులేదు. పట్టాలులేవు [illegible] నిలకడలేదు. [illegible] లేదు. [illegible] ౧౦ [illegible] మేశ్వరరావుగారికిన్ని [illegible]

[illegible] [illegible] వైజాతులవారిని [illegible] (ప్రతిష్ఠించిన [illegible] క్కనక్కలవలె) రెడ్లను అష్టవర్షేభవేత్కన్యా సిద్ధాంతమును నేడును పలుకొవ్వుల నాచరించుచున్నారు. ఇందొక రహస్యము—విడంబనవ న్యమేయనుకొనుడు—కలదు. కరీంనగరు మెదకు ప్రాంతములలో కొందరిరెడ్లలో విచిత్రాచారము కలదు. సాధారణముగా కన్యక రజస్వలయైనప్పుడు నక్షత్రము నోటుచేయింతురు. చేసి పురోహితులబిలిచి నక్షత్రలక్షణము మంచిదో చెడ్డదో విచారింతురు. మంచిదనిన పురోహితునికి తఫ్రీతులు కేమిలాభము? ఎచ్చటని కొంచమైనదోషమును పరిశోధించి గుర్తింతురు దానికి శాంతి. శాంతిఅనగా పిల్లతండ్రికి కొన్ని వందల రూపాయిలు దోపిడి [illegible] తప్పించుకొనుటకై కొందరు రెడ్లొకయుపాయము — పురోహితుల నోట దుమ్ముగొట్టు న[illegible]యమును—వారును పరిశోధనా ఫలితముగా గుర్తించినారు. ఏమన పిల్లకు చిన్నపుడే వివాహము. ఇంక—అందాజాగా నాలుగైదు నెలలకు రజస్వలయగునవగా మంచి నక్షత్రము చూచి నిషేకముహూర్తము చేయుదురు. తర్వాత కన్యక రజోస్వలయైనప్పు డేనక్షత్రమైతేనేమి పావమానక్షత్రమును విచారించనే విచారించరు ఇదంతయు «ప్రస్తుతము» తో సంబంధించినది ప్రస్తుతిపుధోరణలెంక

ప్రకృతాంశమేమన రామేశ్వరరావు రజస్వలానంతర వివాహములే చేయించినారు. అందుచేత నేటికిని యితరరెడ్డిశాఖలు చెల్లించినను మోటాటి (మహెవాళ) శాఖలోమాత్రము రజస్వలానంతర వివాహములు సాధారణము. తత్పూర్వ వివాహములు అసాధారణము [illegible] న శాఖలవారును నిప్పుడిప్పు డనుకరించుచున్నారు. రామేశ్వరరావుగారి సాంఘిక చర్యలను వనపర్తి గద్వాల ఆలంపూరు ప్రాంతములలో ననేక కథలు జానపదులు ఇప్పటికిని చెప్పుకొందురు. ఆకథలలో నెంతసత్యమున్నదో నేను [illegible] లచందున నింతమాత్రము వ్రాయజాలనైతిని.

మొత్తముపై ఆంధ్రుల సాంఘికచరిత్ర వ్రాయుచరిత్రకారుడు ఈ ప్రథమ రామేశ్వరుని పేరును ప్రప్రథమమున నుదహరించుట ముఖ్యమని తెలుపుటకై యీవ్యాసము వ్రాయనైనది.

ఢిల్లీలో అపరిమితముగు వాన

ఇంతవరకు వడగాడ్పు [illegible] కొట్టిరి. [illegible] పోయి వానసంతుకవచ్చినది. ఒక మహా [illegible] ధించిన సుందరము [illegible] చిక్కుయుంటెరూవ [illegible] టవలన ఒకనుమగట్టిపెను. [illegible] నెను.

[illegible] [illegible] అచ్చటచ్చట [illegible] [illegible]

[illegible] ఒక [illegible] స్త్రీ [illegible]

సంస్థానములలో నిరంకుశ పరిపాలనము నశించవలెను

పరిపాలనలో ప్రజాప్రతినిధుల సహాయము పొందవలెను

ధ్రంగధ్ర ప్రజా మహాసభలో అధ్యక్షుని ఉపన్యాసము

... 30 వ తేది ధ్రంగధ్ర ప్రజా ... జరిగినది ... అధ్యక్షత వహించిన అమృత లాల్ ... ప్రారంభోపన్యాసమునుండి క్రింది ... ప్రకటింపబడుచున్నవి.—

ఇప్పటికి ౧౨ సదివత్సరమునుండి నేను సంస్థానముల సమస్యనుగూర్చి ఆలోచించితిని. ఫలితముగా సంస్థానాధిపతులయందు నాకు విశ్వాసము నశించినది.

ఎచ్చటనైనను— ధ్రంగధ్ర, కపుర్తల, ...పూరు—చూడుడు. అన్నిచోట్లను అన్యాయముల ఘోషలు దిక్కులు ముట్టుచుండుట కానను.

కపుర్తల ప్రజలు అతృప్తితో నున్నారు ... కష్టములు చెప్పకొని వాటిని తీర్చవలసినదని కోరుచున్నారు ... రాజుగారు యూరపులో సంచారము చేయుచున్నారు ... ప్రజలు ఒకప్రక్క అన్యాయములచేత బాధపడుచున్నారు ... పరిపాలన సాధారణముగా ప్రజలకు అనుకూలముగాని గౌరవముగాని ఉండునని వారెట్లు అనుకొనగలరు!

నేను సంస్థానాధిపతులను, "మీరు ప్రజల ...రు తీర్చ దలచుచున్నారా? మీ ప్రజలను ...చదలచుచున్నారా? ప్రజలను నాశనము చేయదలచుచున్నారా? అని అడుగుచున్నాను. సంస్థానాధిపతులందుకు జవాబిత్తురా?

"ధ్రంగధ్ర ప్రజలను ఓర్చుకొనియుండవలసినదని సలహానిచ్చువారు కొందరుగలరు. ఇది ...ర్యమునకు కొరుగుపెట్టుటయేయగును. ధ్రంగధ్ర సంస్థానప్రజలను ఓర్చుకొనవలసినదని సలహానిచ్చుట ఆకలిగొన్నవానిని అన్నము తాకవద్దను వంటిది.

"ధ్రంగధ్ర సంస్థానప్రజల తరపున నేను క్రిందికోరికలు తెలుపుచున్నాను

(౧) ధ్రంగధ్ర వ్యవసాయకుడు నిర్భాగ్యుడు, అతిదరిద్రుడు. వానికష్టములనుగూర్చి విచారించి, వాటినిపోగొట్టుటకు ఉపాయమును సూచించుటకు నిష్పక్షపాతులును, ఎవరిమీద ...ని ఆధారపడనివారునునగు సభ్యులతోగూడిన ఒక విచారణసంఘము నియోజించబడవలెను. సంఘము ఒకనెలలోగా తమఅభిప్రాయములను ...దించునట్లు ఆజ్ఞనీయవలెను.

(౨) సంస్థానముయొక్క ఖా... ...ఖావరిపాలనము క్రుళ్ళికంపుకొట్టుచున్నది. దీ... బాగుచేయుటకు సమర్థుడును నేర్పుగావనిచే... గలవాడును నగు ఒక అధికారి నియోజింపవలయును.

(౩) సంస్థానముయొక్క పరిపాలనలో ... జరుపుచుండుటచే వ్యవసాయదారులకు నష్టము కలుగుచున్నది. అది ఆపివేయబడవలెను ... విషయములో ప్రజలకు స్వాతంత్ర్యము ఉండవలెను

(౪) మిట్టుపల్లెలనుండు కొన్నాపాలలో ఉంచబడు ...రిని రేట్లతో సరిపోల్చి చూచినచో ... న్యాయముగా లేవు, తగ్గించవలసియున్నది.

(౫) గ్రామవాసులు అధిక భారము క్రింద నలిగిపోవుచున్నారు. ఇప్పుడు ప్రజలను బాధించుచున్న గుత్తా పద్ధతి అంతమొందింప బడవలయును.

(౬) సంస్థాన వ్యయముపద్దులు మితిమీరియున్నవి. దానిని తగ్గించుట ప్రధమ కర్తవ్యమై యున్నది.

(౭) ధర్మాటములలో అశాంతి ఎక్కువగుచున్నది. దాని కారణములను కనుగొని దానిని శాంతింపజేయుటకు మార్గము చూడవలెను.

(౮) సంస్థానప్రజలలో కొందరిమీద నిర్బంధాజ్ఞ యుంచి ప్రజాహక్కుల రద్దుచేయబడినవి. వానిని తొలగించి ... జేయవలెను.

(౯) ప్రజల ప్రతినిధులతోగూడిన శాసనసభ నొకదానిని ఏర్పరచుటకు ఒక విధానమును తయారుచేయవలెను."

అమృతలాల్ గారి అంతోపన్యాసములో నిట్లున్నది.

సంస్థానప్రజల క్షేమమునకై ౧౨ సంవత్సరముల నేను కొద్దిగనో గొప్పగనో నాశక్తిననుసరించి కృషిచేసినతర్వాత నాకు ఒకనిశ్చయము వారి పుత్ర పౌత్ర పరంపరగ నిరంకుశులై రాజ్యమేలు పద్ధతి సమూలముగ నశించవలెనను అభిప్రాయ మేర్పడినది.

ఇప్పటికే నగముకడుపు మాడుచున్న లక్షలకొలది సంస్థానప్రజలు తమప్రభువు హద్దులేకుండ సొంతమునకై చేయు ఖర్చును భరించుచు, తామిపుడు అనుభవించుచున్న కొద్దిపాటి కూటిని గూడ పోగొట్టుకొనజాలరు. నావమ్మకమిది.

అయినను నేను ధ్రంగధ్ర ప్రజల ప్రతినిధిగా మాట్లాడుచు, ... సహకారమును అంగీకరించుటకై ఆలోచించవలసినదని నేను మహారాజాగారిని కోరుచున్నాను ... సహింపరాని కష్టము అనుభవించియు మహారాజాగారి ప్రజలే ఈ సహకారమును ... పూర్వకముగా ... దయచేసి మహారాజాగారు గ్రహింతురుగాక!

... ప్రశ్న నడుగుచున్నారు ... చేయదలచిన సహకారము అంగీకరింపబడనిచో ఎట్లు?

ప్రశ్నకు నాజవాబేమనగా చరిత్రయితర స్థలములలో అనేకపర్యాయములు అనేక రాజులకు యిచ్చినజవాబే. ప్రాచీనకాలపు నిరంకుశ పద్ధతులను మొండితనముగా అవలంబించుచుండువారికి స్పెయినులో అల్ఫాంసో ప్రభువుకును ... రష్యాలో జారుకును యింకను అనేకులకును పట్టినగతియే పట్టును.,,

అదే సభయందు ... ఉపన్యాసము నుండి క్రిందిభాగములు గ్రహింపబడుచున్నవి

"ఈసంస్థానమునకు సాధారణముగా ప్రతిసంవత్సరము రూ ౨౦ కోట్లు ... లక్షలవరకు ఆదాయముగలదు ... లో ఎక్కువభాగము ప్రభువుండియే వచ్చుచున్నది. సంస్థానప్రజలు ... నిండించుటకొరకే స్వల్పకాల వ్యవసాయమును ప్రతిపండించుటకై నిర్బంధము చేసినది. సంస్థానబాబాయము ... చూచినచో ఎవరికైనను సంస్థానముయొక్క ఆర్థిక దుస్థితి చాలాచెడు అభిప్రాయము పొడమును. కాని నిజముగా సంస్థానము దివాలా తీయగల స్థితిలోనున్నది.

ఈ సంస్థానము తనఆదాయములో నూటికి 3 కోట్లు ... పరిపాలనపైననుఖర్చుపెట్టును ప్రజోపయోగకరములగు ... కార్యములయందే ఆవెరుదు ఔదార్యమును చూపుటేమి సంస్థాన ... సంపూర్ణమైన ... ఎట్టి యెల్లప్పుడు జరుగవలెను ... విషయములు బైటపడినవి.

పత్రికా స్వాతంత్ర్యమున్నను, వాక్స్వాతంత్ర్యమున్నను, సభాస్వాతంత్ర్యమున్నను, లేదు. అధికారులు మాత్రము పత్రికలను తెప్పించుకొనగలరు. ప్రజలలోనెవరికిగాని వార్తాపత్రికలుగాని కరపత్రములుగాని వచ్చుచో పోలీసులు వాటిని టపాజవానులనుండి లాగుకొని వాటిపత్తాదారులు విప్పిచూడకముందే చింపివేయుదురు. పోలీసు అధికారులు ఎంత గౌరవనీయుడగు పౌరుని నైనను ఎప్పుడంటె అప్పుడు పిలిచి అతనిని సత్ప్రవర్తనకు పూచీనీయుమని బలాత్కరింతురు".

తర్వాత ఆహ్వానసంఘాధ్యక్షుడు ఉపన్యసించుచు ప్రజలు బలాత్కారముగా అధికారుల అవసరములనుబట్టి ... పనిచేయించబడుచున్నారనియు, దీనివలన ... దేశాంతరములు వెడలిపోవలసివచ్చినదనియు, ఇటువంటికష్టములవల్లనే సభను క్రితము యిండియాలో జరుపవలసివచ్చినదనియు చెప్పెను. తర్వాత నాయ ప్రజలు కొందరి స్వార్థపరుల ప్రయత్నములును, ప్రజాసామాన్యముయొక్క అధైర్యమున్ను అధికారుల నిరంకుశత్వమును ... చేసినను యిప్పుడు ప్రజలలో ప్రబోధము కలిగియున్నదని చెప్పెను.

ఉపన్యాసములలో చేయబడిన సూచనలేగాక కొందరు సంస్థానప్రజలను ఉపేక్షింపరాదను విషయముల ... మహాసభవారిచే ఆమోదింపబడెను.

హైదరాబాదు హరిజనసేవక సంఘము విద్యార్థులకు సహాయము చేయదలచుట

"హైదరాబాదు హరిజనసేవకసంఘము దక్షిణ హరిజన విద్యార్థులకు స్కాలర్షిప్పులకు (ద్రవ్యసహాయము)నకు దలచియున్నది. అర్హులైన దరఖాస్తులను సంపవలయు క్రిందిఅడ్రసుకు పంపుకొనవచ్చును" అని హైదరాబాదు హరిజనసేవక సమితియొక్క అధ్యక్షుడు ప్రకటించుచున్నారు.

అడ్రసు — ఆర్ నారాయణరెడ్డి,
నాంపల్లి స్టేషన్ రోడ్డు అధ్యక్షుడు,
హైదరాబాదు-దక్కను, హరిజనసేవక సమితి
గోల్కొండ పత్రిక

యిస్తెహారు

సమస్త జనులకు తెలియపరచునది యేమనగా సికింద్రాబాదు యిలాకా ...గల దుకాణములయొక్క హైరకు హర్రాజునకు తారీఖు చౌ ౮-౯-౧౦ మహారేవరు సన్ ౧౩... ఫసిలి యేర్పడియుండెను. సదరుహర్రాజు స్తుతము నిలిపివేయబడినది. ముందు హర్రాజు తారీఖు యేర్పరచి ప్రకటన చేయబడును.

... గారు సాజం
ఆ పా ... రి.

హరిజనులకై ఉపాధ్యాయ గావలయును

... పల్లి గ్రామమునందు హరిజన ... వ్యవస్థాపించ తలచినందులకై యొక ... ఉపాధ్యాయుడు సవర్ణహిందువు ... జనము. ... పల్లి హైదరాబాదు ... ... తేయున్నది. కోరువారు ... క్రింది ... దరఖాస్తులను పంపుకొనవలెను.

... రామ్ శ్రీ ... బజారు
... హైదరాబాదు (దక్కను)
గోల్కొండ ...

0-1
0-0
0-1
0.1
0-8
0-2
2-0
2-0

గోలకొండ కవుల సంచిక

దీపావళీ పుష్పము

శ్రీ. ఘ. వ. నిజాం ప్రభువరేణ్యుల పాలనలోని ఆంధ్రప్రాంతము పూర్వకాలము నుండియు ఆంధ్రభాషామతల్లి విహారరంగమై యొప్పారుచున్నది. బమ్మెరపోతన, విద్యానాథుడు, పాల్కురికి సోమనాథుడు మొదలగు కవిసింహులు ఈ ప్రాంతమునందు వాఙ్మయక్షేత్రమునందు కృషిసల్పి అజరామరకీర్తిఫలమును గడించిన మహానీయులు. ఇప్పటికిని సంస్కృతాంధ్రములందు విశేషపాండితీ ప్రభావసంపన్నులై, దివ్యప్రబంధరచనాధురంధరులై వెలసిన మహనీయులు ఈప్రాంతమునందు కొండొకచో కలరు. కాని, వీరందరును పల్లెటూళ్ళ నివాసులు, ప్రతికాప్రచారములేని మారుమూలలనున్న వీరు తమ అభిరుచుల ననుసరించియు, తమకానందము కలిగించునట్లును వాఙ్మయ కృషిసల్పుచుండువారేగాని, ఆధునిక పద్ధతుల ననుసరించి ప్రచారముచేసికొనుటయు, చేయించుకొనుటయు నెఱుగరు. అందుచేత "నిజాంరాష్ట్రమునందు ఆంధ్రకవులే శూన్యము" పండితులులేరు. అని పలువురు భ్రమప్రమాదములకు లోనగుటలో ఆశ్చర్యమేమికలదు! (ఇచ్చట ఆంధ్రకవులు శూన్యమను నభిప్రాయము నిటీవల నొకవిద్యాధికుడు కడుసాహసముతో ప్రకటించెను. చూ. గోలకొండభావ సంవత్సరాదిసంచిక పుట ౫౬.)

గోలకొండపత్రిక ఆంధ్రులవిజ్ఞానమునకై కృషిసలుపుచుండుట మా పత్రికాపోషకులకు విదితమైనవిషయము. మా యీ ఆశయము అంది విభిన్నోద్యమములకు దోహదము చేయుటయే మా యాశయము. కావున నిపుడుగప్పిన విస్మృతిలోనున్న ఇచ్చటి యాంధ్రకవుల ప్రజ్ఞాపాండితీ విభవములకు ప్రచారము చేయుటయు, బయటివారికీవిషయమునగల భ్రమను నివారించుటయు, పరమకర్తవ్యముగా భావించి "గోలకొండ కవుల సంచిక" యను నామకరణముతో పుస్తకరూపమున ప్రత్యేక సంపుటము వెలువరచుటకు నిశ్చయించుకొన్నాము. ఇది గోలకొండ పత్రిక "దీపావళిపుష్పము" గా ప్రకటితము కాగలదు. నిజాము రాష్ట్రములోని ఆంధ్రులగు సంస్కృతాంధ్రపండితుల కవితావిలాసము లిందు ప్రకటింపబడును.

ఈ విషయమున దీ క్రిందివిషయములను గమనించవలెను:—

౧. కవి నిస్సంశయముగా నిజాంరాష్ట్రవాసియై యుండవలయును.
౨. సంచికలో పద్యములు మాత్రమే ప్రకటింపబడును.
౩. ప్రతికవియు సంస్కృతమునందైనను, ఆంధ్రమునందైనను లేక రెంటియందైనను రచన గావింపవచ్చును.
౪. విషయము స్వవాంఛ మీదనో ౫ పద్యములలోను, కథాంశమైనచో ౧౦౦ చరణములలో నుండవలయును
౫. కవి రచించిన ముద్రితాముద్రిత గ్రంథముల పట్టీ పంపవలయును. ముద్రితగ్రంథముల ప్రతి కార్యాలయమునకు బంపిన స్వీకృతి ప్రకటింపబడును.
౬. పద్యముల నిప్పటినుండియే పంపుచుండవలెను. శ్రావణ మాసానంతరము వచ్చినపద్యములు ప్రకటింపబడవు.
౭. భావకవితకూడ గైకొనబడును.
౮. ౧౩౦౦ ఫసలి నుండి యుండు కవులను ఆధునికులనుగా నిర్ణయించినారము. కావున నెవ్వరేని ౧౩౦౦ ఫసలీ తర్వాత గతించినయెడల వారి బంధుమిత్రులు అతడు రచించియుండిన పద్యములను పంపగలరు.

ఈ విషయమునుగూర్చి కవులందరకును ప్రత్యేకాహ్వానములు పంపుటకు మా అసౌకర్యము కొంత అటంకముగా నుండగలదు. కావున పత్రికాపాఠకులు మా యీ ప్రయత్నమును తమ మిత్రులగు కవులకు దెలిపి వారిని ప్రోత్సహింపవలయునని వారిని కోరుచున్నాము. నిజాంరాష్ట్రాంధ్రకవులీ కరుణమును గైకొని ఈ ఆహ్వానముతో తోడ్పడి మా ప్రయత్నమును ఫలప్రదము గావింపవలయునని ప్రార్థించుచున్నాము.

నిజాంరాష్ట్రకవులు తమ వృత్తాంతమును వ్రాయుట ప్రధానముఖ్యము. అయినను అనేకులు వ్రాయనందున దయచేసి తమ పద్యములవెంట యీ క్రింది ఫారమును పూర్తిచేసి పంపగలరు.

౧. పేరు
౨. జననము వయస్సు
౩. నివాసము
౪. విద్య—ఎన్నటో
౫. కవి ముద్రిత గ్రంథములు
౬. అముద్రిత గ్రంథములు
౭. వంశ వృత్తాంతము (తమ పూర్వులలో కవులుండిన వారి విషయము)

మిగిలిన స్థానికవార్తలు

మహాత్మునిపై బాంబు వేయుటను దూషించుటు

హైదరాబాదు హరిజనసేవక సంఘము

[illegible] బాదు రాష్ట్రహరిజన సేవక సంఘ [illegible] సమావేశమైనప్పుడు గాంధిమ [illegible] తమ్ము వేయ నుద్దేశించ బడి [illegible] చుకొన్నందుకు సంతోషమును [illegible] తీర్మానముచేయ బడినది:— [illegible] మహాత్మునిపై బాం [illegible] ప్రయత్నమును గట్టిగా [illegible] చుకొనినందుకు భగవంతునికి ప్రార్థనాపూర్వకముగా కృతజ్ఞత నర్పించుచున్నారు, మఱియు మహాత్ముడు ప్రారంభించిన కార్యమును వారుపూర్తిచేయుటకై వారిజీవితమును అనేక సంవత్సరములవరకు కాపాడవలసినదని ఈసభవారు భగవంతుని ప్రార్థించుచున్నారు."

పురుషుడు పురుషునితో సంభోగించుట

మద్యము త్రాగినవాని చర్య

—ఈ అక్టోబరు నెల, హైదరాబాదులోని [illegible] ఒకవ్యక్తి తనసహచరుని బంటియాతో పొడిచినందుకు పోలీసువారిచే పట్టుబడెను. వానినుండి గ్రహించిన వాఙ్మూలమువలన, ముద్దాయి నల్లగుడు త్రాగి మత్తు గలిగియుండెను. చంపబడినవాడు వానితోపాటు మస్జిదులో ప్రకృతివిరుద్ధకార్యము గావించు సమయమునందు [illegible] [illegible] చెప్పి [illegible] బంటియాతో పొడిచెను. [illegible]

పురపాలకసంఘ సమావేశము

—ఈ అక్టోబరునెల, ౧౨ ఘంటలకు, మిస్టర్ పింగిలి వెంకటరామారెడ్డిగారి యాధిపత్యమున పురపాలకసంఘము సమావేశమైనది. నవాబు [illegible] బహాదరు గారు, మిస్టర్ రామచంద్ర నాయకు బారిష్టరుగారు, మౌల్వీ అబ్దుల్ ముష్తాఖు సాహెబ్ వకీలుగారు, మఱియు పింగిలి వెంకటరామారెడ్డిగారు కొత్తవారైన వెంకట రామారెడ్డిగారి యుద్యోగకాలమున, వారి కార్యదీక్షను వేనోళ్ల పొగడిరి. [illegible] ధ్యక్షులు మాటలాడుచు, పురపాలకసంఘము, రాజా బహదురుగారి అమూల్య సలహాలతో లాభము పొందగలదనియు అందుకు వీరు సరఫుఖాను స్పెషల్ ఆఫీసరు అయి ఇక్కడ ప్రతినిధిగా నుండగలరనియు నుడివిరి. మఱియు, నవాబు [illegible] బహదరుగారు రాజాబహదురుగారి అపూర్వ అనుభవముతో, పురపాలకసంఘము ఎంతేని లాభముపొందగలదని నమ్ముచున్నానని నుడివిరి.

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

మూలధనము	... ... రూ	3,36,00,000
వసూలయిన మూలధనము	... ...	౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు.	,, ...	౭౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము ఒకు రూ ౧-౦-౦ రూ ౩-౦-౦ అంతతగ్గు మొత్తపు ప్రిమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు వరకుల పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకునుప్రవేశపెట్టినాము. అందుం డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు　**ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుము.

రెసిడెన్సీరోడ్డు, హైదరాబాదు (దక్కన్).　　జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్).

పాలిసీలు హాలీనా కేములో నివ్వబడును

'స్టార్' పాలిసీలు రద్దుకానేరవు. పట్టాలు హాలీలో జారీచేయబడును. అపాయకాల విస్తరణ, ఆకస్మికప్రమాద మరణము వలన రెండింతలలాభము, శాశ్వత అశక్తతలాభములు, సరళమైన వరెండరువిలువలు, గ్యారంటీ చేయబడిన బోనసులు, యింకను యెన్నియో లాభములు గలవు. వివరములకు వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. జి. అస్యూరెన్సు

కంపెనీలిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి:—హనుమకొండ(దక్కను)

పి. యస్. శాస్త్రి,
నిజాం రాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్
c/o గోలకొండ పత్రిక

—చదువుకొన్న ఏజంట్లు కావలెను —

అపాయసూచన

అన్నముమీద అహితవు, అజీర్తి, చిరాకు, మలబద్ధకము, వీర్యనష్టము మొదలగు లక్షణములు వ్యాధిోపద్రవకరమగు శత్రువు నీమీద వచ్చి పడుచున్నదని తెలుపు,

అపాయసూచనలు

సయివ్యాధులలో దేనిచేనైన బాధపడు దురదృష్టము నీకు తటస్థించినచో జగత్ప్రసిద్ధిగాంచిన మా

ఆతంకనిగ్రహమాత్రలు

సేవించి నిన్నును, నీకుటుంబమును, నీదేశమును కాపాడుకొనుము.

3౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఆతంకనిగ్రహఫార్మసి,
౨౬, బ్రాడ్వే, మద్రాసు.

వెంట్రుకలకు రంగు అక్కఱ లేదు

మే మెన్నియో రోజులు పరిశోధనలనుచేసి చూచి నెరసిన వెంట్రుకలను సహజముగా నలుపు చేయునట్టియు, వెంట్రుకలను రాలిపోకుండ చేయునట్టియు, తెల్లబాఱకుండ నుంచునట్టియు తైలము నొకదానిని కనుగొనినాము. దానిని క్రమముగా వాడినచో ముసలివారు యువకులవలె అగుపడెదరు ఇదియున్నచో వెంట్రుకలకు రంగువేయు వస్తువులు వేరే అక్కఱలేదు. మెదడుతో పనిచేయువారికిని, విద్యార్థులకును వరప్రసాదము. ఒకసారి ఉపయోగించినచో తృప్తి కనపడును.

సీసా ౧కివెల రూ౧-౫-౦ టప్పా ఖర్చు ప్రత్యేకము,

Punjab Medical & Perfumery works
Amritsar

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్చ్వల విషాదనాటకము	0-12-0
శిశురక్షణ	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జటికంటిరామ శతకము	0-1-0
స్మారపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
తిప్పన్న చరిత్ర	0-0-6
రఘునాథ	0-1-6
చారుమీనాను	0.1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్లారు జంత్రి	0-2.0
కొత్త కుబూలియ్యతులు 100 కి	2-0.0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

వలయువారు:—
గోలకొండపత్రికాలయము త్రూపుబజారు
హైదరాబాదు (దక్కన్).

చిరకాలమునుండి బాధించుచున్నమూత్రవ్యాధులకును (గనేరియాశగ)వ్యాధికిని

క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గనోకిల్లర్ (రిజిష్టరు)

కృత్రిమములు చూచి మోసపోకుడు.
కోడి మార్కు గమనింపుడు.

ఈ యౌషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగని యెడలను, యింజక్షనులవలనను వాక్సినులవలనను గూడ లాభము లేకపోయిన యెడలను కడపటి ప్రయత్నముగా మా గనోకిల్లరును గూడ పుచ్చుకొని చూడుడు. పెక్కుయేండ్లనుండి యున్నను లేక క్రొత్తగా కలిగినను ఏరకము శగసంకటమైనను మరెట్టి మూత్రవ్యాధులైనను స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు తప్పకకుదుర్చును. మూత్రము ఝారీగా వెడలును. మూత్రముపోవుచున్నపుడు కలుగుమంట తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసిపోవును. శగవ్యాధి(గనోరోగము) వలన మూత్రము బొట్టుగాపడుట మేహరోగమువలన మూత్రద్వారమునుండి పోవు తెలుపు, మూత్రద్వారము యొక్క వాపు, మూత్రద్వారముయొక్క చుట్టువుండు పోకయొక్క వాపు, మూత్రాశయము యొక్క వాపు, లేక మూత్రతిత్తియొక్క వాపు, నరములజబ్బు, మున్నగువ్యాధు లన్నియును స్త్రీలకును పురుషులకును గూడ గనోకిల్లరు వలన కుదురును. వీర్యము (సెమను) పోవుట, మూత్రవ్యాధులు మున్నగునవిగూడ దీనివలన కుదురును. ౫౦ మాత్రలుగల సీసా ఖరీదు రు. 3-0-0　　వి. పి. చార్జిప్రత్యేకము.

కృత్రిమములుచూచి భ్రమచెందవలదు. మా „ కోడి" మార్కు గమనింపుడు.

అడ్రసు:—**డాక్టరు డి. యన్- జస్నాని** గిర్ గాంపువెనుక రోడ్డు బొంబాయి 4.

Agent:—D J. PARIKH & Co, Station Road, Secunderabad

కామినియా నూనె



ప్రపంచమందు ప్రసిద్ధమైన వెంట్రుకలనూనె. దీనివలన వెంట్రుకలు బాగుగా పెరుగును. పునుక పరిశుభ్రమగును. చుండు మాయమగును. శిరస్సునకు వెంట్రుకలవృద్ధిచే నలంకారమిచ్చును. మెదడుకు చలువనిచ్చును. మనోహరమైన సువాసన నిచ్చును.

టపాఖర్చులు ప్రత్యేకము — పెట్టె ౧ కి వెల ౧-౦-౦ ; పెట్టెలు ౩ కి వెల ౨-౧౦-౦

సుగంధముల రాజు

ఓటో దిల్బహార్ రిజిస్టరుడు



ప్రాగ్దేశములందలి జనులకిది చాలప్రియమైన సువాసనగల అత్తరు. దీనివాసన మనోహరముగనుండును. చాలకాలమువరకు వాసనపట్టుకొని యుండును. నీచేతిరుమాలుపై కొన్నిచుక్కలను వేసికొనిన అనేకదినములవరకు నీవు దాని సువాసనకు ఆనందింపగలవు. ఈదినమే ఒకసీసా తీసికొని పరీక్షించుము.

వీ. పీ. ఖర్చులుప్రత్యేకము — పావుఔన్సు వెల ౧-౪-౦ ; ౧ డ్రాము వెల ౦-౧౨-౦

సోలుఏజెంట్లు:— ఆంగ్లో ఇండియన్ డ్రగ్గు అండ్ కెమికల్ కంపెనీ
285 జుమ్మామసీదు
పోస్టుబాక్సు 2082 బొంబాయి

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్లు వివరములకు:— "మేనేజరు గోలకొండపత్రిక హైదాబాదు, అని వ్రాయుము.

అవశ్యముగా పరీక్షింపుడు

వెల స్వల్పము — ఫలమధికము

శ్రీకృష్ణాసోపు ఫ్యాక్టరి నిజాంసబ్బు

బహుమతి చీటీలు

మేము మా నిజాంసబ్బు డబ్బాలలోను ప్యాకెట్లలోను క్రిందవ్రాసిన వివరము ప్రకారము బహుమతిచీటీలు వుంచియున్నాము. నకిలి సబ్బులవలన కల్గునష్టమునుండి తప్పించుటకును మాత్రమే యీపద్ధతి అవలంబింపబడినది దేశీయులు, స్వదేశవస్తువులయందు ప్రేమగలవారై దేశీయఫ్యాక్టరీలను ప్రోత్సహించుటకు ఈ తరుణమును పోనివ్వక ఖరీదుచేయుదురని కోరుచున్నాము. మానిజాంసబ్బు మ. కు. వ. శ్రీ నిజాంరాష్ట్రమందంతటను బరారుదేశమందును ప్రసిద్ధికెక్కింది చాలామెప్పునకు వాడబడుచున్నది. అది హైద్రాబాదు సికింద్రాబాదులో చిన్న, పెద్ద దుకాణములలో అమ్మబడుచున్నది. వెల ప్యాకెట్టు ౧ కి రు॥ ౦౹౼ డబ్బా ౧ కి రు॥ ౦౹౽ ఈధరలు కేవలం హైద్రాబాదు సికింద్రాబాదు నిమిత్తమే. ప్రతి ప్యాకెట్టు డబ్బాలో మూడుకోళ్ళ బిళ్లలువుండును యీ లాభకరమయిన సమయమును పోగొట్టరని నమ్ముచున్నాము.

బహుమతుల చీటీల వివరము

౧ తరగతి బహుమతిచీటీ రు॥ ౧౦ లు
౨ „ „ „ ౫ లు
౩ „ „ „ ౩ లు
౪ „ „ „ ౨ లు

పయినవ్రాసిన బహుమతిచీటీలు నిజాంసబ్బు యొక్క డబ్బాలలోనయినను ప్యాకెట్లలోనయినను వెళ్ళినచో దయచేసి సికింద్రాబాదు మాదుకాణములో తెచ్చియిచ్చిన చీటీలోవ్రాసిన పైకము యివ్వబడును. మా నిజాంసబ్బు డబ్బాలపయినను ప్యాకెట్లపయినను **N. S.** అనుముద్ర వుండును. బాగుగా చూచుకొని ఖరీదుచేయవలెయును. బహుమతి చీటీలపయిన కాశేరుక్రిష్ణయ్య తెలుగు దస్కతువుండును లేనిచో బహుమతులియ్యబడవు.

ప్రొప్రైటర్సు:మ్యానెజింగుఏజంటు,

కాశేరు క్రిష్ణయ్య అండ్ బ్రదర్స్.
౧౨౦౦, కుమ్మరిగూడ, సికింద్రాబాదు-దక్కన్.

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.

జాబులు

ఆదర్శనీయమగు నూతన గృహప్రవేశ మహోత్సవము

ఎవరేని నూతనగృహనిర్మాణ మొనర్చిరేని, వారు గృహప్రవేశ మొనర్చుటకు గృహనిర్మాణమునకు తోడ్పడిన వడ్ల, పుష్పర మొదలగువారికి, ఆహారముగా నొక మేకనొసగి, ఆనూతనగృహమునకే భక్షింపజేయుదురు. తదుపరి బ్రాహ్మణసంతర్పణజేసి, సకలవిధసందేహములు బాపినపిదప, నూతనగృహప్రవేశ మొనర్చుట యాచారము. మేకనుహింపించిపిదపదలిన దని చంకలుకొట్టెదరేకాని, పవిత్రమైన నూతనగృహమును అపవిత్ర మొనర్చుచున్నామనియు, దానివలన అహింసాపరుల నొవచువను, హింసను చేయూతనొసగుచున్నామనియు యీకారణముచేత హింసాపాతకఫలితమునుబొందుచున్నామనిన్ని జ్ఞానమును స్మరింపరు. ఇక బ్రాహ్మణసంతర్పణయన్ననో, వారు యెంతభుజించెదరో, అంతపదార్థమును వ్యర్థముగా పారవైచి, పైగా లేచ్చియుంటివానసుము లెక్కించుచున్నారు. ఆవేధనయేమిచ్చాడురా! రెండణాలేగా, వాల్గణాలేగా" అంటూ గృహయజమానినే దూషించెదరు. పరిసంతర్పణ ఫలమిదికొత్తవనే పాత్రమెరిగి దానముచేయుమని పెద్దలు చెప్పిరి. బూడిదలోబోసిన పన్నీరువలె. యిటువంటివారికి దానము చేయుటకు కాదు. అంగహీనులగు అసహాయులకు సహాయ మొనర్చినను, పొట్టనిండకుండలేక గాలిలో గజగజవణకు వస్త్రహీనులకు వస్త్రదాన మొసగినను, లేక గురుకుల్ మొదలగు అనాథశరణాలయములకు విరాళ మొసగినను అబీదజనులు యెంతయు సంతసించి గృహయజమానిని దీవించెదరు. దీనివలన దానము యొక్క సత్ఫలితమునుబొందుదురు. ఇందులకు తార్కాణముగా, తిరుమలగిరిబజారు (దక్కను)నివాసులును, మామిత్రులును సంఘసంస్కారులును,అగు శ్రీయుత గుంచికంటి వీరయ్యగుప్తగారు ౧౯౩౪ జూలై నెలలో తమ నూతనగృహప్రవేశసందర్భమున, సద్బుద్ధిని వెల్లడిచేయుటకై ప్రాణాపహరణముగు హింసను నిషేధించి, బ్రాహ్మణ సంతర్పణను విరమించి, వేదోక్తముగా, శ్రీయుత ఆదిపూడి వెంకట్రావు గోదావరి శ్రీకృష్ణమ్మగార్ల ఆధ్వర్యమున, హోమ మొనర్చియు, శేరంపేట కన్యాగురుకుల బాలికలనాహ్వానించి, వారిచేత కట్టకతిప్పుట మొదలగు వ్యాయామప్రదర్శనమును, సాంఘిక జాతీయ బాల పూరితములగు ఉపన్యాసము లిప్పించియు, సంగీతప్రదర్శనమును గావింపజేసిరి. వారికి వేళచూచుకొనుటకు, గడియారము సహితము లేనికారణమున దూరంగా విలువగల నొకచక్కని వెండిపీసును బహూకరించి, వారిసంస్థకు సంక్రాంతి రూ౫ లు విరాళముగానొసగుటకు సభలో వాగ్దాన మొసగి వారిని ప్రోత్సహించి సత్కరించిరి. గురుకుల్ బాలికల ప్రదర్శనమునువీక్షించినచకితులై, ఆశ్చర్యనిమగ్నులై, ఆశ్చర్యమగ్నులై, వారి ధైర్య సాహసములను కొనియాడుచు, గ్రామవాసులెల్లరు, సుమారు ఏబదిరూపాయీలు బాలికలకొసగి, ఆనందాబ్ధి నోలలాడిరి. ఇంతియేగాక స్వజాతీయులతోపాటు; పునర్వివాహములను గావించుకొనిన, శకింద్రాబాదు, హైదరాబాదు పురవాస్తవ్యులగు, వైశ్యసతీపతులనాహ్వానించి, వారినిసహపంక్తిలో సాగ్నావకేసి సత్కరించుటయెంతయు వారి సంఘసంస్కారప్రియత్వమును వెల్లడించుచున్నది. మానవజన్మలోనుత్కృష్టమగు వివాహశుభకార్యము అగ్నిసాక్షిగా జరుగవలసియుండగా వేదోక్త హోమము లేకుండ, వేదవిరుద్ధమైన పౌరాణిక శ్లోకము లతో వివాహతంతుజరుపుకొను యీకాలములో, యీవిధముగా, త్యాగ మొనర్చి, వేదోక్త హోమ మొనర్చుట, వైశ్యులలో వీరేప్రథములనిన అతిశయోక్తికానేరదు. శ్రీయుత వీరయ్యగుప్తగారివలెనే, దేశీయసోదరులెల్లరు త్యాగ మొనర్చి, అర్థములేని ఆచారములను, లెటుంకపరిచి, డబ్బును దుర్వినియోగపరుపక, హోమము మొదలగు వేదోక్తకర్మల నాచరించుచు, అనాథశరణాలయములు మొదలగుబీదసంస్థలకు తమ డబ్బును వినియోగించినయెడల యెనలేని కీర్తిని బడయుటేగాక, దేశము నూతనకళతో విరాజిల్లుననుటకు సందియములేదు. వేదోక్తకర్మనాచరించి, కార్యరూపమునబెట్టి మార్గదర్శకులైనందుకు, శ్రీయుత వీరయ్యగుప్తగారిని కొనియాడుచు,యెల్లరు, జాతీయాభిమానముగలవారై వీరిని యనుసరించెదరని నమ్ముచున్నాను.

తృతీయాంధ్రమహాసభ

మహారాజశ్రీ గోలకొండ పత్రికాధిపతులకు

ఆర్యా!

తృతీయాంధ్రమహాసభ సమావేశమునకై ప్రభుత్వము వారి అనుమతిని పొందుటకు ఉదారస్వభావమే యున్నదియును. ఇట్టిమహాసభ ఓరుగల్లునందు జరుగుట చాలాప్రశంసనీయము, ఓరుగల్లు శిథిలములు నేటికిని ఆంధ్రసామ్రాజ్య వైభవమును జాటుచున్నవి. ఏకశిలానగరాంధ్రోదయ భావనావ సంక్షేపము ౧౫ వ తేదీ సోమవారం నాటి పత్రికలో ప్రకటించినటుల ఓరుగల్లులో గ్రంథాలయములు, పరిశోధక సంఘములు కలవు. విఖ్యాతులగు న్యాయవాదప్రముఖులగు పద్దిరాజు రాజేశ్వరరావుగారు, శ్రీరామరావు, మురళీధరరావుగారు, కూరు వరదరాజులుగారు, బవంచ వెంకట్రావుగారు, పర్సా రంగారావుగారు మొదలగువారు న్యాయవాదులు కలరు. ప్రశంసనీయమైన కళాశాలకలదు. మా జేదారిగారి త్యాగము ఉదారస్వభావము ప్రశంసనీయము. సుప్రసిద్ధ సాహూకారులు కలరు. కేయేల. సాంఘికదృష్టితోనైనను, చారిత్రకదృష్టితోనైనను, నేటిరాజకీయదృష్టితోనైనను ప్రాధాన్యతగాంచిన ఓరుగల్లు (హన్మకొండ) లో యిట్టి తృతీయాంధ్రమహాసభ జరుగుట ఉత్తమము. ఇట్టి అర్హత ఓరుగల్లుకు కలదని వ్రాయసాహసించవచ్చును. జరిగిన కాకతీయ పట్టాభిషేకోత్సవము జరుగబోవు మహాసభా సమావేశమును జక్కకానుండు ఆంధ్రులచరిత్రములో వ్రాయకమానదు. ఒకడు.

ఆంధ్ర మహాసభ

మ. రా. రా. గోల్కొండపత్రికాసంపాదకులకు,

ఆర్యా,

ఆంధ్రమహాసభ సమావేశపరచుకొనుటకై ప్రభుత్వము వారనుమతినొసంగుట సంతోషావహము. ఈ విషయమున రత్నశేఖరావుగారు కర్నల్ మెనిపెక్స్ ద్రెంచిగా రాంధ్రుల ప్రశంసకు పాత్రులైయున్నారు. సర్కారువారి నిర్బంధము తీరినది. ఇకమనము శీఘ్రకృషిసలిపి మహాసభను త్వరలో సమావేశపరుచవలసియున్నది. సభ జయప్రదముగా జరుపుటకై ప్రయత్నింపవలసియున్నది.

ఆంధ్రమహాసభ సమావేశపరచుటకు ఓరుగల్లు తగినస్థలమని ఒకరు సూచించియున్నారు. ఇది యెంతయు సమంజసమేకాని ఓరుగల్లు నగరమునందలి మహాశయులీ కార్యమునకై పూనుకొనెదరా అనునదియే సందేహాస్పదముగానున్నది. అచట ఆంధ్రోద్యమాభిమానులును, శకటకారాముల ఉన్నారు. న్యాయవాదప్రముఖులును, విద్యాధికులును లేరని కాదు. కాని వారికి మహాసభజరుపుటకు పట్టుదలలేదని వ్రాయుటకు విచారము గానున్నది. ఇదివరలో రెండుసార్లు మహాసభ జరుపుటకై కోరబడెనుకాని అచటి మహాశయులు ఎట్టి ఉత్సాహము గనపరచలేదు. అందువలన ఇతరస్థలములో జరుపవలసివచ్చినది.

మన ఆంధ్రప్రాంతమున మహాసభ సమావేశపరచుటకు తగినస్థలము లనేకలవు కాని ఇపుడచట జరుపుటకై పూనుకొనుట కాలహరణమేయగును. జిల్లాలలో మహాసభ జరుపవలయునన్న కనీసము ఆరునెలల ప్రచారమైనను జరుగవలయును. ఇంతవరకే మహాసభ జరుపక చాలకాలమైనందున ఇపుడు జిల్లాలవైపు దృష్టిప్రసరించుట పాడిగాదు.

కనుక ప్రస్తుత స్థితిగతుల ననుసరించి ఆంధ్రమహాసభ హైదరాబాదునందే జరుపుట ఉత్తమము. ఇచట త్వరలో సమావేశపరచుటకు వీలగును సభాశాల నిర్మించుటకును ఇతర ఏర్పాట్లకును, ప్రయాసపడవలసియుండదు. జిల్లాలనుండివచ్చు ప్రతినిధులకు భోజన సౌకర్యములు కలిగించిన చాలును. కనుక హైదరాబాదు నగరమునందే జరుపవలయునని సూచించుచున్నాను.

ఇక సభాధ్యక్షులగూర్చి ఒకమాట. ఈపదవికై మ. రా. శ్రీ వెంకటరంగారెడ్డిగారు, వకీలు హైకోర్టు యెంతయు తగియున్నారు. వారు ఆంధ్రభాషాభిమానులు ఉత్సాహవంతులు. కనుక వీరినామమే బలపరచుటకై దేశీయుల గోరుచున్నాను.

కొండ రాజా రఘునాథరావు

జిల్లాల వార్తలు

కొలిపాకలో పశువుల మేతకరువు

(స్వకీయవిలేఖరి)

కొలిపాక; ౨-౧౧-౩౪

ఆరుద్రకార్తిలో వర్షము కురిసినది. పునాస పైరులు విత్తుచున్నారు. ముసురువలన ఆటంకము కలుగుచున్నది. చెరువుకుంటలలో కొద్దిగా నీరువచ్చినది. పశువులకు మేత దొరుకుటలేదు. మేత కొనితెచ్చి వేయుచున్నారు. మశూచికము దినదినము తగ్గుచున్నది.

ఆలేరు–సిద్దిపేట సర్కారీ మోరుబస్సు

(స్వకీయవిలేఖరి)

ఆలేరునుండి సిద్దిపేటవరకు రైల్వేబస్సు నడుపబడునని అనుచున్నారు. అందుకొరకు రోడ్డు బాగుచేయబడుచున్నది. ఒకటిరెండు నెలలలో పని ముగియవచ్చును. ఇంతవరకు ప్రైవేటుబస్సులు నడచుచున్నవి. తపాలకూడ యీమోటారు పైననే పోవుచున్నది.

నాందేడుజిల్లా వార్తలు

(స్వకీయవిలేఖరి)

సన్యాసియగుట.

నాందేడుజిల్లాలోని మహేశ్వర అనుగ్రామములో శ్రీరామ జోషీఅను బ్రాహ్మణ వృద్ధుని వయస్సు డెబ్బది సంవత్సరములు. ఇతనిపుత్రుడుచనిపోయెను. అనంతరము ఇతడు తనకోడలగు యమునాబాయి విలాస చేష్టలను జూడలేక సన్యాసియయ్యెనని గ్రామజనులు ప్రతిదినము అతనిని పిలిచి భోజనమిడుచుందురు. అతడు నేడు శేషు గోపాలకృష్ణ దేవాలయములో "నారాయణ" "నారాయణ" యనుచు, జ్ఞానధ్యానములలో కాలము గడుపుచున్నాడు.

నాందేడు జిల్లాలోనున్న బహొంసి అను గ్రామములోనున్న వైద్యాలయ భవనమునకు మంజూరివచ్చి, భవననిర్మాణము ప్రారంభింపబడినదని తెలియుచున్నది.

తనపట్టు నెగ్గలేదని పాయగా ఇంజనీరుగారి అభిమానము!

గండిపడిన కట్టరిపేరి తహసీల్దారు దయవల్ల నెఱవేరుట

యల్లరిపు తాలూకా ముస్తాబాదు థానాపురము, ఈతాలూకాలో ౬౪ గ్రామములు చేరియున్నవి. అందు ౨౪ గ్రామముల సేద్యము గంగ కాలువపై నాధారపడియున్నది. తిమ్మాపురపు సివారుగుండా ఈకాలువ పారును, అచట అంకనవాగు దీనితో కలియును. కాలువ వాగు సం

ఘము పై నొక గట్టిగోడ కట్టబడియుండెను. ఇచ్చటినుండు రెండుకలిసి పారుచుండెడివి, ఎక్కువగు నీరు మత్తడిగుండ పవిపోవుచుండెను. కాలము గడచుటవలనను, వర్షబాధవలనను ఆగోడయందు గతవత్సరము గండిపడి, కొంత భాగము శిథిలమైపోయినది గాని తహసీల్దారుగారి ప్రయత్నమువలన, కృషికుల సహాయము వలన కట్ట కట్టబడెను. ఇంతవరకే తాబిరాతువారు గమనింపవలసియుండెను. ఈసంవత్సరము మత్తడి యావశ్యకత ముఖ్యముగా గలిగియుండి గుత్తేదారునిచే తామీరాతువారు కార్యమును మొదలుపెట్టించిరి. కొన్ని నెలలతర్వాత [౧౨౬౦]రూపాయిల బరావర్దు తయారుచేసి సదరుకు పంపబడిన ౫-౬ దినముల తర్వాతనే ఇంజనీరు అభిప్రాయమును మార్చుకొనెను. నది కాలువసంఘమునకు కొంతదూరమున పైనుండి కాలువ క్రిందనుండి నది పారునట్లు ఒకవంతెన గట్టినభిప్రాయమును సదరులో తెలియజేసెను. గాని ఇందుకై కాలము వ్యయము ఎక్కువ పట్టునని పాయగా ఇంతెజామి మజ్లిసువారు వీరి చివర అభిప్రాయమును ఒప్పుకొనలేదు. ఈ కార్యాయిలో తీరునెల ప్రారంభమాయెను. ఈ తూరి పరికట్టుతో పని జరుగునటుల లేకుండెను. గాన తహశీల్దారు, ఒకకమిటీ గావించిరి. అందు పెక్కు రైతులు పాల్గొనయుండిరి. "ఈపను అంకనాగు మత్తడికట్టుటతప్పనిసరియనియు, లేనిచో రైతులుచాలగానష్టపడగలరనియు, సేద్యముకాజాలదనియు, కమిటీసాగుచేసినరిపోర్టును, తహశీల్దారుగారు, పాయగా మీర్ మజ్లిసు నవాబు అఖిలుజంగు బహదరుగారి సన్నిధింపంపి, [౧౨౬౦] రూపాయిల మంజూరి గైకొనిరి. అంత ఇంజనీరు ఆదేశు తైదాసతో పని మొదలుపెట్టించి, తాను కొండల్వాడికి దౌరాపై వెళ్ళెను—గాని, "ఈపని ముఖ్యమైనది. కాలము హెచ్చుగానుండుటచే, ప్రత్యేకముగా గమనింపదగినది అందుకై, పనిపూర్తి చెందువరకు. ఇంజనీరుగారు, సుప్రవీజరుగారు. తహశీల్దారుగారు నిగాని చేయవలెను. కూలివారి ప్రోగుచేయుటలో గుత్తేదారుకు సహాయపడవలెను" అని మజ్లిసు పాయగావారి యాజ్ఞయుండెను. కొండల్వాడి దౌరానుండి ౫-౬ దినములకు తిరిగి ఖానాపురమువచ్చెను. మజ్లిసు ఇంతెజామి పాయగావారికి తెల్పగా, ఇంజనీరుకు కొండల్వాడిదౌర అనవసరమనియు, ఈదౌరా ఖర్చులుకూడ ఇవ్వగూడదని తజ్వీజుచేసిరి. అందుపైగూడ ఇంజనీరు పట్టింపులేక, కూలీలను ప్రోగుజేయుటలో సహాయము జేయకయు, వారిని కొట్టుచుండ తిట్టుల పడుగనేల తహశీల్దారిసహాయమునసే, ఈవరకు, పునాదికట్టబడినది. గోడ శేషించినది. ఇంజనీరుగారి సహాయమున్నచో ఈస్థితి రాకపోవును. ఇప్పటికిని తనాభిప్రాయము మెప్పునయలేదను దురభిమానమువదలి, రైతులక్షేమమువిచారించి పనిగావించిన, బాగుండును పాయగాయధికారులును, వీరిని హెచ్చరించెదరని నమ్ముచున్నాము వలననమృగశిరప్రవేశించినది. కొద్దివర్షముతో నేలంకనగు బాదును. ౫౦౫ కాలువను, గిల్బరాబికొరకుతీరునెలలోఆపి, అనుర్దాములో వదలుచుండిరి. గాని ప్రస్తుతము కట్ట పూర్తిగానందున విడువబడలేదు అందువలన రైతులు అస్వస్థత జెందియున్నారు.

ఖానాపూరు	ఇట్లు
ఎల్లరపు (పాయగా)	సయ్యద్ జహాంగీర్
చాంద్రాయణగుట్ట	ముఖ్తార్ఖాం

రాయచూరులో క్రొత్త స్కీముల అమలు

రాయచూరులో, కొళాయిలు, విద్యుచ్ఛక్తి, డ్రేనేజు, వగైరాలస్కీము అమలులో పెట్టుటకు మంజూరియివ్వబడినది.

ఆబిసాని

కొళాయిల స్కీముకొరకు [౧౧] లక్షల మంజూరి ఇవ్వబడినది. రాయచూరుకు [౧౪౫] మైళ్లు దూరమునవున్న కృష్ణానదినుండి నీరు తేబడును. ఇదివరకు ౩౫ గ్యాలనులు లభించువారికి [౧౭౫] గ్యాలనలనీరు లభింపగలదు. కొళాయిలు ఈవరకే స్థాపింపబడినవి ఫీడుబేన్సు నది సమీపముననుండును ఆకాశవరకు, ఎచట నీరు ! నీరు ! యనువారుండిరో, అచట నీరే నీరగును

విద్యుచ్ఛక్తి

ఇంతవరకు రాయచూరులో సాధారణ లాంటర్లు వాడబడుచుండెను పురపాలక సంఘమువారు పెట్రోమాక్సులను వాడుకలో బెట్టిరి, ఇప్పుడు అచటి రాజమార్గములు, విద్యుచ్ఛక్తి దీపములచే ప్రకాశించుచున్నవి ఇందుకై ఏడులక్షల రూపాయిల మంజూరి గావింపబడినది. ౭౫ వేల రూపాయిలు పవరు హౌసు నిర్మింపబడుటకు వ్యయపరుపబడినవి. ఐనను స్థిరపవరుహౌసు అక్టోబరు వరకు పూర్తిజెందును. అప్పుడుగాని రాయచూరు గ్రామమంతటికి, విద్యుచ్ఛక్తి సప్లాయి కాగలదు. ప్రస్తుతము రాజమార్గములవరకే నున్నది

డ్రేనేజ్

డ్రేనేజ్పనియు తీవ్రముగా జరుగుచున్నది. ఇందుకై ౨ లక్షల మంజూరి ఇవ్వబడినది. చిన్నగానున్న రాజమార్గముల విశాలము గావింపబడుచున్నవి. నష్టదాయకములగు బావులు కూడ్పబడుచున్నవి. రాయచూరులోని ఐతిహాసిక దుర్గము మంచిగా కాపాడబడుచున్నది.

బిహింస హెడ్మాస్టరు తబాదిలా

నాందేడుజిల్లాలో బహింస హెడ్మాస్టరగు అభ్యంకరురావుగారు బి. ఏ. ఎల్ టి. గారికి తబాదులాఅయి ఔరంగాబాదులోని నార్మల్ స్కూలుకు పోయినారు. వీడుపోవు సమయమున వీడుకోలు విందులు సమావేశములు స్టాఫువైపునుండియు పురజనులవైపునుండియు జరిగెను.

అద్భుత ప్రమాదము

(స్వ. వి.)

౭-౨-౧౦-౪౩:—

మధిర తాలూకాలో చేరిన తెల్లాడ గ్రామములో బొడ్డు గుర్వాయ. వాని నిత్యవృత్తియగు తాళ్లయెక్కునిమిత్తము యథాప్రకారము వరుసగా తాళ్లయెక్కుచూ రోడు ప్రక్కనగల యిన్స్పెక్షనుబంగ్లాకు ముందుగానుండు పెద్దతాటి వృక్షమును ఎక్కెను. పిదప అచ్చట, మొగిలోనివి ౨-౩ ఆకులకోసి ముంతతీయబోవుసమయమున అకస్మాత్తుగా యాతాటివృక్షము విరిగినేలపై పడెను. అంతట సదరు గుర్వాయ శిరస్సు పగిలి మెదడుపైకివచ్చి కొలదిసేపటికి మృతినొందెను. తాళ్లవల్లగలుగు ఈ నష్ట కష్టములు ఈశ్వరుడు తొలగించుగాత !

బీడులో వర్షములేదు

బీడులో ప్రథమవర్షము మొదలు ఇదివరకు వర్షములేమి, రైతులు, భూస్వాములు, చాల చింతిల్లుచున్నటుల తెలియుచున్నది.

నెలకర్త—నెత్తికి బురద

శేరుపల్లి లోకల్ ఫండ్ పాఠశాల.

ఈగ్రామం, మధిర తాలూకాలో వుంది. ఇచట లోకలుఫండు పాఠశాలకూడావుందిలేండి, అయితే ప్రధానోపాధ్యాయులగు శీతారామయ్యగారు చాలాశ్రద్ధగా చదువు చెపుతున్నారు. ఇక ముందుకూడా బాగా చెప్పుచుండెదరని నమ్మకం.

ఈగ్రామంలో వున్న శ్రీసిద్ధమల్లేశ్వరాంధ్రభాషానిలయపు స్థిరాస్థికిచెందిన గృహమందీపాఠశాలవుంది. నెలకునాలుగు రూపాయల అద్దె ప్రభుత్వంవారివ్వటాని కిదివరకే అంగీకరించియున్నారు.

ఇప్పటికి తొమ్మిదిమాసములనుంచి అద్దె రావటంలేదు. ఏమండీ పంతులుగారూ ! అద్దెమాట యేమిటండీ అంటే బాబూ ! నన్నేమి చేయమన్నారు కార్యాయి చేస్తున్నాను. చాలా దినముక్రిందటనే మొహత్మిం తాలీమాత్ గారికి వ్రాస్తే, యింకా నాజరుసాహెబుగారినుంచి బరావర్దులే వసూలు కాలేదని వ్రాస్తారన్నారు. ముందుగ తేమిటంటే నాజరుసాహెబుగారికికూడా వ్రాసినానండీ నేనింతకన్న చేసే దేముంది అన్నారు.

ఇతర శిరస్తాలవారు, యెక్కువఅద్దెయిస్తామని అంటున్నప్పటికి, యేదో విద్యాశాఖాధికారులకి స్తేనే కాస్త, "యిహం పరం" అనుకుంటే "ఓడ యెక్కినతర్వాత బోడమల్లాయ" అన్నట్లు చేస్తున్నారు వారు.

పాపం, పంతులుగారికిని జీతము యింకా ముట్టవలసేవుందని తెలుస్తుంది, యీకరవుకాలంలో, పరాయిదేశమునుంచి వచ్చిన క్రొత్తపంతులుగారికి అప్పుయెవరిస్తారు, జీతంయింకారాలేదు యిదిగో నెలాఖరువరకైనా వస్తుందనిచెప్పి వకసారి యెవరివద్దనైనా పని చలాయించుకుందామనుకుంటే కాస్తోకూస్తో వున్న పుట్టుదలకూడా పాడయిపోయి, నోటిలో మన్ను గొట్టుకోవలసి వస్తుంది.

మొన్న ఒకసారేదోపనిమీద రైలులో ప్రయాణంచేస్తుంటే "బడి పంతుల్లు బడులలోని బల్లలమ్ముకొని బ్రతకాల్సివచ్చిందిరా" అని పరిహాసంగా మట్లాడుకుంటున్నారు. కొందరు యువకులు కాబట్టి విద్యాశాఖాధికారులు, యికనైనా దయయుంచి పంతుళ్ళజీతాలు, బడులయింటి అద్దెలు, యేనెలవానెలకు అందజేస్తుంటే పంతుళ్లను, సదరుయింటి యజమానులున్ను రాత్రింబవళ్లు స్మరించుకొనుచుంటారు. కాబట్టి యిది నా విన్నపము.

ఇట్లు
విషయ పరిశోధకుడు.

పరిటాల కానాత్

అలీజనాబు, నవ్వాబు కమాల్ యార్ జంగు బహద్దుర్, సర్కారె ఆలాలత్ అసార్ దాము ఇక్బాలెహూ—జన్మదిన మహోత్సవ పంచరత్నములు:—

క॥ శ్రీలక్ష్మీపతి శౌరి కృ
పాళుడు నారాయణుండు పావను డగుచో
[illegible]
[illegible]

ఉ॥ ఆలమునందు నీకు విజ
యంబును గూర్చెద నంచు నిండు వే
రోలగమందు బల్కి విజ
యు న్విజయుం డనిపించి మీదఁ బాం
చాలికిఁ బ్రీతి గూర్చి సర
సంబుగ ధర్మజు రాజుఁ జేయు గో
పాలుడు శ్రీకమాలు జన
పాలుఁ గృపామతితోడ నోముతఁ.

తే॥ గీ॥
ప్రజల బిడ్డల వోలె గా పాడుచుండి
జ్ఞానవిద్యుత్ప్రభల్ మహాఘనత జెంద
నేటునందున వ్యాపింపఁజేసినట్టి
ధీరుడౌ శ్రీకమాల్ జన్మదినము నేడు.

తే॥ గీ॥
సాంద్రయశులు కమాల్ యారుజంగు ధాత్రి
నాయకునిజన్మదినము యీనాడె యాట
వరుసఁ బ్రభుభక్తిఁ జూపు తత్వముల మనము
గానమును సేయవలె వారిఘనతఁ గూర్చి.

సీ॥ వెలయ విద్యాశాఖ నెలకొల్పి జనులను
జ్ఞానోద్భవుల సేయఁజాలినావు
ప్రజలసౌఖ్యముల సంభావించి యటనట
నిలిపి తాయుర్వేదనిలయములను
ధర్మముగ పాలింపఁదగు తాహశీల్ దార్ల
నేర్పరించితివార నేర్పలరగ
సజ్జనంబులగోష్ఠి సౌఖ్యప్రదంబని
యుద్యోగములనిచ్చి యొప్పినావు.

తే॥ గీ॥
మీకొలంబున దనరిన మేటిప్రభువు
లిటులె ధర్మపథాన పాలించినారు
కదుపులో చల్ల కదలనికరణి బ్రజల
నరసగుణసాంద్ర శ్రీకమాల్ సాహెబేంద్ర.

ఇట్లు
ద॥ పురాణం అనంతలక్ష్మీ
నారాయణ శర్మ.

ఆంధ్ర యిన్షూరెన్సు కంపెనీ యొక్క హైద్రాబాదు ఆఫీసు

హైదరాబాదు రాష్ట్రమునకు ఆంధ్ర యిన్షూరెన్సుకంపెనీతరపునచీఫ్ఏజంటులగు గాడేపల్లి జగన్నాథంగారి కార్యాలయము డిపేనింగుస్క్వేరు, రామకోటినుండి యిపుడు "కాచేగ, బన్సిలాల్ పేట, సికింద్రాబాదుకు" మార్చబడినది.

స్థానిక వార్తలు.

హైకోర్టు ద్వీపాంతరవాస శిక్షను తొలగించుట

సజ్జాబీఅనునామెపై హత్యానేరము ఆరోపింపబడగా గుల్బర్గా సెషన్సుజడ్జి ఆనేరమునువిచారించి యావజ్జీవద్వీపాంతరశిక్షను విధించియుండెను. దానివిషయమున హైద్రాబాదు హైకోర్టులో అప్పీలుచేయబడెను. హైకోర్టుఫుల్ బెంచి అప్పీలును విచారణచేసి క్రిందికోర్టు విధించినశిక్షను రద్దుచేసినది.

ప్రాసెక్యూషన్ వారు చెప్పునదేమనగా, నేరస్థురాలు వితంతువు. కొంతకాలముక్రిందట ఆమెకుఒకశిశువుపుట్టినట.

ఈనేరము బైటపడకుండయుండెడివేగాని, ఆదేశముయొక్క పోలీసువారు ఆగ్రామపుచెరువులో తేలియాడుచుండిన ఒకశిశువుయొక్క శవము యెవరిదాఅని పరిశోధన చేయుటలో నిజము బైటపడవలసినదయ్యెను.

సజ్జాబీ ఆశిశువుతనదికాదనెను కాని పోలీసువారు యింకను దూరమువిచారించాగా ఆమె కొద్దిరోజులక్రిందటనే శిశువునుకనెననియు, తర్వాత ఆశిశువు చంపబడెననియు చెప్పిరి. శిశువును పూడ్చిపెట్టినచోటుగూడ చూపబడెను.

ఆమె ప్రాసెక్యూషనువారు చెప్పునది ఎంతమాత్రము నిజముకాదనిచెప్పెను కానిగుల్బర్గాసెషన్సుజడ్జిఆదంతయు నమ్మిఆవితంతువు హత్యానేరముకై యావజ్జీవ ప్రవాసము విధించెను.

హైకోర్టులో న్యాయమూర్తులు ఉభయపక్షవాదములు వినిని ప్రాసెక్యూషనువారుయిచ్చిన సాక్ష్యము నేరస్థురాలికి శిక్షవిధించుటకు చాలనిదని అనుమానసందర్భములవలని లాభము ఆమెకొసంగుచు విడుదలకు ఉత్తరువిచ్చిరి.

గొలుసుతోటి కోతి

సికింద్రాబాదు సికిందరబజారు, దీనిచుట్టు బజారులలో సుమారు వారంరోజులనుండి ఒక పెంకకోతి తిరుగుచున్నది. అదియెవరిదో తెలియదు. మెడకుమాత్రము సన్నని గొలుసు దానికివున్నది. బహుశా యీకోతి తెంపుకొనివుండొవచ్చును. ఎవరిదోవారు దయచేసి దానిని పట్టుకపోవుట చాలామంచిది. లేదా యిదివరకు సరుకారువారు చంపినట్లు యీ కోతినికూడా చంపెదరేమో తెలియదు.

రెసిడెంటుగారికి "షాదుభవనములో" సత్కారము

౭ వతారీఖున రోజున ప్రాతఃకాలము సుమారు ౧౦ ఘంటలకు షాదుభవనము (ఖ్వాజెషాద్ నకేగిరి.) అచట సైనికుల సలామి నివ్వబడెను. సర్ మహారాజబహద్దరుగారు వారికి పుష్పమాలికల నర్పించిరి. కొత్వాలి ఇంగ్లీజాము బాగుగానుండెను.

తఖురురు స్యానిటరీ ఇన్స్పెక్టరులు

ఈసంవత్సరము, "బొంబాయి రాయల్ శానిటరీ ఇన్స్టిట్యూటు"అందు, ఉత్తీర్ణులైనవారి తఖురురుగావింపబడినది. వీరలు సరిష్తతాల్లుజారి తరఫున విద్యాభ్యాసమునకై బొంబాయి పంపబడియుండిరి. వారిసంఖ్య ౩ ఖాదిరిమహమ్మదుగుల్లాము సా॥ షఫీఉద్దీన్ సా॥, మిస్టరు అనంతరెడ్డిగారు క్రమముగా మెహబూబ్‌నగర్‌, భువనగిరి, మెదకులపై తఖురురుగావింపబడిరి.

ఆంటిపయోరియా డెంటల్ క్రీము సర్టిఫికేటు



టప్పా శివగిరి (రేబరేలి)
జౌడ్, తేది ౯ ఆగష్టు ౩౩

రిఫరెన్సు నెంబరు ౧౫ ౬/౩౩

అయ్యా,

మీవద్దనుండు అమీనుగారి ఆంటిపయోరియా డెంటల్ క్రీము సీసాలను ఆరింటిని దంతవైద్యులకును, సాధారణముగా డాక్టరులకునుయిచ్చు ప్రత్యేకపు తక్కువఖరీదుకు నాకు వి. పి. ద్వారా పంపుదురుగాక! మీక్రీము మంచిదిగా కనబడినచో, నేను మరికొన్నిబుడ్లకై ఆర్డరీయగలను.

ఇట్లు మీ విశ్వాసపాత్రుడు
దస్తఖత్ : మోహన్లాలుగారు

/ఆ కే. అగర్ డిస్పెన్సరీ తా-౬-౩౩ రేబరేలి, జౌడ్.

నవాబ్ ఫకరనవాజ్ జంగ్ బహాదర్

పురపాలకసంఘముతో

ఉస్మానియా పట్టభద్రుల ప్రతినిధి

నవాబు ఫఖరు నవాజుజంగు బహాదూరు ఎం. ఏ. ఎల్ ఎల్. బి. [ఉస్మానియా] ఎం. ఆర్ ఏ. యస్., [లండను] యఫ్. ఓ యు., ఉస్మానియా పట్టభద్రసంఘసభ్యులును [సదరు ఆంజుమన్ తేల్సాసీను ఉస్మానియా] గారు పై సంఘముతరఫునుండి పురపాలకసంఘమున ప్రతినిధిగా నుండుటకై ఉస్మానియా పట్టభద్రసంఘము వారు [illegible] బహిరంగసభలో తీర్మానించిరి.

నాంపల్లిస్టేషను పెద్దదిచేయుట

నాంపల్లి (హైదరాబాదు దెక్కనురైలు)స్టేషను ఇంకకొన్ని భవనములనుకట్టించి పెద్దది [illegible] యనియు, ఇప్పుడుండు భవనమేమార్పి కట్టించబడుననియు మ. ఘ. వ. ప్రభువుగారికి ప్రత్యేకప్లాటుఫారము ప్రత్యేకముగ నుండునట్లు కట్టించబడుననియు తెలిసినది. బుకింగుషుఫీసు ఇట్లుండ్రాసెనది.

ఒక మౌలానాగారికి ప్రభువు దర్శనమిచ్చుట

జూలై ౭వ తేదినాడు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు మౌలానా షాబిరఅహమ్మద్ ఉస్మానిగారికి దర్శనమిచ్చి వారితో సంభాషించిరి

జూలై ౧౬ నాడు కొత్వాల్ గారికి "ఆట్ హోం"

హైదరాబాదు నగరివర్తకులు [కొత్వాల్] గారు అగు, నవాబ్ రహమత యార్జంగు బహాదర్ గారి గౌరవార్థము జూలై ౧౬ వ తేదినాడు "ఆట్ హోం"

హైదరాబాదు ఆర్యసమాజీయుల కోరికలు

వాటి నివారణకై కమిటీ ఏర్పరచబడుట

జూలై ౭ వ తేది ఆదివారమునాడు హైదరాబాదు సంస్థాన ఆర్యప్రతినిధి సభ అత్యవసర విషయము నుగూర్చి చర్చించుటకు సమావేశమై ఈ హైదరాబాదు సంస్థానమందు ఆర్యసమాజీయుల కష్టనిష్ఠురములు తీర్చుటకై క్రింది అధికారులుగల కమిటీయొకటి ఏర్పరచబడెను.—పండితవినాయకరావు విద్యాలంకార్, యమ్. యల్ బి [లండన్] బారిష్టరట్లాగారు అధ్యక్షులు, [illegible] గారు, మదన్ మోహన్, బి. ఏ. ఎల్ ఎల్ బి గారు. నరేంద్రగారు కార్యనిర్వాహక సంఘసభ్యులు బాలకృష్ణరావు, బి. ఏ. బి. ఎల్. గారు కార్యదర్శి

[illegible]మంది విధవలకు నెలకు [illegible] సహాయము

కొత్వాలుబల్దియాం. [illegible] విధవ [illegible] సహాయమిచ్చుచుండుటకు, మ. ఘ. వ. ప్రభువుగారు ఫర్మాను ద్వారా మంజూరినొసంగిరి.

మీలాదున్నబి సభ

యథాప్రకారము, ఈసంవత్సరము కూడ [illegible] రబ్బీఉల్ అవ్వలు ౧౩౫౩ హిజ్రి (౧౨—౧౦—౩౪ శుక్రవారమురోజున సాయంత్రము ౫ నుండి [illegible] జరుగగలదు.

ఉమూరుమజహబీ.

భూకంప ఫండు

రాజప్రతినిధి భూకంపఫండుకు హైదరాబాదు భూకంపఫండు తరపునుండి ఈవరకు ౭౬౫౦౦ రూపాయలు పంపియున్నారు ౫౦,౦౦౦ పోగుచేసి ఫండు మూయవలెనువని ఇక్కడిఫండువారి అభిప్రాయము. అందుకై హైదరాబాదు భూకంపఫండు సభ్యులు, వాగ్దానము గావించినవ్యక్తులను చందాలను త్వరగా చెల్లింప వేడుచున్నారు

గతపరీక్షలో తప్పిన ఎచ్. యల్. సి. విద్యార్థులకు అవకాశము

ఎచ్. యల్. సి బోర్డుయొక్క కార్యదర్శియగు సర్ మహమ్మద్ ఖాన్ గారు క్రింది ప్రకటననిచ్చినారు —

౧౯౩౪ జూలై ౩ వ తేది సమావేశములో హైస్కూలు లీవింగు సర్టిఫికేట్ బోర్డువారు క్రింది తీర్మానములను ఆమోదించినారు —

ప్రాతనిబంధనల ప్రకారము జరిగిన మొన్న మొన్నటి పరీక్షలో తప్పిన విద్యార్థులు ౧౯౩౫ వ సంవత్సరపు పరీక్షలో విషయముల (భాగముల)లో తప్పినారో ఆవిషయములలోమాత్రమే తిరిగి పరీక్షకు హాజరగుటకు క్రిందిషరతులతో అనుజ్ఞ ఒసగబడవలెను.

[౧] వారు పరీక్షకు ప్రైవేటుగా చదివిపోవలెను.

[౨] క్రొత్త విద్యార్థులకు నిర్ణయించిన పాఠ్యగ్రంథములనే వారు [illegible].

[౩] క్రొత్తపద్ధతి విద్యార్థులకు యిచ్చుప్రశ్నలనే వారును తీసికొని ప్రశ్నోత్తరములు వ్రాయవలెను.

[౪] మాతృభాషలో వ్యాకరణ, అనువాద అను విభాగములలో తప్పినవారు క్రొత్తపద్ధతిలో రెండవభాగ అను భాగములో ప్రశ్నపత్రమునకు జవాబుల వ్రాయవలెను.

[౫] వారికి మూడింటరెంటి సగములు మాత్రమే ఈయబడును

(౬) ఉస్మానియా విశ్వవిద్యాలయముతో ఏర్పడియుండు [illegible]లలో గాని వారు చేర్పుకోబడరు

భౌతికశాస్త్రము (ఫిజిక్స్) రసాయనశాస్త్రము (కెమిస్ట్రి) అను ఐచ్ఛికభాగముల [illegible] సగ్రహించి గత ఎచ్. యస్. యల్. సి పరీక్షలో తప్పినవారు అదే ఐచ్ఛికవిషయములో ౧౯౩౫ వ సంవత్సరపు పరీక్షకు హాజరగుటకు అనుమతి ఈయవలెను

ఉన్నతపాఠశాలగా మార్చుటకుయత్నము

గోషామహాలు మాధ్యమిక పాఠశాలను ఉన్నతపాఠశాలగా మార్చుటకు కార్యాయి విద్యాశాఖలో జరుగుచున్నది. ముందు సంవత్సరము ఉన్నతతరగతులు ప్రారంభింపబడు. సదరు మౌలానా తెమీంసా నిజామితువిద్యాశాఖవారును, గోషామహాలు ఉపాధ్యాయుల విద్యావిషయిక కృషిని మెచ్చుకొనిరి.

రఘునాథమల్ బ్యాంకు శాఖ

౧౨జూలై శుక్రవారంరోజు రఘునాథమల్ బ్యాంకుశాఖ పత్తర్ గట్టి హైదరాబాదులో, ప్రారంభమగును. నవాబుఫకరు యార్జంగు, మౌలానామైవాన్ గారు, ప్రారంభోత్సవం జరుపెదరు

ఉద్యోగవిషయములు

సర్ మహారాజాగారి తమ్మునాయము మౌల్వీఅబ్బాస్ హుసేనుఖాన్ [illegible] గారి ఉద్యోగపదవి [illegible] ప్రకారము ఒక సంవత్సరము హెచ్చింపబడెను.

వేరుసెనగసుంకముతగ్గినది

సిరిషక కౌన్సిలు [illegible] ౧౫ ద క్రిందివిషయమును తెల్పుచున్నది

మంజూరితో [illegible] బజారు ధరతక్కువైనందున పాట్లుగల వేరుసెనగపై రూ. ౧ కి ౧౦ అణాల [illegible] పాట్లులేనిదానికి ౧౫ అణాలు కమాదగా ౧౨ అణాలు [illegible] గావించిరి.

దుబ్బాకలో కలరా

దుబ్బాక గ్రామములోను చుట్టుముట్టును కలరావ్యాధి వ్యాపించినదనియు జనులు భీతిల్లినదము [illegible] డిమండిపచ్చిన ప్రయాణీకులవలన తెలియుచున్నది.

హైదరాబాదు బజారు ధరలు.

[కోఠారపుల[illegible]వరనయ్య ఉస్మాన్ గంజ్]

12—7—1934

			రు	అ
		పల్లా 1 కి	రు	అ
గోధుమలు:—జెలాల్యా		మొ	12	0
		వరకు	12	4
బియ్యము:—దొడ్డువి		మొ	10	8
		వరకు	10	12
,, నానకరాంలు	కొత్తవి	మొ	13	0
		వరకు	13	8
డిటో	పాతవి		14	8
		వరకు	15	0
,, క్రిచిసాంబారులు	కొత్తవి		12	12
		వరకు	14	12
డిటో	పాతవి		15	0
,, రామసాగరాలు	కొత్తవి	మొ	11	12
డిటో		వరకు	12	4
కందులు	పెద్దవి		10	0
	చిన్నవి		10	8
		వరకు	10	0
కందిపప్పు	పెద్ద	మొ	14	8
		వరకు	14	12
	చిన్నవి	మొ	13	12
		వరకు	14	0
పచ్చపెసలు			9	4
పెసలపప్పు			13	8
		వరకు	14	0
నల్లపెసలు			5	8
మినుములు			8	0
		వరకు	8	4
మినపపప్పు			14	8
ఉలవలు			5	8
జొన్నలు			9	7
శిరిసెనగలు			12	0
పప్పు			12	0
		వరకు	12	10
తవుడు			2	8
		వరకు	3	0
పత్తిగింజలు			6	4
		వరకు.	6	8
అలచందలు			9	4
ఆనుములు			7	0
బటాణాలు			[illegible]	15
		వరకు	8	0
బెల్లము		మొ	20	0
		వరకు	21	0
ఎఱ్ఱచక్కెర		మొ	20	0
		వరకు		
వేరుసెనగగింజలు			9	4
పసుపు			15	0
మిరపకాయలు		మొ	55	0
		వరకు	65	0
చింతపండు			7	8
మెంతులునుంచివి 16 సేర్లకు			1	12
అల్లం 12 సేర్లకు			1	12
వేరుసెనగనూనె			2	1
నెయ్యి		మొ	55	0
		వరకు	56	0
తెల్లగడ్డలు		మొ	1	0
			1	8
		వరకు	1	10

[illegible]

మా ప్రభుత్వము యొక్క ఆయా శాఖలనుండి క్రింద పేర్కొనబడిన నివేదికలు చేరినవి:—

(౧) హి. ఘ. వ. నిజాం ప్రభుత్వపు స్టేటిస్టిక్సు శాఖయొక్క శాఖంగారు తయారుచేసిన ౧౩౪౧ ఫసలీ సంబంధమగు హి. ఘ. వ నిజాం ప్రభుత్వముయొక్క వాణిజ్య నివేదిక.

(౨) హి. ఘ. వ. నిజాం ప్రభుత్వముయొక్క పశువైద్య శాఖ వారు తయారుచేసిన ఆదేశాల సంబంధమగు ౧౩౪౧ వ సంవత్సరపు నివేదిక.

[౩] హి. ఘ. వ. నిజాం ప్రభుత్వముయొక్క పారిశ్రామిక శాఖా నివేదిక.

ఈ నివేదికలన్నింటిపై విమర్శనలు క్రమముగా వెలువడగలవు.

గో. ప. సం

ఆముదపు తెగుళ్లు, ఎఱ్ఱగొంగళి పురుగులు

వాటినిరోధమునకై వ్యవసాయశాఖవారి కృషి

హి. ఘ. వ. నిజాం ప్రభుత్వముయొక్క వార్తాలయము వారు క్రిందివిమ్యానిని [ప్రకటనను] పంపినారు:

ఈ రాష్ట్రములో పైరులకు హానిచేయు వివిధములగు తెగుళ్లలో „క్యాస్టర్ సెమిలూపర్”అనుకీటకమున్ను „రెడ్ హెయిర్ క్యాటర్ పిల్లర్” [ఎఱ్ఱబొచ్చు గొంగళిపురుగు] అనునది యు ఎక్కువగానున్నవి ఫీటివలన సంవత్సరమున్ను కలుగున ష్టము వేలకొలది రూపాయలవరకు ఉండును.

ఈ రాష్ట్రమందలి తెలంగాణా ప్రాంతములో, ముఖ్యముగా సీమయున్న ప్రదేశ ప్రాంతములో, ఎఱ్ఱగొంగళిపురుగు ప్రతి సంవత్సరము తెగులువలె బాధించుట గమనింపబడినది. జొన్నలు, మొక్కజొన్నలు, సొజ్జలు, వేరుసెనగ, మిర్చులు, ఆముదాలు మొదలగు ఖరీఫ్ పైరులకు ఈ తెగులు వేగ్గా నాశనమునుగూర్చి వర్షాకాలములో మొలులు విశేషముగా వచ్చుచుండును.

„క్యాస్టర్ సెమిలూపర్” అనునది ఆముదాలు చేయబడిన [illegible] ప్రత్యేకమగు తెగులు. చాలచ్చోదని ప్రసిద్ధ[illegible]. ఈ ఆముదాలు తెలంగాణా ప్రాంతమందు తీనేకలక్షల ఎకరముల వరకు పెట్టబడు పైరు

ఈ తెగుళ్ల జీవితచరిత్రను రైతుల మనస్సున పట్టునట్లు స్పష్టముగా తెలియబఱచుటకును, ఆ తెగుళ్లను నిరోధించుటకు అవలంబించదగిన మంచిమార్గములనుకూడ వారికి హృదయంగమమగునట్లు బోధించుటకును నల్లగొండజిల్లాలో [illegible] కాలములో [illegible] కేంద్రముగా [illegible] గ్రామములు ౧౩౪౦ వ ఫసలీలో ఏర్పాటుచేయబడినవి. పడిచెర్లకును కల్వకుర్తి కిని మధ్యనుండు రోడ్డు నానుకొనియుండు పల్లెలలో అధేవిధముగా గూర్చి ప్రచారము చేయుటకై మహబూబునగరు జిల్లాలో జడిచెర్లలో మరియొక కేంద్రము ప్రారంభింపబడెను. ౧౩౪౨ వ ఫసలీలో ఈ పని సంబంధమగు ప్రచారమును నల్లగొండ జిల్లాలో నార్కట్పల్లి చుట్టునుండు గ్రామాలకును, మహబూబునగరు జిల్లాలో జడిచెర్లకును మధ్యనుండు రోడ్డు నానుకొని యుండు గ్రామాలకును వ్యాపింపజేయబడెను.

ఈసంవత్సరము ఈప్రచారము ఈఅన్ని చోట్లలో జరుపబడుచుండుటయేగాక, ఇంకను దక్షిణమునకు, మహబూబునగరుజిల్లాలో నాగరకర్నూలునుండి అచ్చంపేటవరకు కూడ వ్యాపింపచేయబడుచున్నది. ఆపల్లప్రచారమును ప్రారంభించుటకుముందు వ్యవసాయశాఖయందు క్రిమిశాస్త్ర ప్రవీణునికి సహాయుడగు అధికారి ప్రతిపల్లెకునుపోయి రైతులకు పైచెప్పిన తెగుళ్లయొక్క జీవితచరిత్రను యత్తీదీపముయొక్క సహాయముతో ఉపన్యాసములమూలమున బోధించును. ఇట్లుకిసెదుసుఅనబడు పురుగులనుచంపు మందునుకలిపి వాటిని పైరుపైచల్లినను పురుగులనుపేరయు వాటివ్యాప్తిని నిరోధింపవలెనని యు, వాటిని పురుగులకుండ చేయవలెననియు, దీనికి ఒకటీరినష్ట్నే పాలమగలవారందరుకలిసి పనిచేయుట లాభకరమనియు అధికారి బోధించును. వ్యవసాయశాఖయొక్క అధికారులు అయాపల్లెలు బుతువులవచ్చినపుడు అపురుగులను చంపిలేయుటకు మందు వాటిని ఏవిధముగ చల్లవలెనునది కూ ప్రదర్శింతురు.

పైచెప్పిన ఊళ్లలోనుండు రైతులును, ఈవిషయములో అభివృద్ధిగల పల్లెలను వ్యవసాయశాఖయొక్క పనులవలన లాభమును [illegible]ంపబడుచున్నారు.

సెంట్రల్ బ్యాంకు లాభములు

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాయొక్క నికరమైన లాభములు ౩౦-౬-౧౯౩౪తో అంతమగు అర్థసంవత్సరమునకు రూ ౧౬,౧౯,౬౫౬ లు, ఇందులో గత అర్థసంవత్సరపు లాభములనిలువకూడ చేరియున్నది కంపెనీయొక్క వాటాదారులకు పంచిపెట్టుటకు తీర్మానింపబడిన డివిడెండు నూటికి ౬ చొప్పున. రాబోవుసంవత్సరమునకు నిలువగా రూ ౧౧౧౫౬౪ లు పోవును.

కీర్తిశేషులైన ముదిగొండ బుచ్చలింగయ్య శాస్త్రిగారు

హైదరాబాదు నగరములో చోటా మహారాజు గంజునందు చిరకాలమునుండి ప్రసిద్ధికెక్కిన శైవాచారపరులును, దేశాభిమానులును, తత్వజ్ఞులునైన శ్రీ ముదిగొండ బుచ్చలింగయ్యశాస్త్రిగారు ౭-౭-౧౯౩౪. ఆదివారము రాత్రి ౨ గంటలప్రదు స్వగృహమున శివసాయుజ్యము జెందిరని తెలుపుటకు మిగుల చింతించుచున్నాము.

వీరు ఆంధ్ర, సంస్కృత విద్యావిశారదులు. వీరు కుభాగ్యనగరమునందు వేదపాఠశాల పెట్టుటకు తమ శక్తియంతయు వినియోగించిరి. పలువురు మిత్రుల సహాయముచే గౌలిగూడ చమన్ వద్ద సందులో ప్రస్తుతము బాలసరస్వతీ నిలయము పెట్టబడిన ధర్మోపన్యాసగృహమే వీరు స్థాపించినది. అందు కొంతకాలము బాలురకు సుచితభోజనవసతులు గల్పించి వేదపాఠశాల నడిపిరి. మరికొంతకాలము ఉచితముగా బీదలకు మందులిచ్చునట్లును ధర్మోపన్యాసములు నిరాటంకముగా జరుగునట్లును, రోట్టెములమీద నూలు వడకునట్లును పలువిధములుగా నేర్పాట్లు గావించిరి.

వీరు శివభక్తవిజయము, కుమారగీతలను గీతావ్యాఖ్యానము పుష్ప ఫలసకష్టదస నిఘంటు మొదలగుపుస్తకములు రచియించిరి. పంచాక్షరీ ప్రెస్‌కూడా స్థాపించినది వీరే! వీరి ఉపన్యాసములు చాలా స్వానుభవమువలన చెప్పినవిగను కడురమ్యముగాను చాకచక్యముగానునుండెడివి యనుటకు నిస్సందేహము వీరి కెన్నిపనులున్నను శాస్త్రాభిలాషనుబోగొట్టుకొనలేదు. జ్ఞానాభివృద్ధికి బాటుపడినవిధము, తత్ప్రచారమునకు దగిన సహాయములను శాస్త్రిగారు చేసియున్నారు ఇంతియేగాక మచిలీబందరులో భారతి, పురాణవితర్కణ సభలయందు వీరు [illegible] సనాతనములైన భారతధర్మోపన్యాస విశారదులను బిరుదులతో బంగారుపతకములు బొందియున్నారు. ఇట్టి మహనీయులు ౫౫ వ ఏట ఒకానొకప్పుడుచే స్వర్గస్థులగుటచే హైదరాబాదునకు ఎంతయు నష్టము వాటిల్లినదనుటకు సందియములేదు

పరమేశ్వరుడు వీరియాత్మకు శాంతిని ప్రసాదించు గాక!

[ఒక విశేషిరి]

దేశములో అతివృష్టి

జూలై ౯ వ తేది యమునానది ఆకస్మాత్తుగా పొంగెను. స్నానఘట్టములన్నియు మునిగిపోయెను ఒడ్డునున్న కొన్ని గ్రామములవారు భయపడి ఇండ్లువిడిచి బయలుదేరిరి. జూలై ౭ వ తేదిన బ్రహ్మపుత్రానదిలో ౧౨ మంది ప్రయాణికులతోకూడ పోవుచుండిన యొకపడవ ప్రవాహవేగమున మునిగెను. ౫ గురు చనిపోయిరి జూలై ౫ వ తేదిరాత్రి నాగపూరువద్దనుండు కథోటుపురమున అతివృష్టిచే సమీపములో రెండునాలుపోంగి పురములోనికి నీరుప్రవేశించెను. జనులుయిండ్లలోనుండి మో[illegible] [illegible] ప్రాణరక్షణకై యిండ్లు విడిచిపోయిరి. యిండ్లుకూలిపోయినవి. కొందరు చెట్లపైనుండిరి జూలై ౬ వ తేది ఢిల్లీలో కురిసినఅతివృష్టివలన విమానాశ్రయము నిటిమియమగుట చే టపావిమానము వేగముగా బొంబాయి చెన్నైను పంజాబులో కొలబొరు-బొమ్మరైనునందు రైలుమార్గము పలుచోట్ల చెడిపోయెను. ఉత్తరబర్మాలోకూడ వర్షాధిక్యముచే రైలుమార్గము చెడిపోయెను

విప్లవాందోళకులు

మహమ్మదు ఇషాక్ అనునతనియొక్క [illegible] మంగుండు దొరకెను. ఇతనిపై [illegible] క్రింద నేరము మోపబడెను. జూను ౩౦ వ తేది ౧౫ మంది రాజకీయ ఖైదీలు అండమానుకు పంపబడిరి అండమానుల రాజకీయఖైదీలసంఖ్య ౨౦౦. మార్క్సువాదపార్టీ ఆమోదించెను. మరి యిద్దరిని అండమానుల కంపిరి బెజావాడు నుండి[illegible] దర్బమున అరెస్టుచేయబడిన ఇంద్రనాథ్ నందిగారు వదలివేయబడిరి. కాంగ్రెసువాదియగు లాలా ప్రశాంతకుమారకే గాంధీ [illegible] లాభ మొందుచుండు [illegible] అరెస్టుచేయు [illegible] నేమకర్మ నిషేధపు

ఉత్తరువు మీరినందులకును, ప్రశ్నలరక్త, రాజేంద్రబాదులు, శ్రమగుస్తులు స్వాధీనమునందుంచు కొనవంసునను, శ్యాపార్ గ్రామమున జూలై ౯ వ తేది అరెస్టుచేయుబడిరి. చిట్టగాంగుజిల్లాలోని గ్రామములనుండి [illegible], ప్రాణకృష్ణచౌదరి, మరియొకరు బెంగాలు క్రిమినలు లాఅమెండుమెంటుయాక్టు ప్రకారం నిర్బంధించబడిరి. విప్లవాందోళనమునకు సంబంధించిన కరపత్రములు, తుపాకులు కొన్నింటియలకు రంగపూరు వాస్తవ్యులైన జగదీశ చక్రవర్తి, సుశీమారము ఖద్దలను వారిని జూలై ౫ వ తేదిన సి. ఐ. డి. పోలీసువారు రక్షసుజేసిరి. జూలై ౪ వ తేదిరాత్రి రంగపూరు వాస్తవ్యుడు, నళినబెనర్జి భవానీపూరులో అరెస్టుచేయబడెను. దేవేంద్రనాథ పాండే గారికి రకరకలుగలిగి, ౧౭ తోటాలుకలిగిన రివాల్వరున్నందుకు పోలీసు ప్రత్యేకశాఖవారు వారినిజూలై ౪ వ తేది అరస్టుచేసిరి ఢిల్లీసుప్రాకేసులో నిందితులగుండ్రదతుగారు, ౨౪ గంటలలోగా లాహోరు వదలవలెనని జూలై ౭ వ తేదిన వుత్తరువుచేయబడెను. ౧౦ తోటాలు స్వాధీనమందుకొన్న ఇద్దరిని మరికొందరు పోలీసువారు కలకత్తానమీపమున జూలై ౩ వ తేది అరెస్టుచేసిరి చట్టవిరుద్ధముగా ఆయుధములగొనివచ్చుచున్న అతులరాయ్, నాహాహాలాపన్ను, ఒకోరాలీకాని ౩౦, ౨౫, ౧౫ ఏండ్లవరకు కలకత్తాప్రవేశింపరాదని వుత్తరువు చేయబడెను.

మహాత్ముని మఱియొక ఉపవాసము

గాంధిమహాత్ముడు హరిజననిధి వసూలుకై సంచారము చేయుచు అజ్మీరునకుపోయినప్పుడు అక్కడ ఏర్పరుపబడిన ఒక సభలో సనాతనులు దౌర్జన్యముచేయుబోగా వారికిని వాలంటీరులకును సంఘర్షణజరిగి ఒక సనాతనాచారికి దెబ్బలుతగిలెను. సంస్కారవాదులగు వాలంటీర్లు దెబ్బలను కొట్టిరట. మహాత్ముడు ఇదిజరిగినతర్వాత సభకువచ్చి జరిగినదివినగానే మరల తాను ఈపాపపరిహారార్థమై ప్రాయశ్చిత్తముగా ఉపవాసము చేయవలసియుండునని సూచించెను

ఆటుపిర్వాత పలువురు మహాత్ముని ఆట్టి ఉపవాసమునకు పూనవద్దని ప్రార్థించిరి. కాని జూను ౧౦ వ తేది మధ్యాహ్నము మహాత్ముడు ఆగస్టు ౭ వ తేదినుండి ౭ రోజులు ఉపవాసము చేయుటకు నిశ్చయించుకొని ప్రకటనజేసినారు.

„ఎంతోమారము ఆలోచించినతర్వాత పండితలాల్నాథునకు గాయములు తగులుటకుకారణమైనఆత్మయగుటకొనుగూర్చి వాలంటీరులు చెప్పుసాకులు వినవలేనివని నేను తీర్మానించుకొంటిని. హరిజనోద్యమము పవిత్రమైనదనియు, అందు హింసకు తావులేదనియు మరియొకసారి నేను నొక్కి చెప్పుచున్నాను. కారణములను వివరించి మనస్సులను ఒప్పించుటవల్లను, ఎదుటిపక్షమువారి హృదయములను కరిగించుటవల్లనుమాత్రమే ఈఉద్యమము విజయమునుగాంచును. సంస్కర్తల పవిత్రతవల్లను, తపస్సువల్లను మాత్రమే యిది సాధ్యమగును. ఆపండితునికి క్షమాపణ చెప్పుకొనుటకై నేను చేయదగిన కొంచెతపస్సు నేనెరుగలేను. భగవంతుని అనుగ్రహమువలన హరిజనసంచారము ఆగస్టు ౨ వ తేది కాశిలో ముగియగలదు. తపశ్చర్యార్థమైన ఉపవాసముతో నేనుతసంచారమును ముగించుట చాలబాగుండును. ఉద్యమము ఆ ఉపవాసముతో సుస్థిరము. ఇట్టిది ఉద్యమములోనున్నటిలేక ఇకమీదట ఎప్పుడుగాని ఉద్యమములో చేరనున్నట్టివారి హింస, అసత్యములను వదలి పవిత్రములైన హృదయములతోను హస్తములతోను పనిచేయుటకు నా ఉపవాసము హెచ్చరిక యగుగాక. నామాదిరి ఎవరుగాని చేయరాదు. త్యాగముచలన నే ఉద్యమము మంచిసేవ చేసినవారగుదురు.”

అని ప్రకటనలో మహాత్ముడు [illegible] న్నాడు

గాంధి [illegible] సంచారము ముగించిన [illegible] తెలియుచున్నది. కాంగ్రెసు [illegible] విధానమే వారో [illegible] విధానము [illegible] గలెన [illegible] సంస్కారము వి[illegible] [illegible] [illegible] సర్వేశ్వరు[illegible] [illegible] సూచనలుమున్న

గోలకొండ పత్రిక

(భావనామ సం॥ ఆషాఢ శు॥ ...)

గురువారము

గోలకొండకవుల సంచిక

గోలకొండకవుల సంచిక విషయమై భిన్నాభిప్రాయము లప్పుడే బయలుదేరినవి. అది శుభసూచకమే! సంచిక పలువురి దృష్టి నాకర్షించినదని సంతోషించుచున్నాము. ఒక్కవిషయమున జనులలో నపోహలు కలుగునని మే మెఱుగుదుము. అదేమన బ్రిటిషాంధ్రులు, నిజామాంధ్రులు అను భేదము కల్పించుట. శ్రీయుత పి. రమణయ్యగారు ఈవిషయమున తమ యభిప్రాయమిచ్చుచు ఇట్లు భేదభావమును జూపుట సంపాదకులకు పరిపాటికాదని సూచించియున్నారు. బ్రిటిషు నిజామాంధ్ర సమస్య సుమారు ౭౦ సంవత్సరములనాటి ప్రతిధ్వనియేకాని క్రొత్తదిగాదు. ఆనాడు రజతోత్సవ సంచికా సందర్భమున మమ్ము వృథానిందలపాలు గావించు పాత్రేసిరి. కాని యీ ౭౦ సంవత్సరములనుండి మేము మాసద్భావమున్నదని ప్రతివిషయమున ప్రకటించితిమో లేదో పాఠకులే నిర్ణయింపగలరు. మాకు భేదభావముల ప్రచారము చేయుటగాని బ్రిటిషాంధ్రులపై యసూయ కలిగించుటగాని నాడును నేడును అవసరము లేదని నొక్కి చెప్పుచున్నాము.

అట్లైన నిదేమి, నిజాంరాష్ట్రకవులకుమాత్రమే సంచిక ప్రకటింపవలసిన యవసరమేము? ఎవ్వరో యొకవ్యక్తి తెలిసియో తెలియకయో బుద్ధిపూర్వకముగనో, లేక తలవని తలంపుగనో నిజామురాష్ట్రములో కవులు పూజ్యమన్నంతనే మీకింత తొందర యెందులకు? ఇంత యభిమానమెందుకు?—అని పృచ్ఛ. ఈయభిప్రాయ మొక వ్యక్తి వెలిబుచ్చినదైనది నిర్లక్ష్యముగా జూడవలసినదే. కాని యిట్టి యభిప్రాయము పలువుర కుండుటను వినుచుంటిమి, వినుచున్నాము. నిజాము రాష్ట్రాంధ్రులు పలుసభలొనర్చినవారని యే బ్రిటిషు ఇండియాలోని యాంధ్రులిదివరలో తీర్మానించుకొనలేదా? మఱియు నదేమి గ్రహచారమో యెన్నియో సంవత్సరములనుండి భారతియు, నిగు బ్రిటిషిండియాపత్రికలు చదువబడినను నా పత్రికలలో నొక్క నిజాంరాష్ట్రీయుని వ్యాసమైనను గాంచుటలేదు. అయితే వ్యాసములు పంపువారు లేకున్న వారేమి చేయుదురని చెప్పవచ్చును. మంచిమంచి వ్యాసములను పేరుపొందినవారు పంపుటయు నవ్వియు ప్రకటింపబడక పోవుటయు మాయెఱిగిన విషయము. కావున నీకారణముచేతను నీరాష్ట్రకవులకు ప్రోత్సాహము కలిగించుట చాల యవసరము.

ముఖ్యముగా నాక్షేపకు లొక్కవిషయమును గమనింపవలసినది. నేను వృద్ధినైన నాప్రక్కయింటివానికి నష్టమని తలపకూడదు. మా రాష్ట్రముపై మాకభిమానముండిన మాకితరులపై ద్వేషమున్నదని వాదింపగూడదు. మాతల్లిని మేము ప్రేమించిన నితరుల తల్లులను నవహ్యముతో జూచితిమని తెగవ్రపడకూడదు. ప్రతిదేశమునను. తుదకు ప్రతిగ్రామమునను స్థానికాభిమానము మొదలు. తర్వాతయిది వైశాల్యమందు హెచ్చుచు పోవును. కొంతకాలముక్రిందట నొక నెల్లూరుపత్రికలో "కొండఱు నెల్లూరు గొప్పవారు" అని పలుమారు వ్యాసములు వ్రాసిరి. "ఏమయ్యా మీరిట్లు వ్రాయుటచే నెల్లూరాంధ్రులు నెల్లూరేతరాంధ్రులు అను భేదము జూపుచున్నారని యేపత్రిక నెవ్వరును నాక్షేపింపలేదు. మొన్ననే ఆంధ్రభూమిలో "పడమటిసీమ కవులు" అను నొక వ్యాసముండెను. అదేపత్రికలో నాళం కృష్ణారావుగారు తూర్పు ఆంధ్రులకును పడమటి యాంధ్రులకును గల భేదమును చాల తీవ్రముగా (అయినను మెచ్చుకొనువిధముగా) వర్ణించిన భాగమును ముద్రించిరి. అది భేదభావము కల్పించునది కాదాయని యెవ్వరును ప్రశ్నింపకపోయిరి. వావిలికొలను వారికి ఒంటిమిట్టపై యభిమాన ముండుటచే నేకదా అందఱు పోతన ఓరుగల్లు కవియే యని నొక్కిచెప్పినను "కాదంటే కాదు అతడు నా ఒంటిమిట్టవాడే" యని కట్టలు కట్టలుగా వ్రాసిరి.

ఇప్పుడంతరించిన 'జయంతి' యను పత్రికలో నిట్లు సంపాదకులు వ్రాసిరి. "తెలుగుభాష కృష్ణా, గుంటూరు, గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో మాట్లాడేది. అట్లాంటిది ఇతరభాషలతో కలిసినపుడే ప్రదేశాలల్లో ఈ మార్పు సంపద అంత సానుభూతి వుండదు. బరంపురము, హైదరాబాదు, చిత్తూరు ఇటువంటి ఇతరభాషా సంపర్కం కలిగినచోట్ల వాళ్లకి గ్రాంథిక భాష నిలబెట్టుకోటమే కష్టం" ఈవాక్యములవలన నాపత్రికకు తన ఉత్తరసర్కారు భాషయే నిజమైన తెలుగు భాషగను తక్కిన ప్రాంతముల తెలుగు భాష పైశాచతుల్యముగను గనబడినట్లు దోచకమానదు. కాని ఆజయంతిపత్రిక నెవ్వరును మీరు హైదరాబాదు భాషను వెక్కిరించుచున్నారు గాన మీరు నిజామాంధ్రులు ఉత్తరసర్కారాంధ్రులు అను భేదభావమును ప్రచారము చేయుచున్నారని యాక్షేపించిన పాపమున బోలేదు.

శ్రీ శేషాద్రిరమణకవులు "నిజాంరాష్ట్రకవులు" అను నొక పెద్దవ్యాసమును వ్రాసి పూర్వకవుల పట్టీనే తయారుచేసిరి. వారిపై యేనిందారోపణచేయరేలకో! పదుమండ్రు కవులపట్టీలను వ్రాసి యాకవుల ప్రశంసించినవారు కలరు. వారిదికూడ తప్పగునా?

ఒకవేళ మేము బ్రిటిషిండియాలో కవులు పూజ్యమనియో లేక తెలివిగలిగిన కవిగాని మేధగలిగినపండితుడుగాని అక్కడలేడు అనియో లేక యేవిధమైననిందారూపకమగు వాక్యములనో పలికిన మమ్మాక్షేపించుట కడుంగడు సమంజసమైయుండెడిది. మేము బ్రిటిషు ఆంధ్రుల నెన్నడును నిరసింపము. వారిపై మాకు ప్రేమమెండు. మొత్తమాంధ్రజాతిపై యితరజాతివా రెవ్వడేని నిందారూపకముగా పలికిన మాకలము ఖడ్గమై పనిచేయుటలో వెనదీయదు.

ఇంతదూరము మా మిత్రులగు వెంకటరమణయ్యగారికి తెలుపుట యేమన మేము ద్వేషబుద్ధితో నీ కార్యమునకు దిగలేదు. నిజామురాష్ట్రముకవులకు పత్రికాధారము బ్రిటిషుఇండియాలో నున్నట్లు లేనందున ననేకులు మారుమూలలందు తమ కీర్తిని నడచికొనియున్నారు. అట్టివారి కవితాస్రవంతిని బయటికి ప్రాంగజేసి నిజామురాష్ట్రాంధ్రులయొక్క వాడిపోవుచున్న ప్రతిభాలతకు నూతన జీవకళ నాపాదించుటయే మాముఖ్యోద్దేశము. స్వకీయాభిమానమును పరకీయద్వేషముగా నిర్వచించుట అన్యాయము. ఈ సమాధానమును మాపాఠకులు గమనించి మాకు బ్రిటిషాంధ్రులపై భేదముగాని, ద్వేషముగాని, దురభిప్రాయముగాని లేదని తెలిసికొందురుగాక.

మన దేశపుపోలీసులు గమనింపదగినది.

శ్రీరాజా బహద్దరు వెంకట రామారెడ్డిగారు కొత్వాలు అధికారపదవిని, ఆ పదవికి క్రొత్తగా నియుక్తులగు నవాబ్ రహమత్ యార్ జంగ్ గారికి అప్పగించు సందర్భమున, కర్నల్ ట్రెంచిగారి ఉపన్యాసానంతరము ఒసగిన ఉపన్యాసములో పోలీసులకు జేసిన హితోపదేశము నేడు మన దేశపుపోలీసు ఉద్యోగులందరును శిరసావహించదగినది. వారి సందేశమంతయు ఒక్కవాక్యములోనున్నది. "పోలీసుశాఖకు ప్రజలసేవయే పరమధర్మము" అనివారుచెప్పిరి. నేడు మన దేశములో పోలీసుఉద్యోగులయందు తఱచుగా అట్టి బుద్ధిగానరాదు. ఉన్నచో తప్పక అది ప్రజానురాగమును, ప్రజల గౌరవమును వారివైపు ఎక్కువగా ఆకర్షించియుండవలెను. మనరాజ్యమందు పోలీసులన్న జనులకు భయముమాత్రము గలదు. రాజా బహదర్ వెంకటరామారెడ్డిగారు కొత్వాలుగానున్నపుడు వారుబడసిన విజయమునకు ముఖ్యకారణము ప్రజలకు వారియందుగల విశ్వాసమేయని మాయభిప్రాయము. పోలీసుశాఖ ప్రజలపై అధికారము చెలాయించి వారిని బాధించుటకేగాక, వారి క్షేమమునకు అశాంతివలన భంగముకలుగకుండ కాపాడుటకే ఏర్పడినది అనుబుద్ధి ఆశాఖయందలి ఉద్యోగుల హృదయములను సంశుద్ధిచేసిన పిమ్మట రాజ్యములో నెంతు శాంతికిని, వట్టి అధికార ప్రదర్శనముచే గలుగు శాంతికినిగల భేదము అపారము. ఒకటి ఉద్యానము, ఇంకొకటి ఎడారి. ఈరెంటిలో నేది కోరుకొనెదరు అని అడిగినపుడు రెండుఅభిప్రాయములకు అవకాశము ఉండునా! ఉండదనియే మాతలంపు. "నేను చాలతక్కువశిక్షించు వాడను" అనుమాటలో అర్థము గంభీరము.

ఏరాష్ట్రమందుగాని పోలీసులు రాష్ట్రసంరక్షణ విధిని సంతృప్తికరముగ నెరవేర్చుటకు వారియందు తమరాజ్యము, తమప్రజలను అభిమానము ఇందుచేయు ముఖ్యము. అట్లు అనుకొను పోలీసుఉద్యోగిమాత్రమే నిజమగు రాష్ట్ర సంరక్షణ చేయగలడు. అనగా "నాదేశపు మృత్తికనువీడి వేరుగా జాలనోల్లను" అనుభావము ప్రతి పోలీసుఉద్యోగికిని తానుసేవచేయు రాష్ట్రము విషయములో ఉండవలయును.

సంస్థానాధిపతులపై గాంధిమహాత్ముని ఆశ

సంస్థానవిషయములలో జోక్యము నష్టకరము

కేల్కారుగారికి మహాత్ముని జవాబు

జరిగిన జూను నెలలో మహాత్ముడు హరిజననిధి కొరకు సంచార సందర్భమున పూనాకుపోయినపుడు అక్కడ అఖిల భారత సంస్థానప్రజామహాసభయొక్క అధ్యక్షుడగు మిస్టర్ ఎన్ సి కేల్కారుగారు సంస్థానప్రజల విషయమై కాంగ్రెసు ప్రస్తుతము అవలంబించుచున్న ఔదాసీన్య పద్ధతినిగూర్చి మాటలాడుచు జమాఖర్చు కొని యుండిరి. నాగపూరులో మద్రాసు కాంగ్రెసు సంస్థానముల విషయమున గావించిన తీర్మానమును పేర్కొనిరి. సంస్థానప్రజల క్షేమమునకును ప్రభువుయొక్క క్షేమమునకును సంస్థానాధిపతులు తమతమ సంస్థానములలో త్వరలో ప్రజాప్రతినిధి సంస్థలను, బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించవలయునని కాంగ్రెసువారి అభిప్రాయమని ఆ తీర్మానమున కలదు. సంస్థానములలో పరిపాలనలు బ్రిటిషుయిండియా పరిపాలనవరకైన వచ్చుటకు కాంగ్రెసువారు గట్టిప్రయత్నములను చేయవలసినకాలము వచ్చినదని కేల్కారుగారు విన్నవించిరి.

ఇటీవల కాంగ్రెసువర్కింగుకమిటీ బొంబాయి సమావేశములో శ్వేతపత్రమునుగూర్చి చేసిన తీర్మానములో ఆ పత్రము సూచించు ఏర్పాటులు సంస్థాన ప్రజలకు తృప్తి యిచ్చునవి కావు కాబట్టి కాంగ్రెసు యిష్టముకాదు, అని ప్రత్యేకముగా స్పష్టముగా చెప్పబడవలెనని ను ఫెడరేషను ఏర్పడినప్పుడు ఆ ఫెడరల్ శాసనసభకు సంస్థానములనుండి పోవు ప్రతినిధులు ప్రజలచే ఎన్నుకొనబడవలయును, సంస్థానప్రజల ప్రాథమిక హక్కులకు బాధకల్గుచో ఫెడరల్ న్యాయస్థానము ద్వారా ఆ హక్కులను సంరక్షించుకొను అధికారము ప్రజలకు ఉండునట్లును నూతన రాజ్యాంగమునందు ఏర్పాటు ఉండవలయునని మున్నగు విధముగ మరికొన్ని సంస్థానప్రజల కోరికలను కేల్కారుగారు మహాత్మునికి నివేదించిరి. తక్కిన కోరికలలో ముఖ్యమైనది ఒకటి ఏమనగా, నూతన రాజ్యాంగమును నిర్మించుటకై పాట్నాలో కాంగ్రెసువర్కింగుకమిటీ తీర్మానానుసారము ఏర్పడు కాన్స్టిట్యుయెంటుఅసెంబ్లీలో బ్రిటిషుయిండియా ప్రజా ప్రతినిధులతో సమానముగా సంస్థానప్రజలుకూడ చేరుటకు అవకాశము ఉండవలయుననునది.

ఈ విషయముల కన్నిటికి జవాబునిచ్చుటకు మహాత్ముడు కేల్కారుగారికి వ్రాసిన లేఖ క్రింద ప్రకటింపబడుచున్నది.

ప్రియమిత్రులగు కేల్కారుగారికి:—

మీరు మొన్న జూనునెల ౨౨ వ తేదినాడు వ్రాసినజాబుకు జవాబిచ్చుట ఆలస్యమైనందుకు సాధారణముగా నాకుండు తీరుబాటు లోపమే కారణము. మీరు అడిగిన ప్రశ్నలకు అన్నింటికి ప్రత్యేకముగా సూటిగా జవాబిచ్చుటకు బదులు, నేను భారతసంస్థానములనుగూర్చి నామతమేమో స్పష్టము చేసెదను.

కాంగ్రెసు ఇంతవరకును సంస్థానవిషయములలో జోక్యము పుచ్చుకొనలేదు. ఈపద్ధతి వివేకమార్గమే; అందు పొరపాటులేదు.

బ్రిటిషు ఖానూను ననుసరించి సంస్థానములు స్వతంత్రరాజ్యములు. ఇండియాలో బ్రిటిషు భాగము అనబడు ప్రాంతమునకు ఆస్ట్రియాస్థానము, సిలోనులవంటి రాజ్యముల పరిపాలనాపద్ధతినిమార్చుటకు ఎంత అధికారముకలదో సంస్థానములలో పరిపాలనాపద్ధతిని మార్చుటకు అంతకంటె ఎక్కువ అధికారములేదు.

ఇట్లుండగ దీనికి వ్యతిరిక్తముగానే యుండిన బాగుండునని నాకోరిక. అయినను ఈవిషయములో నాకు సామర్థ్యములేదని నేను ఒప్పుకొనక తప్పదు. సత్యాహింసా సిద్ధాంతములను హద్దులలో నియమింపబడి ఒక్కదేశమని వ్యవహరింపబడు ఇండియా దేశములో సంస్థానములు ఒకభాగమని మీరు అందులో చేరినవనియు—ఈమాట తథ్యమే,అందుకు సందేహములేదు. అయితే అంతమాత్రాన మనమిప్పుడు పరిస్థితులమధ్య ఉన్నామో ఆ పరిస్థితులు మారవు. పోర్చుగీసువారి యిండియాయు, ఫ్రెంచివారి యిండియా—ఇవియు ఇండియా అనబడు దేశములోని భాగములే. కాని ఆభాగముల లో పరిస్థితుల నడకలను నిర్ణయించుటకు మాకు అధికారములేదు.

మేము సంస్థానములనుండి కాంగ్రెసు సభ్యులను చేర్చుకొందుము. వారినుండి ఎంతో సహాయమును మేము పొందుదుము. మరి సంస్థాన విషయములలో జోక్యము పుచ్చుకొనకుండుటకు పైవిషయములు మాకునన్నట్టు పట్టకుండుటగాని ఉపేక్షకొనిన కారణములు కావు. మానిస్సహాయతయు కారణముకాదు.

సంస్థాన విషయములలో జోక్యము కల్పించుకొనుటకు చేయబడు ఏప్రయత్నముగాని ఆ సంస్థాన ప్రజల క్షేమమునకు నాశకరమే యగునని నానమ్మకము.

అయితే ఒకపద్ధతిని అవలంబింపవలసినదని సంస్థానములను కోరుటకు మాకు అటంకమేదియు లేదు.

మేము బ్రిటిషు యిండియాలో నేదిసాధించినను అదియంతయు సంస్థానములలోగూడ మార్పు కలిగించును.

సంస్థానాధిపతులుతమసంస్థానములయొక్క ఆదాయములో తమ సొంతఖర్చులకు కొద్దిగా ఒకభాగమును నిర్ణయించుకొని తీసికొనుచు తక్కిన దాని విషయములో తమప్రజలకు స్వాతంత్ర్యము నీయవలసినదని నేనువారిని కోరుచున్నాను. సంస్థానప్రభువులు తమజనులు నిజముగా పితృతుల్యులుగా నడుచుటకు గర్వించెదరను నావిశ్వాసము యిప్పటికిని నశింపలేదు. వారి గౌరవమును పడగొట్టుటకు నేను యత్నించను. వ్యక్తులవిషయమునగాని, సంఘముల విషయమునగాని హృదయపరివర్తనమే మంచిమార్గమని నానమ్మకము.

కాంగ్రెసు ఇంతవరకును సంస్థాన విషయములలో జోక్యము పుచ్చుకొనలేదు. ఈపద్ధతి వివేకమార్గమే; ఇందు పొరపాటులేదు.

విన్నపముమాత్రమే, వారామాటను వినినను పెడచెవినిబెట్టినను కాంగ్రెసు ఫెడరేషనులో చేరునని నానికి అర్థముకాదు. కాంగ్రెసు ఫెడరేషనులో చేరనీయకుండ నిర్బంధించుటకు నాకు అధికారములేదు. అది సంస్థానాధిపతుల అభిప్రాయమేగాక అనేక యితరపరిస్థితులపై ఆధారపడీయుండవలసియుండును. ఫెడరేషను ఎప్పటికైనను వచ్చుచో అది ఒకరొకరి అంగీకారముపైననే ఆధారపడీయుండును.

నేను నీవడిగిన ప్రశ్నల కన్నిటికిని జవాబిచ్చితినని తలచుచున్నాను. ఇచ్చియుండనిచో మరలనాకు వ్రాయవలసినది నాకు విరామము బొత్తిగా లేనప్పుడు నేను దీనిని వ్రాసినాను.—మీ విశ్వాసపాత్రుడు, యం. కె. గాంధి.

మైసూరుసంస్థానములో హిందువులపై నిర్బంధములు

మైసూరు దివానుగారు తమరాజ్యమునందు మహమ్మదీయులు తమభూములను హిందువులకు అమ్మటగాని, తనఖా యిచ్చుటగాని, తీసికొనుచ్చుటగాని పోకూడదని ఉత్తరువుగావించిరి దీనినిబట్టి హిందువులు డబ్బున్నను అసంస్థానమున యింకనుగాని, భూములుగాని కొన వీలు లేదు.

భావనగర్ సంస్థానము

ఫెడరేషన్‌లో చేరుటకు షరతులు

ప్రభాశంకరు పట్టణిగారు జూలై ౫ వ తేదినాటి రాత్రి బయలుదేరి సిమ్లాకెళ్లిరి. భావనగరు ఫెడరేషనుగూర్చి కేంద్ర ప్రభుత్వముతో సంప్రదింపనని తెలియుచున్నది. భావనగరు క్రిందటి కేంద్రమందలి మంత్రి అంగము లేకుండ బ్రిటిషు ప్రభుత్వముతో సమానస్థాయి విషయము సంస్థానమునకు సర్వహక్కులుండునట్టుల యేర్పాటు చేసినచో ఫెడరేషనులో చేరుటకు భావనగరు సంస్థానము సమ్మతించునని తెలియుచున్నది.

బరోడా

బరోడా సంస్థానములో మునిసిపాలిటీలు తమ ఖర్చులకు చాలినంత ద్రవ్యము లేదని మొరపెట్టుకొనగా సంస్థానప్రభుత్వమువారు ఖరీ పట్టీద్వారా సమకూర్చుకొన వలెనని జవాబిచ్చినారట. ఇప్పుడు ప్రజలలో కొందరు సంవత్సరమునకు ఆదాయముగలవారిలోను, దరిద్రులలోను కలవరమేర్పడినది. బరోడా ప్రభుత్వమువారు త్వరలో భూసముద్ర తీరమువద్ద సైనిక స్థావరమునకు కావలసిన ద్రవ్యము మంజూరుచేసినారు.

గోలకొండ కవుల సంచిక

దీపావళీ పుష్పము

మా ఘన వ నిజాం ప్రభువరేణ్యుల పాలనలోని ఆంధ్రప్రాంతము పూర్వకాలమునుండియు ఆంధ్రభాషామతల్లి విహారరంగస్థలమై యొప్పారుచున్నది. బమ్మెరపోతన విద్యానాథుడు, సోమనాథుడు మొదలగు కవిసింహులు ఈ ప్రాంతమునందే వాఙ్మయక్షేత్రమునందు కృషిసల్పి అజరామరకీర్తిఫలమును గడించిన మహనీయులు. ఇప్పటికిని సంస్కృతాంధ్రములందు విశేషపాండిత్యప్రభావసంపన్నులై, దివ్యప్రబంధరచనాధురంధరులై వెలసిన మహనీయులు ఈ ప్రాంతమునందు తండోపతండములుగ గలరు. కాని, వీరంతరును పల్లెటూళ్లనివాసులు. పత్రికాప్రచారమేలేని మారుమూలలనున్న వీరు తమ అభిరుచులననుసరించియు, తమకానందము నభిలషించియు వాఙ్మయ కృషిసల్పుచుండుటయేగాని, ఆధునిక పద్ధతి ననుసరించి ప్రచారము చేసికొనుటయు, చేయించుకొనుటయు నెఱుగరు. అందుచేత „నిజాంరాష్ట్రమునందు ఆంధ్రకవులే పూజ్యము” పండితులు లేరు అని పలువురు భ్రమప్రమాదములకు లోనగుటలో నాశ్చర్యమేమిగలదు! (ఇచ్చట ఆంధ్రకవులు పూజ్యమను నభిప్రాయము నిటీవల నొకవిద్యాధికుడు కడుసాహసముతో ప్రకటించెను. చూ: గోలకొండభావ సంవత్సరాదిసంచిక పుట ౨౬.)

గోలకొండపత్రిక ఆంధ్రులవిజ్ఞానమునకై కృషిసలుపుచుండుట మా పత్రికాసోదరులకు విదితమైనవిషయము. మా యాశయములందు వివిధోద్యమములను దోహదమొనర్చుటయే మా యాశయము. కావున నివ్వరుగప్పిన నిప్పువలెనున్న ఇచ్చటి యాంధ్రకవుల ప్రజ్ఞాపాండితీ విభవములను ప్రచారము చేయుటయు, బయటివారికీవిషయమునగల భ్రమను నివారించుటయు, పరమకర్తవ్యముగా భావించి „గోలకొండ కవుల సంచిక” యను నామకరణముతో పుస్తకరూపమున ప్రత్యేక సంపుటము వెలువరచుటకు నిశ్చయించుకొన్నాము. ఇది గోలకొండపత్రిక „దీపావళిపుష్పము” గా ప్రకటితముగాఁగలదు. నిజామురాష్ట్రములోని ఆంధ్రులగు సంస్కృతాంధ్రపండితుల కవితావిలాసము లిందు ప్రకటింపబడును.

ఈ విషయమునందు ఈ క్రిందివిషయములను గమనింపవలెను —

౧ కవి నిస్సంశయముగా నిజాంరాష్ట్రనివాసియై యుండవలయును.

౨. సంచికలో పద్యములు మాత్రమే ప్రకటింపబడును.

౩ ప్రతికవియు సంస్కృతమునందైనను, ఆంధ్రమునందైనను లేక రెంటియందైనను రచన గావింపవచ్చును.

౪ విషయము వర్ణనాంశమైనచో ౫౦ పద్యములలోను, కథాంశమైనచో ౧౦౦ చరణములలో నుండవలయును.

౫ కవి రచించిన ముద్రితాముద్రిత గ్రంథముల పట్టీ నియ్యవలయును. ముద్రితగ్రంథముల ప్రతి కార్యాలయమునకు పంపిన స్వీకృతి ప్రకటింపబడును.

౬ పద్యముల నిప్పటినుండియే పంపుచుండవలెను. శ్రావణ మాసానంతరము వచ్చినపద్యములను ప్రకటింపజాలము.

౭. భావకవితగూడ గైకొనబడును.

౮. ౧౩౦౦ ఫసలి నుండి యుండు కవులను ఆధునికులనుగా నిర్ణయించినారము. కావున నెవ్వరేని ౧౩౦౦ ఫసలీ తర్వాత గతించినయెడల నాకవి బంధుమిత్రులు లిఖితదురచించియుండిన పద్యములను పంపగలరు.

ఈ విషయమునుగూర్చి కవులందరకును ప్రత్యేకాహ్వానములు పంపుటకు మా ఆపరిచిత కొంత ఆటంకముగా నుండగలదు. కావున పత్రికాపాఠకులు మా యీ ప్రయత్నమును తమ మిత్రులగు కవులకు తెలిపి వారిని ప్రోత్సహింపవలయునని వారిని గోరుచున్నాము. నిజాంరాష్ట్రాంధ్రకవుల తరుణమునకైనాని, ఈ ఉత్సాహముతోతోడ్పడి మా ప్రయత్నమును ఫలప్రదము గావింపవలయుని ప్రార్థించుచున్నాము.

నిజాంరాష్ట్రకవులు తమ వృత్తాంతమును వ్రాయుట చాలముఖ్యము. ఆయినను అనేకులు వ్రాయనందున దయచేసి తమ పద్యములవెంట నీ క్రింది ఫారమును పూర్తిచేసి పంపగలరు.

౧ పేరు

౨. జననము   వయస్సు

౩ నివాసము

౪. వీరువాలు—తన్ను వ్రాయ

౫ కవి ముద్రిత గ్రంథములు

౬ అముద్రిత గ్రంథములు

౭ వంశ వృత్తాంతము [తమ పూర్వులలో కవులుండిన వారి విషయము]

కపుర్తలా పరిస్థితులు

సంస్థానప్రజ ఆదాయ వ్యయపట్టికను, సంస్థానమునందలి ప్రస్తుత స్థితిగతులను విచారించుటకు త్వరలో ప్రజాప్రతినిధుల సమావేశము జరుగవలెనని సర్కారువారిని కోరుటకు కపూర్తలా రిఁద ... కొన్ని దిగ్భ్రాంతి వర్గము వారు ... ప్రజాప్రతినిధుల ... జరిగియుండెనని వారనుచున్నారు. ప్రస్తుతము స్టేట్ కౌన్సిలులో ప్రభుత్వోద్యోగులు మాత్రమే యుండుటవలన సంస్థానమునకు ఉపయుక్తమైన కమిటీ వారు తీర్మానించిరి. ఏకనక స్టేట్ కౌన్సిలు ప్రజల వివిధ సాంఘిక వ్యక్తులుగా ఏర్పడియున్నారు. సకౌన్సిలునకు బదులు అనధికారులపత్యులు ... కలుగు యేర్పాటుచేయవలెనని కోరుచున్నారు. ఇతర సంస్థానముల వారి సుకోమలమైన బహుమానములు ... సంస్థాన ప్రజల అభివృద్ధికై ... వారు కోరుచున్నారు. ఒకమతమువారికే అనుకూలముగా గుండోలనమేయు సంస్థానోద్యోగులను దండింపవలెనని కూడా వారు కోరదలచిరి.

కపుర్తలా సంస్థానమునందలి హిందువులు మహమ్మదీయ సిక్కు జమీందారు ప్రముఖులు ఈ క్రింది ప్రకటనము గావించుచున్నారు.—

సంస్థానమునందలి ప్రస్తుత సాంఘిక వైషమ్యము పట్టణప్రాంతములలోనే యున్నదిగాని గ్రామసీమలయందు వ్యాపించియుండలేదు. ఈ వైషమ్యమును మేము హేయముగా తలచుచున్నాము. పత్రికలలో సంస్థానవిషయమై ప్రచురింపబడుచున్న అసత్యవార్తలను మేము తీవ్రముగా ఖండించుచున్నాము. మహారాజునందును, ప్రధానమంత్రియందును సంస్థానపరిస్థితులయందును జమీందారులకు విశ్వాసము కలదు. ముఖ్యముగా సర్ అబ్దుల్ హమీద్ గారియందు జమీందార్లకు విశ్వాసము కలదు. ఆయన మంచి అనుభవము కలవాడు, ప్రతిభావంతుడు.

కపుర్తలాభగ్వార్, సుల్తాన్పూర్, ప్రతినిధులగు వీరు గురు హిందువులు క్రొత్తగా పోలీసు ఇన్స్పెక్టరు జనరలుగా యున్న ఖాన్ బహదూర్ గారిని కలిసికొని సుల్తాన్పూర్ కొట్లాటను గురించియు సంస్థానమందు శాంతినెలకొల్పవలసిన యావశ్యకతను గురించియు గంటలసేపు మాట్లాడిరి.

కపుర్తలా సంస్థానప్రజాసేవకులు లిబరల్ లీగువారు ... తేదీ సమావేశమై సంఘములు పరస్పర మైత్రీభావముతో మెలగుమార్గములను యోచించిరి.

తిరువాన్కూరులో ఆయుర్వేద విజయము

జాతీయసాధు శ్రీ ... తిరువనంతపురమునకు మూడుమైళ్ల దూరమున నున్న ... ఏకరములభూమిని ఓషధివనమునకై ... సంకల్పించిరి ... ప్రధానకార్యదర్శి ఆయుర్వేద శాఖాధ్యక్షులు ... దీనిని వధికరించిరి. దీనికిసమీపమున ... రుగలను దీనిలో మొక్కలను పెంచవలెనని సంకల్పించిరి. ఆయుర్వేదవిద్యార్థులకు, ఆయుర్వేద ... సంస్థానమునందలి వివిధ ... లకు ఓషధుల నిక్కడనుండియే సప్లయి చేయవచ్చును.

ఆయుర్వేద వైద్యమువట్ల అభిమానము గలవారికిది శుభవార్త. ఆయుర్వేదశాఖ రిపోర్టు ప్రకారము చికిత్సకువచ్చిన 1,78,463 మందరోగులలో 1,70,9౬౮ మందికి నెలలోపుగానే రోగము కుదిరినదనియు తక్కినవారికి మూడునెలల లోగా కుదిరినదనియు తెలియుచున్నది.

నిజాం రాష్ట్రములో నీటిసౌకర్యములు

[ఒకరు]

నేటికి సుమారు పదిపండ్రెండు సంవత్సరములనుండి నిజాం రాష్ట్రములో జలమునకై బడిన అష్టకష్టములు విశాంధ్రము తెలిసికొనియే యున్నది. దురదృష్టవశమున సుమారు పది సంవత్సరముల వరకు వర్షములు లేకపోవుటయున ప్రజలు పడరాని పాట్లు పడిరని ఆశేషమైన [illegible] ఎంతయో [illegible] కొంచెములుగా పెరుగుచున్నవి. కరవులనుభవించి కష్టములను సహించుటకు గలుగునంతే శక్తిలేదనియే సహించుట ఉత్తమము. ఒకవైపు రాష్ట్రములు కరువుచే పీడబడుచుండిరి రెండవవైపు తినుటకు అన్నములేకుండ పశువులకు నీడలేకుండెను. వీరలు తమసంతానమును ఈ [illegible] బాలుచేయుటకు బహులు ధనవంతులను ఆశ్రయించి [illegible] నీటిసౌకర్యములు లేవి యిబ్బంది యొక్కటి [illegible].

తదనంతరము వరల ఆటీకష్టము యింతవరకుఁ గలుగ కుండ నిజాంరాష్ట్రీయుల అదృష్టమే యనవలయును. [illegible] నీటిసౌకర్యముతో నేటివరకున్నవి. అప్పటి [illegible] ఉండి మరల రవ్వంతయైనను వారిక్కులుగలేదు.

నిజాంరాష్ట్రముయొక్క భూగోళపరిస్థితులు అత్యంత సంతృప్తికరమైనవి. వర్షాకాలమునందు ఇచ్చటినదులు తమ ప్రవాహమును జాబుచు, పరిపూర్ణ ప్రవాహములతోనుండును. [illegible] కాలము వచ్చునరకు నదులయందు నీటిబొట్టుయైనను గానుట దుర్లభము. ఆటీపరిస్థితిలో వేసవికాలములో నీటికై పలు పడుయిక్కట్టులన్నియు పాఠకులే యూహింపవచ్చు. ఇట్లనుటచే నిజాంరాష్ట్రములో నీటిసౌకర్యములు లేవని [illegible] కాదు.

కాని యున్న నీటిసౌకర్యములను ప్రశంసింపుదము. [illegible] అత్యంత [illegible] మహానీయులు [illegible] కాస్తోకూస్తో నీటిసౌకర్యములు కలిగి ప్రజలసౌఖ్యమునకు క్షేమమునకు గారకులైనారు. వీరిసంస్థల ఉద్యోగములే ఉద్యమములు.

ప్రతిగ్రామమునందు కొన్ని బావులు గ్రామమునకు సంబంధించిన ఒకటి రెండు చెరువులు ఉండును. ఆటీబావులు కొన్ని గ్రామములందు చాల తక్కువగానే యున్నవి కొన్ని గ్రామములందు చెరువులు లేనేలేవు. అందుచేత యిటీతటాకములు తెనుగుప్రాంతమునందే యున్నవని చెప్పవచ్చు. మహారాష్ట్రప్రాంతములో మంచికైనను చూచిన చెరువులు కానరావు. ఇక తెనుగుప్రాంతమునందున్న తటాకములైనను అనగా పాకాల, లక్నవరం, రామప్పతటాకములు సుప్రసిద్ధ ఆంధ్రరాజుల కాలమునాటి వనిశాసనములు పరిస్థితులేబోధించుచున్నవి.

మనము వెలిగించినది ఏమియులేదు. ఒకటి రెండు చెరువులు కట్టబడినవనిన అవియును నగరముచెంతనే. గండిపేటనంటి ఒక తటాకమైనను మహారాష్ట్రప్రాంతములోనుండిన మహారాష్ట్రీయుల యాదృచ్ఛమున కిట్టి మేరయని యూహింపదగును? వేసవికాలము సమీపింప మహారాష్ట్రప్రాంతమునందు నీటికై కలుగుబాధలు చూడుడు. ధనవంతుల గృహములలో మాత్రము బావులుండును. వీరలు నీటి సౌకర్యము లేక తపించుచుందురు. నీటిసౌకర్యములున్న ఒక పౌరం [illegible].

వర్షాకాలమున మాత్రము పల్లెటూరి ప్రజలు చింతనుండు కాలువలనుండియో, వాగులనుండియో నీరు తెచ్చుకొనుటను చేయుదురు. కాని గ్రామవాసులు తమతమ పశువులను, తటాకములలోనే కడుగుచుందురు. స్నానములు తటాకములలోనే. మలమూత్రాదులు చెరువులలోనే, బట్టలుతుకుట అందే [illegible]. త్రాగుటకు నీరు ఆటీచెరువులనుండియే! ఇక మలేరియా జ్వరములకు తక్కువేమి? వాయుపుండ్లకేమి కొదువ? [illegible], కొన్ని ప్రాంతములందు జనులు ఉప్పునీరును త్రాగుచున్నారని ఆలకించి యున్నాను. హరిజనులు నీటిసౌకర్యములు అస్సలేలేవు వారి గ్రామములే యూరికి దూరము. వారిస్వంత బావి లొకటిరెండు యుండిన పూర్వజన్మమునో ఏనాటిమెయొక్క సుకృతఫలమని భావింపవలయును. ఆటీబావులుండినను, స్త్రీలుపిల్లలు నీటికైపోయి, అందుపడుట తటస్థించుచున్నది; మృత్యుదేవతను దర్శించుట సంభవించుచున్నది.

ఇంతకొంత మాత్రపు ప్రబీహింప, నాందేడుజిల్లా [illegible] ప్రవిపించెదను. [illegible] ఆంధ్రరాజుల కాలమునాటి రెండుమూడు గొప్పతటాకములు కలవు. అవి గ్రామమునకు విహారసరస్సులై [illegible] కాలుచుండునున్నవి. వానిలో యొక కుంట యున్నది. [illegible] రెండి. వేరు దానిచరిత్రము [illegible] ఎండాకాలములో [illegible] గ్రామముల పాలి [illegible]

పాఠకమహాశయులు [illegible] కళ్లకు [illegible]. మారో [illegible] నీటికొట్టములోనే. అచ్చటికి స్త్రీలు, పిల్లలు పెద్దలు, బీదలు, ధనికులందరును వచ్చెదరు. ఒకనాడు ఒక వైష్ణవ బ్రాహ్మణుడు నీటికై వచ్చి తన కలశమును నింపుచున్నాడు. ఇంతలో కొంచెము ఆచార్యుల గారు త్రొక్కిరి [illegible] రెండింది అంతమహాపాపదీయసోదరుఁడొకఁడు అదుటెంచినాఁడు బలాత్కారముచేసి [illegible] తనకుండను నీటికొట్టము క్రిందబెట్టినాడు. కలహము ప్రారంభమైనది ఉభయులు తమతమ శక్తిసామర్థ్యముల చూపించినారు. ఒకరినొకరు వేలినారు. మాటలేక ఒక ఇంగ్లీషు ప్రొఫెసరు వచ్చి రాని పారశీకభాషతో కలహము చెప్పెదని. సంఘీభావము బలమని, రాష్ట్రములో నుండు సుప్రసిద్ధ ఉభయ మతములలో విద్వేషముయాడగదని, పల్నాడువారిలో తొల్లిధర్మములు బోధించినటుల ఒక చిన్న లెక్చరుకొట్టినాడు. ఉపన్యాస ధోరణి వారికేమి బోధపడునని? [illegible] గ్రహించడివారలు సరియైన నీటిసౌకర్యములు, నీటిగొట్టములు, లేకపోవుట వలనే కదా ఉభయులకలహము, అందలి పర్యవసానములు

ఐతే నిజాంరాష్ట్రములు నిరు పేదలకదా! [illegible] యొనఁడులేక, కట్టుకొనుటకు సరియైనబట్టలేక, ఉండుటకు సరియైన ఇండ్లులేక బాధపడుచుండ నీటిసౌకర్యములు సమకూర్పబడినతర్వాత పన్నులు కట్టగలరా! అను ప్రశ్న ఉద్భవింపవచ్చును. కాని Where ther is a will there is a way అని ప్రకృతిశాస్త్రము బోధించుచున్నది. కావున కొన్నివేలు దలపెట్టి [illegible] ఇట్టుచునేతే ప్రతిచిన్న గ్రామమునందు నీటిగొట్టములు పెట్టవలయునని భావము కాదు సాధారణముగా పెద్దగ్రామములందు [కసబాలయందు] నీటి గొట్టములుండుట అత్యవసరము. ఇటీకష్టము లన్నిటితో లంగించుటకై మ.ఘ.వ. నిజాంప్రభుత్వము స్వల్పకాలములోనే నీటిగొట్టముల ద్వార నీటిసౌకర్యములు నేర్పరచుచున్నదని వినుచున్నాము కాని యిట్టి నీటిసౌకర్యములు విఖ్యాతనగరములకే కాక సాధారణమైన గ్రామములకు [కసబాలకు]కూడ ఇవ్వ కూర్పుప్రయత్నించుటవసరము

ఆత్మపరీక్ష

(పి. ఎస్. రామచంద్రరావు, కారేపల్లి)

ప్రజాహిత మువ్యమాలిమాతలు, కార్యకర్తలు తఱచుగ నాత్మపరీక్ష గావించుకొనుచు లోపములను సవరించుకొననిచో వారికిగాని, వారు మేల్జేయుదలచు ప్రజాసామాన్యమునకుగాని నెట్టిలాభము నుండఁజాలదు. ఒక్కొకప్పుడు ద్వమత్వముచించి కొన్ని యవగుణములకు ప్రోత్సాహము గూడ వచ్చుటవలన గలుగుచున్నది.

సకల చరాచర సృష్టియందు నొక్క మనుజునకే బుద్ధి యనుగ్రహింపబడినది. బుద్ధి, యన తెలిసికొనుట కొరకైక మనుజునకు, యుక్తాయుక్త విచేచనయును కర్తవ్య విచారణయును, కర్తవ్య పాలనమును ఇతరసృష్టికి భిన్నముగు మానవుని విశేషధర్మములు అందువలన బ్రతిమానవుడును భగవత్ప్రసాదితమగు తన యమూల్యజీవితమును వ్యర్థపుచ్చక, "నా జీవితోద్దేశ్యమేమి! నేనెట్లునడచుకొనిన నాజీవితము సఫలమగును" యని ప్రశ్నించుకొని భగవత్స్వరూపమగు తన యంతరాత్మ యాదేశానుసారము నడతను సంస్కరించుకొని ప్రవర్తించిన పుడే తనధర్మము నెరవేర్చినవాడగును

మానవ జీవితోద్దేశ్యము లనుట త్రాగుట, సుందరవస్త్రముల ధరించుట విలాసములను, విషయభోగముల ననుభవించుటమాత్రమే గాదు. ఇవిసకలజంతుప్రపంచమునకును సామాన్యములగు దేహధర్మములు బుద్ధిమంతులమగు మనము నవియును, కర్తవ్యము నెఱిగి భగవదుద్దేశ్యముల ననుకూలముగ నడచుటయే గాక, ఇతరులు నట్లేచేయుటకు సాయపడవలెను. ఇదియే మన జీవితముయొక్క పరమావధి.

మనమనుదినము జూచుచుండెడి సృష్టియంతయును ద్వంద్వమయము పాపపుణ్యములు, సుఖదుఃఖములు, మంచిచెడ్డలు, వెలుగునీడలు మున్నగు పరస్పర విరుద్ధములగు గుణముల జంటలిందుకు నిదర్శనములు ఇందొక కొన్నిగుణములు మానవజాతి యభివృద్ధికి సాధనములై మనల పరమేశ్వరుని చెంతకొనిపోవుచుండ, మరికొన్ని పైశాచిక గుణములు మనల తద్విరుద్ధమార్గమున గొంపోవుచున్నవి భగవన్నిర్మితములగు ప్రత్యేకగుణములచే విశ్వప్రపంచమున నివిరుద్ధగుణముల స్పర్ధయును సంఘర్షణము జరుగుచునేయుండును. బాహ్యప్రకృతియందువలెనే, మనయంతఃప్రకృతియందు గూడ నెల్లప్పుడును ఈ పరస్పర విరుద్ధగుణములకు తీవ్రమగు పోరాటము సాగుచుండును. మనము సరకసు సాధనలవలనను పరమేశ్వరుని యాజ్ఞానుపాలనము వలనను, ఆసురికగుణములను క్రమముగ మాపింపజేసి వినికిబదులుగ శాంతి ప్రేమలను, ఔదార్య, త్యాగములను మానవజాతియందును ప్రతిష్ఠితము చేయగలిగినప్పుడును భగవంతుని యుద్దేశ్యమున్నట్లుగను, అతని ప్రేమ రాజ్యము విశ్వప్రపంచమున స్థాపించుటకు సాయముచేసిన వారము నగుదుము. అప్పుడే విశుద్ధగుణసమన్వితమగు మనభూమి స్వర్గ [illegible] మనమునకు అదర్శమును సాధించినవారము, గమ్యస్థానము జేరినవారము నగుదుము.

దృష్ట్యాదినుండియు నీయాదర్శమును సాధించుటకే దానవమానవ ప్రకృతుల సంఘర్షణము వివిధరంగములందు వివిధరూపములుగ ప్రదర్శింపబడినది. ప్రతియుగమునందును అవతార పురుషులు, ధార్మికులు, సంస్కర్తలు ఉద్భవించి మానవజాతినుద్బోధించి, బలహీనులను బయలుపెట్టి పాపములను నిర్మూలించి ధర్మసంస్థాపనము చేయుటయును, వెంటనే ప్రబోధకుల యుత్సాహమంతయు క్రమముగ తగ్గునే సాధారణ మానవస్వభావ సహజములగు దుర్గుణములు, బలహీనతలు పెరిగి యాతనుండి జాతి సభివృద్ధిమార్గమునుండి వెనుకకు మరలుచుండుటయు నేటివరకు జరుగుచున్న విషయము మనకెరిదితమే యై యున్నది

మన కౌర్యములు సారములు. అవిద్య, మౌఢ్యము, స్వార్థపరత్వము, [illegible] మున్నగు దుర్గుణములు మనమానవత్వమును నిర్మూలించి మనలను కేవలము పశుప్రాయులుగ జేసివైచినవి దేశమునంతటను దారిద్ర్యము, [illegible], అసంతృప్తి మున్నగు యవగుణములతో రాజ్యముచేయుచున్నవి మనస్వాభావికగుణమగు మానవప్రకృతి [illegible] మనజీవితముయొక్క గమ్యస్థానము నెఱుగలేకపోవుటయు. మనమంతరాత్మ మాదేశములను విని సత్యధర్మములను పాటించుటకుగాక, [illegible] అనిపించినది

[illegible] స్వార్థపరులు అనేకమంది మనకులో కలసియున్నది. మతసాంఘిక, [illegible] ప్రజ్వలించుచున్నది, మేధావుల [illegible] మన యంతరంగమునకై యున్నవి. మనలను [illegible] జేసికొనుటలేదు మనలో నిమిడియున్న, మహోన్నతకి తేజస్సంపన్న సంఘర్షణము ఒకసుడిగాలివలె చాలచిన్నది యున్నను, తనయందే బ్రహ్మాండమగు వృక్షరాజము నిముడ్చుకొని యున్నట్లు, ఈశ్వరాంశము మన ఆత్మతేజము సూక్ష్మమయ్యును, సూర్యుని తేజమువలె ప్రకాశింపగలదై యున్నది విస్మృతమగు నొకగమ్యస్థానము నేర్పరించుకొని, ఆ యాంతరిక తేజమునే యెల్లప్పుడును లక్ష్యముగ నుంచి జీవయాత్ర సాగించుచున్నయెడల నెట్టి యంతరాయములును మనల నెదిరింపజాలవనియు, నెట్టి బలహీనతలును మనలనంటజాలవనియు, జీవితగమ్యస్థానము వసింపలేమగ జేరగలుగుదుమనియు మనము నిస్సందేహముగ విశ్వసింపవచ్చును.

[illegible] బలాబలము [illegible] జనసంఖ్యపైనను, ఆయుధోపకరణములపైనను గాక, ఆజాతియొక్క శీలసంపదపైనను, సత్ప్రవర్తనపైనను నాధారపడియుండును శారీరక, మానసిక, ఆత్మికశక్తులు సంపూర్ణవికాసము జెందినజాతి అల్పసంఖ్యాకమయ్యును, సమస్తమానవప్రపంచమునకును దలమానికమవజేయగలదు మనమిందుకై విమర్శకదృష్టితో నాత్మపరీక్ష గావించుకొనినయెడల భారతజాతి యెట్టి శారీరక, మానసిక, ఆత్మికశక్తులను గోల్పోయినదో, అందువలన నెట్టి నైతికశీలసంపద హరించిపోయినదో క్రమముగ పతితమై నేటిపరిస్థితికి వచ్చినదో గ్రహింపగలుగుదుము విహారముగ నభ్యర్థించవలెనవియు, ఆయా శక్తుల సంపదల [illegible] కేవల నేనమ్మూ [illegible] సక్రమమైన మానవజాతికి పునరుజ్జీవము గల్పించవలెనని, మన సమస్తశక్తులను కేంద్రీకరించి, అకుంఠితదీక్షతో పాటుపడి దేశాభివృద్ధికి స్థాపన జేసినవారమగుదుము.

పలువురు ప్రత్యేకవ్యక్తుల కలయికయే సంఘమేర్పడుచున్నది. ప్రత్యేకవ్యక్తులు తమయందలి లోపములను గుర్తెరిగి శీలమును వర్ధిల్ల [illegible] యనుకొనిన తమ తల దానేజక్కనొనర్చును మనలో ప్రతి యొక్కరమును, "నాస్వభావమునందలి బలహీనతలేమి? నేనెట్లు సరిచేయుచుంటిని? నా ప్రవర్తనమువలన నా వ్యక్తిత్వమునందెట్టి మార్పులు జరుగుచున్నవి? జాతీయస్వభావమునందలి లోటులేమి?" యని ప్రశ్నించుకొనవలెను. ఒకవ్యక్తిగాని, జాతిగాని యభివృద్ధి గాంచవలెననినయెడల నిటీయాత్మ పరీక్ష చాల యవసరము. ఏమ్మటి నిత్యజీవితమునందలి ప్రతిచిన్న విషయమును విమర్శకదృష్టితో దీర్ఘముగను నాలోచించి యాచరించుచుండినయెడల క్రమముగ నదియే యభ్యాసమైపోవును. ఇట్టి యభ్యాసము కొన్నాళ్ళకు దినచర్యలోను మనశీలమునందలి యొక ముఖ్యాంగముగ పరిణమించును ఆ ప్పుడు మనము ఏమి పనిచేయుటయందును, సరకు దెలియకయే మన ప్రయత్నము లేకయే, సరళముగ సత్యపద్ధతి జరిగిపోవుచుండును.

భగవంతుడు శక్తిస్వరూపుడు. దివ్యమహిమాన్వితమగు జాతివిస్తృతియు శక్తిస్వరూపము, శరీరము, మనస్సు, మనమనకు భారతజాతి కెక్కువ శక్తినొసగు [illegible] వలయును. ఇట్టి యుపాసన బలహీ[illegible] మనల బలవంతులుగ నొనర్చును. [illegible] ఆత్మతేజమును పెంపొందకే [illegible] హైదరాబాదు [illegible] సంతృప్తిసారము గావిం[illegible] [illegible] ఇట్లుమనకు [illegible]

ర్యకముగ బాధించినప్పుడు మనజన్మయేమారి పునర్జన్మనె త్తెదము. అప్పుడుమనకేమి సాధ్యముకాదు? యేమిచేయ లేము!

నేటినుండి ప్రజాహిత యుద్యమములు జయప్రదము లగాకుండుటకుగూడ నివియే కారణములని యూహింపబడు చున్నది. ప్రబోధింపబడువారలమాట యటుంచి ప్రబో ధించువారలకే మొదట శక్తిసామర్థ్యములుతక్కువ. వారి కి తాము ప్రోత్సహించు యుద్యమమునందుగాని, తనసా మర్థ్యమునందుగాని చాలినవిశ్వాసముండదు ఇట్టియెడ ప్ర జాహితయుద్యమములు హీనస్థితియందున్నవనిన నాశ్చర్య మేమున్నది?

పనున్యమములందుచేరి యోచినకొలది సంఘసేవచేయ దలంచువారు ప్రబోధింపదలచిన సామాన్యజనులమాట కొంతకాలముంచి, మనస్సున్న శక్తులను సక్రమపద్ధతిని ని ర్మించుకొనవలెను. అవసరమైనయెడల కొంతకొంతకాలము సభలను, ఉపన్యాసవేదికలను, ఆడంబరమును బహిష్కరించి ఏకాంతమున కఠినతపస్సాధనలను జేయవలెను. సత్సాంగత్య మును, సద్గ్రంథ పఠనయునీటికి ముఖ్యసాధనములు. ఎట్టిస మయమునందును మనవిమాయికకరణముల నేమఱకుందుము గాక.

పరమేశ్వరుడు మనకీసత్సాధనల కావశ్యకమగు యా త్మశక్తి ననుగ్రహించుగాక.

వింతలు, విశేషములు

చేపగొంతుకడ్డపడి బిడ్డ మృతినొందుట

కాలికటులో నొక మోప్లాస్త్రీ చేపలను కోయుచుం డగా ఆమె చంటిబిడ్డదగ్గరకూర్చుండి ఒకచేపముక్కను నోట బెట్టుకొనెను. అది గొంతుకకడ్డబడి ఊపిరిరాడక అచిరక మృ తినొందెను.

అమెరికాలో గర్భాధానపు లైసెన్సులు

అమెరికానుండి హిందూపత్రికా స్వకీయవిలేఖరి వ్రా సినలేఖలో ఈక్రింది విశేషము తెలియుచున్నది.—

అమెరికాలో సంతాన నిరోధవిషయములో చిరకాల ముండి కృషిచేయుచున్న మార్గరెట్ సాంగరుపతి ఒక నూ తనశాసన మవసరమని వాదించుచున్నది.

అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రెసిడెంటు అగు రూజ్వెల్టుగారు తన దేశములోని ప్రజలకందరికిని చేతినిండ పని కల్పించుటకును ప్రజలను విరివిగా ద్రవ్యార్జన సౌకర్య ములు చేయుటకును క్రొత్తనిబంధలను అమలుపరచిరి. ప్రజల అన్నివిషయములను రూజ్వెల్టుగారు నిగ్రహించుచున్నారు గాని, కుటుంబములను సంతానమును రూజ్వెల్టుగారు నిగ్ర హించుటలేదు. ఒక్కొక్క గృహస్థుడు ఎంతమందిని పో షింపవలసినవాడగుచున్నాడో అతని భారమెంతకలదో యో చించి ఆభారమును తగ్గించుటకు బూనుకొనుటలేదు. దీనవా రికే బిడ్డలుమెండుగా ఉంటున్నారు. పోషకులులేనిబిడ్డలు చా లమంది అనాథశరణాలయములలోను లోకుల చందాలవల్ల పోషింపబడుచున్నారు. ౬,౦ లక్షలమంది అనాథ బాలబాలి కలు ఉచితముగా అమెరికాలో పోషింపబడుచున్నారు. కనుక అమెరికాదేశమునందు శిశుశాసనము అమలుపరచ బడవలెనని సాంగరుదొరసాని అమెరికను పత్రికలో యిట్లు వ్రాయు చున్నది.

(తల్లిదండ్రులను తాను యిచ్చవచ్చినట్లు బిడ్డలనుకని భూభారం పెంచ్క ట్టకూడదు. తాను గర్భవతియగుటకై ముందుగా లైసెన్సు తీసికొనవలెను.

* [illegible] * *

ఈవిధముగాడింపవలసినదనిన్ను తాను తోచవచ్చు సంస్థానమువందలి లను కష్టాలపెట్టె బారు ప్రముఖులు విద్యారంగామ విపరీతం పనివాండ్ల విరామకా ఈ [illegible] టు శాసనముతచేర

వ్రగహింపబడుచున్న ఈకాలంలో సంతానం మాత్రము ఏ నిగ్రహింపబడరాదు అని సాంగరుపతి ప్రశ్నించుచున్నది.

సీటకినానని కాగితపు స్టీమరు

"రష్యాలో ఆర్కెంజెలు వార్ఫిలగు అనుయువకుడు యింజనీరుగానున్నాడు. అతడు కాగితపుముద్దతో ౧౦౦ మంది మనుష్యులు కూర్చుండుటకు తగినస్టీమరును కట్టెను. దీ నిలో రెండుడీసెలు యింజనుల నమర్చెను. దీనిని కట్టుటకుగాను ప్రత్యేకముగా ఒక కాగితపుముద్ద తయారుచేయబడెను. ఈస్టీ మరు నీటివలననానదు. చాలకాలము పనిచేయును. బలమైన ది" అని మాస్కోపత్రికలలో ప్రకటించబడినది.

మంటలకు తగులబడని స్టీమరు

జాబ్రౌనుకంపెనీవారి క్లయిడుబ్యాంకి నౌకా నిర్మాణ స్థానమున తగులబడు వస్తువులతో ౫౩౪ నంబరు కునార్డు స్టీమరులోని గదులు నిర్మింపబడెను. తరువాత మంటలను ని రోధించునట్టి ద్రావకమును గోడలకురాసి వానిపైని పెంకైన పోసి తగులబెట్టిరి. మంటలులేచి చల్లారిపోయినపిమ్మట చూ డగా గోడలకెట్టినష్టమును కనుగలేదు. ఈస్టీమరు మిక్కిలి వడి గాపోవును.

౩౨౦౦౦ పౌనుల ఖరీదుగల ఉంగరము

పారిసు నగరములో డాలీశన్నలు అనబడు అక్కచె ల్లెండ్రుకలరు. వీరిద్దరును విఖ్యాతనటులు. వీరిలో జన్ని అను నామె ౩౨౦౦౦ పౌనులకు ఒక విలువగల ఉంగరమును కేన్సు లో కొనెను.

స్టీమరా దివ్యభవనమా

ఒక స్వీడిషు స్టీమరు కంపెనీవారొక దివ్యభవనముబోలు స్టీమరునుకట్టించిరి. ఇదిత్వరలోనే టిల్బరీ నౌకా నిర్మాణస్థా నమునుండి థేమ్సునదిలోనికి వచ్చి మధ్య ధరాసముద్రమునకు వెళ్లును. దీనిపేరు వార్నెముస్తాను. ఇదిచాల అందముగా తెల్ల నిరంగుకలిగి ఒక రాజమందిరమువలె సకల భోగములును కలి గియున్నది. ఇది మొదటజర్మను చక్రవర్తియగు కెయిజరుది ఆయినోపా మహా సంగ్రామము జరుగక పూర్వము కెయిజ రు దీనిలోనెక్కి కేలు కాలువను తెరచెను. జర్మని యుద్ధనా కలు వెలుపలకువచ్చు నిమిత్తము ౧౧,౦౦౦,౦౦౦ సవ్వను (సవ ర్లు అను వ్యయపరచి జర్మనిప్రభుత్వము పెద్దకాలువను త్రవ్విం చిరి ఆరోజులలో దీనిలో జర్మను చక్రవర్తికొరకు యేర్పడు పబడిన అతి అందమైన గదులుగల భాగములో యిప్పటికి వారి కుటుంబమువారి ఫోటోగ్రాపులున్నవి "ప్రియకుమారు డు విల్లీకి అమ్మయిచ్చినది." అని అచట వ్రాయబడియున్నది. యుద్ధములో బ్రిటిషువారు దీనిని తీసుకొనిరి. పెక్కు సంవత్సరములవరకును లండను నౌకానిర్మాణ స్థానమువందుం చిరి. తరువాత ఒకస్వీడను నౌకానిర్మాణ సంఘమువారికి వి క్రయించిరి.

చుట్టుప్రపంచంతో సంబంధములేని ఊరు

సైబేరియాలో ఒకగ్రామము ప్రపంచముతో సంబంధ ములేకున్నది. ౧౯౧౩ మొదలు ఇతర దేశములవారెవరును ఆ గ్రామము వెళ్లలేదు. ఆగ్రామమునుండి యెవ్వరు యితరదేశా లకురాలేదు. ఐరోపా మహాసంగ్రామము జరిగినసంగతి వారి కి తెలియదు రష్యాలో సామ్యప్రభుత్వము ఆంతరించినదనిగూ డా వారికి తెలియదు. ఈమధ్య మాస్కో పరిషత్తువారు కొం దరిని క్రొత్తబోట్లు వెదకుటకొరకు పంపగా వారికీగ్రామము సంగతి తెలిసెను. ఈగ్రామమువారికి కావలసినవన్నియు అ క్కడనే దొరకుచున్నవి, గనుకనే వారింకొకచోటికి వెళ్లినవ సరము లేకపోయినది. వారు సౌఖ్యముగానే యున్నారు.

ట్రంకుపెట్టెలో తలలేని మొండెమును పోలీసులు చూచుట

కలకత్తా విశ్వవిద్యాలయ, ప్రకృతిశాస్త్ర కళాశాల ఆవరణలో నొకచెట్టుక్రింద బెరిజుఘుట్టు పోలీసుస్టేషనుకు సం బంధించిన పోలీసుకాన్స్టేబిలొక ట్రంకుకనిపెట్టెను, [illegible]

తెరిచిచూడగా నందులో తలలేని మొండెముండెను శ [illegible] వశేషమైనది, హత్యనుగురించి ఏమియు తెలియదు.

గ్రుడ్డిపిల్ల నిముషమునకు ౨౦౦ మాటలు వ్రాయుట

వ్రాసినదానిని చదువుట

గ్రుడ్డివాండ్రకు విద్యగరపుటకై పశ్చిమభాగ్ దేశాలో స్థాపింపబడిన నూతన విద్యాలయమును బెల్జియం రాజుగారు తెరచిరనియు యువరాజుగారు గావించిన ఉ పన్యాసమును ఒకగ్రుడ్డిపిల్ల తిరిగి సంక్షిప్తలేఖాయంత్ర ము యందువలన చదువగలిగెననియు తెలియుచున్నది. రాజు లైకొనినపిమ్మట గ్రుడ్డిపిల్ల తామువ్రాసికొనిన విషయము టేకుతిరిగి చదివెనని తెలియుచున్నది. గ్రుడ్డిపిల్ల నిముషము ౨౦౦ మాటలను వ్రాయగలిగినట్లు తెలియుచున్నది.

భవనగరు సంస్థానము ఫెడరేషనులో చేరుటకు షరతులు

ప్రభాశంకరు పటాణిగారు జులై ౫ వ తేదినాటిరాత్రి బయలుదేరి సిమ్లాకేగిరి. భవనగరుకేవ్రుతూర్పు పీరు భారత ప్ర భుత్వముతో సంప్రదించెదరని తెలియుచున్నది. భవనగరు కేవ్రుకిదివరలోనున్న హక్కులకెట్టి భంగములేకుండ బ్రిటిషు శేవులతోటి సమాధానము విషయమై సంస్థానమునకు సరి హక్కులుండునటుల యేర్పాటుచేసినచో ఫెడరేషనులో చేయటకు భవనగరు సంస్థానము సమ్మతించునని తెలియు చున్నది.

హిందూయువతిని ముసల్మానుకొట్టుట

భారత శాసనసభ్యులగు లాలుచంద నవల్రాయిగా రి దళిని బంగలజారోయందు, కొందరు మహమ్మదీయు కొట్టిచంప యత్నించిరని వార్తవచ్చెను. వివరములు తెలియ

ఖైదీలకు తుపాకులెక్కడివో

జులై ౨ వ తేదిరాత్రి షేకుపురజెయిలునందు ఖైదీలిద్ద రు తుపాకులు గొడ్డళ్లుపుచ్చుకొని డిప్యూటీ జెయిలరునుకొట్టి పారిపోయినట్లు తెలియుచున్నది.

24

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.